LGTV

# లోకల్ గైడ్ తెలంగాణ

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 131, | పేజీలు -12 | శుక్రవారం - 28 - మార్చి - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,

లోకల్ గైడ్ తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో, నూతన ఆధునిక ఒరవడితో రెండు తెలుగు రాష్ట్రాల్లో విశేష పాఠకాదరణ పొందుతున్న లోకల్ గైడ్ - న్యూస్ పేపర్లో పనిచేయుటకు ఆసక్తి, అనుభవం గల స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, నియోజకవర్గ,మండల రిపోర్టర్లు కావలెను.

8977761499/
8977761491

## 2027 డిసెంబరు నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది



- అధికారంలో ఉన్న ఐదేళ్లలో జగన్ ఒక్కరోజైనా పోలవరంలో కనిపించారా?
- పోలవరంలో పర్యటించిన సీఎం చంద్రబాబు
- 2027 నవంబరు నాటికే నిర్వాసితులకు పునరావాసం పూర్తి చేస్తాం
- జగన్ కారణంగానే పోలవరం ఆలస్యమైంది
- రూ.10 లక్షల పరిహారం ఇస్తానన్న జగన్ ఒక్క పైసా కూడా విదల్చలేదు

**(లోకల్ గైడ్):** పోలవరం: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. నిర్వాసితులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2027 డిసెంబరు నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలన్నది తమ లక్ష్యమని అన్నారు. 2027 నవంబరు నాటికే ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం ఏర్పాటు పూర్తి చేయాలని భావిస్తున్నామని చెప్పారు. మిగతా..2లో



2లో

## బంగ్లాదేశ్ తో బంధాలు బలహీనపడిన వేళ... మహమ్మద్ యూనస్ కు మోదీ లేఖ

- 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్న బంగ్లాదేశ్
- యూనస్ కు, బంగ్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మోదీ
- ఇరు దేశాల సంబంధాలను ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి

## నేను అదే చేసి ఉంటే... కేటీఆర్ జైల్లో ఉండేవారు

### నన్ను జైల్లో పెట్టి హింసించినా.. రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడలేదు

- కక్షపూరిత రాజకీయాలకు దూరం
- కేసీఆర్, కేటీఆర్ లను జైల్లో వేయాలని చాలా మంది అడుగుతున్నారని వ్యాఖ్య
- రాజకీయ కక్ష సాధింపు ఎవరిది? మీదా? నాదా?..
- ఎవరైనా అనుమతి లేకుండా డ్రోన్ ఎగరేస్తే రూ.500 ఫైన్ విధిస్తారు.
- డ్రోన్ ఎగరేశానని బీఆర్ఎస్ హయాం లో నాపై కేసు పెట్టారు.




**(లోకల్ గైడ్):** హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతోందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల చివరి రోజు.. గురువారం మధ్యాహ్నం సెషన్‌లో తొలుత కేటీఆర్ ప్రసంగించగా.. ఆ ఆరోపణలపై సీఎం రేవంత్ స్పందించారు. రాజకీయ కక్ష సాధింపు ఎవరిది? మీదా? నాదా?.. ఎవరైనా అనుమతి లేకుండా డ్రోన్ ఎగరేస్తే రూ.500 ఫైన్ విధిస్తారు. కానీ, డ్రోన్ ఎగరేశానని బీఆర్ఎస్ హయాం లో నాపై కేసు పెట్టారు. అధికారం అడ్డుపెట్టుకుని ఎంపీగా ఉన్న నన్ను చర్లపల్లి జైల్లో పంపారు. నన్ను జైల్లో ఉంచి చిత్రహింసలకు గురి చేశారు. నక్సలైట్లు, దేశ ద్రోహులు ఉండె డిటెన్షన్ సెల్‌లో పార్లమెంట్ సభ్యుడినైన నన్ను వేశారు. నేను పడుకోకుండా రాత్రిళ్లు లైట్లు వేశారు. జైల్లో 16 రోజులు నిద్రలేని రాత్రులు గడిపా. .. చర్లపల్లి జైలు నుంచి నా బిడ్డ లగ్నపత్రిక రాసుకోవడానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. నా బిడ్డ లగ్గానికి రాకుండా ఢిల్లీ నుంచి అడ్వకేట్‌లను తీసుకొచ్చారు. చర్లపల్లి జైలు నుంచి ఫంక్షన్ హాల్ కు వచ్చి.. మళ్ళీ జైలుకు పోయా. నా కుటుంబ సభ్యులను అసభ్యంగా తిట్టినా భరించా. సొంతపార్టీ మిగతా..2లో

### అలా నిరూపిస్తే అక్కడికక్కడే

## రాజీనామా చేస్తా...

### రాజకీయాల నుంచి తప్పుకుంటా

- సిరిసిల్ల, కొడంగల్ నియోజకవర్గాలకు వెళదామన్న కేటీఆర్
- ఏ గ్రామంలోనైనా రుణమాఫీ పూర్తిగా అయినట్లు నిరూపించాలని సవాల్
- కాంగ్రెస్ వచ్చాక అభివృద్ధి కుంటుపడిందని విమర్శ



**(లోకల్ గైడ్):** హైదరాబాద్: తెలంగాణలో ఏ గ్రామంలోనైనా 100 శాతం రుణమాఫీ జరిగినట్లు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, రాజకీయాల నుంచి తప్పుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ, తన సిరిసిల్ల, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గాలకు వెళదామని సవాల్ విసిరారు. ఈ నియోజకవర్గాల్లో కూడా ఏ గ్రామంలోనైనా పూర్తిగా రుణమాఫీ అయినట్లు నిరూపిస్తే అక్కడికక్కడే రాజీనామా చేస్తానని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆరోపించారు. మిగతా..2లో



2లో

## డీప్ ఫేక్ వీడియోలపై పార్లమెంటులో గళం విప్పిన హేమమాలిని

- ఇటీవల కాలంలో తప్పుదోవపడుతున్న డీప్‌ఫేక్ టెక్నాలజీ
- లోక్ సభలో ఆవేదన వ్యక్తం చేసిన హేమమాలిని
- సినీ ప్రముఖులను టార్గెట్ చేయడం బాధాకరమని వెల్లడి



2లో

## నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా శాసనసభలో రేవంత్ రెడ్డి తీర్మానం

పునర్విభజన వల్ల జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలు నష్టపోతాయన్న ముఖ్యమంత్రి

ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలన్న ముఖ్యమంత్రి

రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలని రేవంత్ రెడ్డి




2లో

## మోదీ ఆహ్వానం మేరకు ఇండియాకు వస్తున్న పుతిన్

గత ఏడాది జులైలో రష్యాలో పర్యటించిన మోదీ

భారత్ కు రావాలంటూ పుతిన్ కు ఆహ్వానం

పుతిన్ భారత్ పర్యటనకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్న రష్యా విదేశాంగ మంత్రి



## భారత్ - అమెరికా మధ్య ప్రారంభమైన వాణిజ్య ఒప్పంద చర్చలు ..

- అమెరికా కీలక ప్రకటన
- ఏప్రిల్ 2 నుంచి పరస్పర సుంకాల ప్రకటన
- చైనా, కెనడా, మెక్సికోలతో భారత్‌ను పోల్చుమన్న అమెరికా
- ప్రారంభమైన వాణిజ్య ఒప్పంద చర్చలు

2లో




2లో

## ప్రమాదం కాదు పక్కా ప్లాన్ తో చేసిన హత్యే

- పాస్టర్ ప్రవీణ్ మరణంపై వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు
- ఘటనా స్థలంలో ఆధారాలు చాలా రుజువులు ఉన్నాయన్న ఏపీ కాంగ్రెస్ చీఫ్
- ఫాస్ట్ ట్రాక్ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన షర్మిల

## ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు చేయాలి

### మా ప్రభుత్వంలో మాయ మాటలు చెప్పేవాళ్లు లేరు

- పోలవరం నిర్వాసితులతో సీఎం చంద్రబాబు
- నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా
- గత పాలకులు పోలవరం నిధులు మళ్లించారు...
- ఖర్చుచేసే ప్రతిపైసా నిర్వాసితులకే చెందాలి...



సీఎం చంద్రబాబు గురువారం ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. అనంతరం నిర్వాసితులతో ముఖాముఖిలో పాల్గొన్నారు.

**(లోకల్ గైడ్):** పోలవరం: "పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి. ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. 2026 డిసెంబర్‌కే పునరావాసం కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని అధికారులను కోరుతున్నా. అందుకు అవసరమైన సిబ్బందిని ఇస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను




### ఖర్చుచేసే ప్రతిపైసా నిర్వాసితులకే చెందాలి...

2014లో తాము అధికారంలోకి రాకముందు నిర్వాసితులకు చాలా తక్కువ పరిహారం ఇచ్చారని సీఎం చంద్రబాబు అన్నారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రూ.4,311 కోట్ల పరిహారం చెల్లించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా నిర్వాసితుల గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం మిగతా..2లో



## గేట్స్ ఫౌండేషన్ తో ఒప్పందం అమలుకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిన ఏపీ ప్రభుత్వం

కీలక రంగాల్లో ఏపీ ప్రభుత్వానికి గేట్స్ ఫౌండేషన్ సహకారం

ఇటీవల బిల్ గేట్స్ తో సమావేశమై చర్చించిన సీఎం చంద్రబాబు

టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ మిగతా..2లో

## దేవుడు అంటే భక్తి, భయం ఉన్నది ఎవరికి?

- ఎవరి హయాంలో ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది?
- ఎవరి హయాంలో హైందవ ధర్మాన్ని పరిరక్షించారు?
- కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రసిద్ధ కాశినాయన క్షేత్రం లో కూల్చివేతలు, రాష్ట్రంలో ఆలయాలపైన, హిందూ ధర్మం పై జరుగుతున్న దాడులకు ప్రత్యక్ష సాక్ష్యాలు కావా?..




**(లోకల్ గైడ్):** గుంటూరు: ఏపీలో కూటమి పాలనలో ఒకవైపు యధేచ్ఛగా జరుగుతున్న ఆలయాల కూల్చివేతలు, మరోవైపు హిందూ ధర్మంపై కొనసాగుతున్న దాడులపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మిగతా..2లో

## రాబోయే నెలల్లో దేశవ్యాప్తంగా సహకార్ టాక్సీ సేవలు అందుబాటులోకి!

- 'సహకార్ ట్యాక్సీ'... ఊబర్, ఓలా, ర్యాపిడోలకు దీటుగా కేంద్రం నూతన విధానం
- పార్లమెంటులో ప్రకటన చేసిన అమిత్ షా
- డ్రైవర్లకే లాభాలు, కార్పొరేట్ సంస్థలకు వాటా ఇవ్వాల్సిన పనిలేదని వెల్లడి
- త్వరలోనే టూ వీలర్, ఆటో, ఫోర్-వీలర్ టాక్సీల నమోదు



**(లోకల్ గైడ్):** ఢిల్లీ: ప్రముఖ ట్యాక్సీ సేవల సంస్థలు ఓలా, ఊబర్, ర్యాపిడోలకు దీటుగా కేంద్ర ప్రభుత్వం కూడా ట్యాక్సీ సేవల రంగంలోకి అడుగుపెడుతోంది. ప్రైవేటు సంస్థలకు పోటీగా కేంద్ర ప్రభుత్వం 'సహకార్ టాక్సీ' పేరుతో కొత్త ట్యాక్సీ సేవలను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా బైక్, క్యాబ్ మరియు ఆటో సేవలను మిగతా..2లో

## బంగ్లాదేశ్ తో బంధాలు బలహీనపడిన వేళ...

# మహమ్మద్ యూనస్ కు మోదీ లేఖ

**(లోకల్ గైడ్):** ఢిల్లీ: రాజకీయ అస్థిరతతో అట్టుడుకుతున్న బంగ్లాదేశ్ 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంది. ఈ సందర్భంగా ఆ దేశ తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్ కు భారత ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. బంగ్లాదేశ్ జాతీయ దినోత్సవం సందర్భంగా మీకు, బంగ్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని లేఖలో మోదీ పేర్కొన్నారు. ఈరోజు మన రెండు దేశాల ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాది పడిన రోజు అని చెప్పారు. మన త్యాగాలు, ఉమ్మడి చరిత్రకు ఈరోజు నిదర్శనమని అన్నారు. బంగ్లా విముక్తి యుద్ధం ఇరు దేశాల సంబంధాలకు మార్గదర్శకంగా కొనసాగుతోందని చెప్పారు. ఇరు దేశాల ప్రయోజనాలు, ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని మన సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు భారత్ కట్టుబడి ఉందని మోదీ తెలిపారు. బంగ్లాదేశ్ లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనల నేపథ్యంలో ఆ దేశ ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి... భారత్ కు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్ లో ఆశ్రయం పొందుతున్నారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఆ దేశంలో హిందువులు, మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయి. దీనిపై భారత్ ఎప్పటికప్పుడు ఆందోళన వ్యక్తం చేస్తూ వచ్చింది. ఈ క్రమంలో ఇరు దేశాల మధ్య బంధాలు బలహీనపడ్డాయి. హసీనాను బంగ్లాదేశ్ కు అప్పగించాలని ఆ దేశం కోరినప్పటికీ భారత్ స్పందించలేదు. మరోవైపు భారత్-బంగ్లాదేశ్ మధ్య సత్సంబంధాలను కొనసాగించాలని ఇరు దేశాలు చెపుతూ వస్తున్నాయి. ఇటీవల మహమ్మద్ యూనస్ మాట్లాడుతూ... ఇరు దేశాల మధ్య సంబంధాలు బలంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇంకోవైపు ఏప్రిల్ 3, 4 తేదీల్లో థాయ్ లాండ్ లో 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' (బిమ్ స్టెక్) కూటమి సదస్సు జరగనుంది. ఈ సమావేశాల సందర్భంగా మోదీ, మహమ్మద్ యూనస్ ల మధ్య ద్వైపాక్షిక భేటీ జరుగుతుందనే వార్తలు వచ్చినప్పటికీ... వీరి మధ్య సమావేశం జరిగే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని భారత అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## డీప్ ఫేక్ వీడియోలపై పార్లమెంటులో గళం విప్పిన హేమమాలిని

**(లోకల్ గైడ్):** ఢిల్లీ: డీప్ ఫేక్ సాంకేతికతను దుర్వినియోగం చేయడం పట్ల ప్రముఖ నటీమణి, బీజేపీ ఎంపీ హేమమాలిని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల సోషల్ మీడియాలో డీప్ ఫేక్ వీడియోలు సర్క్యులేట్ అవుతుండడం పట్ల ఆమె పార్లమెంటులో గళం విప్పారు. ఈ అంశంపై లోక్‌సభలో ఆమె మాట్లాడుతూ, డీప్‌ఫేక్ టెక్నాలజీ సెలబ్రిటీల ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా వారి మానసిక ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. కృత్రిమ మేధస్సు, డీప్‌ఫేక్ టెక్నాలజీ ప్రపంచాన్ని వేగంగా చుట్టేస్తున్న ఈ సమయంలో, దీని దుర్వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలని హేమమాలిని సూచించారు. ఈ టెక్నాలజీ వల్ల అనేక ఉపయోగాలు ఉన్నప్పటికీ, కొందరు సినీ ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని వారి వ్యక్తిగత జీవితాలపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తూ, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం బాధాకరమని అన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

## మోదీ ఆహ్వానం మేరకు ఇండియాకు వస్తున్న పుతిన్

ఢిల్లీ: రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇండియా పర్యటనకు వస్తున్నారు. భారత్ పర్యటనకు రావాలంటూ ప్రధాని మోదీ చేసిన ఆహ్వానాన్ని పుతిన్ అంగీకరించారని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ తెలిపారు. పుతిన్ భారత్ పర్యటనకు ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. 'రష్యా అండ్ ఇండియా: టువార్డ్ ఏ బైలేటరల్ అజెండా' పేరుతో రష్యన్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ నిర్వహించిన కాన్ఫరెన్స్ లో లావ్రోవ్ మాట్లాడుతూ ఈ మేరకు వివరాలను వెల్లడించారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలను చేపట్టిన తర్వాత మోదీ తొలి అంతర్జాతీయ పర్యటన రష్యాలో చేశారని చెప్పారు. గత ఏడాది జులైలో మోదీ రష్యాలో పర్యటించారు. ఈ సందర్భంగా భారత్ లో పర్యటించాలని పుతిన్ ను మోదీ ఆహ్వానించారు. అమెరికా టారిఫ్ ల ముప్పు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపుకు సంప్రదింపులు జరుగుతున్న తరుణంలో పుతిన్ భారత్ లో పర్యటించనుండటం గమనార్హం.

## ప్రమాదం కాదు పక్కా ప్లాన్ తో చేసిన హత్యే

అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మరణంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. పాస్టర్ ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో మరణించలేదని, పక్కా ప్రణాళికతో హత్య చేశారని ఆమె ఆరోపించారు. అది హత్యే అని చెప్పడానికి సంఘటనా స్థలంలో అనేక ఆధారాలు కనిపించాయని ఆమె పేర్కొన్నారు. ప్రవీణ్ మరణంపై ఆయన కుటుంబ సభ్యులతో పాటు అనుచరులు, తోటి పాస్టర్లు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని షర్మిల చెప్పారు. ప్రవీణ్ మృతిపై నెలకొన్న అన్ని సందేహాలను నివృత్తి చేసేలా ఈ కేసులో ఫాస్ట్ ట్రాక్ విచారణ జరిపించి నిజానిజాలు వెలికితీయాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ షర్మిల ట్వీట్ చేశారు. కాగా, హైదరాబాద్ నుంచి విశాఖపట్నంకు బైక్‌పై బయలుదేరిన పాస్టర్ ప్రవీణ్ దివాన్ చెరువు-కొంతమూరు హైవేపై అనుమానాస్పద రీతిలో మరణించిన విషయం తెలిసిందే.

## భారత్ - అమెరికా మధ్య ప్రారంభమైన వాణిజ్య ఒప్పంద చర్చలు ..

**(లోకల్ గైడ్):** ఢిల్లీ: ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల విషయంలో చైనా, కెనడా, మెక్సికోలతో భారత్‌ను చూడబోమని అమెరికా పేర్కొంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాలు ఏప్రిల్ 2 నుంచి అమలులోకి రానున్న నేపథ్యంలో భారత్ - అమెరికాల మధ్య వాణిజ్యపరమైన ఒప్పందానికి సంబంధించిన చర్చలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ చర్చల సందర్భంగా అమెరికా ఈ విధంగా కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్ - యూఎస్ మధ్య వాణిజ్య ఒప్పందాలపై చర్చించేందుకు వాషింగ్టన్ వాణిజ్య అధికారి బ్రెండన్ లించ్ తన బృందంతో కలిసి భారత్‌కు వచ్చారు. ఈ క్రమంలో భారత అధికారులతో ఆ బృందం చర్చలు ప్రారంభించింది. ఇరుదేశాలు వాణిజ్యంపై శుక్రవారం నాటికి ఒక ఒప్పందానికి వచ్చే అవకాశం ఉంది. రెండు దేశాల ప్రభుత్వాలకు సంతృప్తికరమైన ఫలితం ఉంటుందని భావిస్తున్నామని చర్చల్లో పాల్గొన్న ఓ అధికారి తెలిపారు. కాగా, ఈ వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏప్రిల్‌లో వాషింగ్టన్‌లో పర్యటించనున్నారు అని మరో అధికారి తెలిపారు. ఈ పర్యటనలో వాణిజ్యం, సుంకాలు వంటి అంశాలతో పాటు ఇరుదేశాల మధ్య ఆర్థిక, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## గేట్స్ ఫౌండేషన్ తో ఒప్పందం అమలుకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిన ఏపీ ప్రభుత్వం



**(లోకల్ గైడ్):** అమరావతి: కీలక రంగాల్లో సహకారం కోసం ఇటీవల ఏపీ ప్రభుత్వం, బిల్ గేట్స్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నేడు కీలక పరిణామం చోటు చేసుకుంది. గేట్స్ ఫౌండేషన్ తో ఒప్పందం అమలుకు ఏపీ ప్రభుత్వం ఒక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ టాస్క్ ఫోర్స్ లో ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు, గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. సుపరిపాలన, వ్యవసాయంలో ఏఐ టెక్నాలజీ వినియోగం, వైద్య ఆరోగ్య రంగం, జీవన ప్రమాణాల పెంపుపై ఏపీ ప్రభుత్వం-గేట్స్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం కుదిరింది. సీఎం చంద్రబాబు ఇటీవల ఢిల్లీలో మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తో సమావేశమై అనేక అంశాలపై లోతుగా చర్చించారు.

## నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా శాసనసభలో రేవంత్ రెడ్డి తీర్మానం



**(లోకల్ గైడ్):** హైదరాబాద్: నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పునర్విభజన వల్ల జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలు నష్టపోయే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలని సభలో వ్యాఖ్యానించారు. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలని డిమాండ్ చేశారు. జనాభా నియంత్రణపై కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయని, ఉత్తరాది రాష్ట్రాలు పాటించలేదని తెలిపారు. ప్రస్తుతం పునర్విభజన జనాభా ప్రాతిపదికన జరుగుతోందని, అలా చేస్తే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని ముఖ్యమంత్రి అన్నారు. జనాభా ప్రాతిపదికన చేసే నియోజకవర్గాల పునర్విభజనకు అంగీకరించేది లేదని ఇటీవల డీఎంకే నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో తీర్మానం చేసినట్లు చెప్పారు. జనాభా ఆధారంగా పునర్విభజనను వాజ్‌పేయి కూడా వ్యతిరేకించారని గుర్తు చేశారు. ప్రస్తుతం లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాలకు 24 శాతం ప్రాతినిధ్యం ఉందని, పునర్విభజన జరిగితే 19 శాతానికి పడిపోతుందని తెలిపారు. జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలు ఒకే మాటపై ఉండాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పెట్టే తీర్మానానికి పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ శాసనసభ నియోజకవర్గాలు పెంచాలని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో స్పష్టంగా ఉందని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు నియోజకవర్గాలను పెంచలేదని ముఖ్యమంత్రి అన్నారు. రాజకీయ ప్రయోజనం లేకపోవడంతోనే తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ సీట్లను పెంచడం లేదని విమర్శించారు. కేంద్రం నుంచి ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఎక్కువగా, దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ నిధులు వస్తున్నాయని అన్నారు.

# దేవుడు అంటే భక్తి, భయం ఉన్నది ఎవరికి?

మొదటి పేజి తరువాయి




మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. వైఎస్సార్‌సీపీ హయాంలోనే ఆలయాల పరిరక్షణ కొనసాగిందన్న ఆయన.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతోనే ఇప్పుడు ఏపీలో ఆధ్యాత్మిక శోభ దెబ్బ తింటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ ట్వీట్‌లో ఏమన్నారంటే.. నాకు వచ్చిన అర్జీ, దానికి సంబంధించిన విషయాలు విన్న తర్వాత ఈ ప్రభుత్వంపై నా కామెంట్ ఏంటంటే.., దేవుడు అంటే భక్తి, భయం ఉన్నది ఎవరికి?. ఎవరి హయాంలో ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది? ఎవరి హయాంలో హైందవ ధర్మాన్ని పరిరక్షించారు? కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రసిద్ధ కాశినాయన క్షేత్రం లో కూల్చివేతలు, రాష్ట్రంలో ఆలయాలపైన, హిందూ ధర్మం పై జరుగుతున్న దాడులకు ప్రత్యక్ష సాక్ష్యాలు కావా?.. .. అటవీ ప్రాంతంలో ఉన్న కాశినాయన క్షేత్రంలో నిర్మాణాల నిలిపివేత, వాటి తొలగింపుపై ఆగస్టు7, 2023న కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చినా, ఆ క్షేత్ర పరిరక్షణకు మా ప్రభుత్వం నడుంబిగించిన మాట వాస్తవం కాదా? అదే నెల ఆగస్టు 18, 2023న అప్పటి కేంద్ర అటవీశాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌గారికి ముఖ్యమంత్రి హోదాలో నేనే స్వయంగా లేఖరాసి కాశినాయన క్షేత్రం ఉన్న 12.98 హెక్టార్ల భూమిని అటవీశాఖ నుంచి మినహాయించాలని, ఆ క్షేత్రానికి రిజర్వ్ చేయాలని, దీనికోసం ఎలాంటి పరిహారం కోరినా, ఎలాంటి ఆంక్షలను విధించినా తు.చ.తప్పక పాటిస్తామని లేఖలో చాలా స్పష్టంగా చెప్పాం. మా ప్రయత్నాలతో కేంద్రం తన చర్యలను నిలుపుదల చేసింది. మా ఐదేళ్ల పాలనలో కాశినాయన క్షేత్రానికి వ్యతిరేకంగా ఎవ్వరూ ఒక్క చర్యకూడా తీసుకోలేదు. ఆలయాలపట్ల, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణపట్ల మాకున్న చిత్తశుద్ధికి నిదర్శనం ఇది.

ఆలయాలు కూల్చే నువ్వు హిందూ ధర్మం గురించి మాట్లాడతావా

.. మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల నుంచే ఇదే కాశినాయన క్షేత్రంలో ఏం జరిగిందో రాష్ట్రం అంతా చూస్తోంది. ఒక ప్రసిద్ధ క్షేత్రంపై బుల్డోజర్లు నడిపి కిరాతకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, కలెక్టర్ ఆదేశాలతో, ఆర్డీఓ పర్యవేక్షణలో కూల్చివేస్తూ వచ్చారు. చంద్రబాబు ఆదేశాలమేరకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యవేక్షణలో ఉన్న తన పర్యావరణ, అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇచ్చిన కూల్చివేత ఉత్తర్వులతో హిందూ ధర్మంపైన, ఆధ్యాత్మిక క్షేత్రాలపైన అధికార అహంకారంతో దాడిచేశారు. ఇవిగో ఆధారాలు, ఏమిటీ మీ సమాధానం? తామే ఉత్తర్వులిచ్చి, తమ చేతులతోనే కాశినాయన క్షేత్రాన్ని కూల్చేసి, వాతలు పెట్టి, వెన్నపూసిన మాదిరిగా ఇప్పుడు మాటలు చెప్తున్నారు. వీళ్ల తీరే అంత?

.. ఈ ప్రభుత్వం వచ్చాకే వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టను దిగజారుస్తూ జరిగిన తిరుమల లడ్డూ దుష్ప్రచార వ్యవహారమైనా, టీటీడీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తొక్కిసలాటలో భక్తులు మరణించిన ఘటన విషయంలోనైనా, ఇప్పుడు కాశినాయన క్షేత్రంలో గుడి కూల్చివేతలైనా.. ఇలా ఏదైనా అంతే. ఆలయాలపై వివిధ రూపాల్లో దాడులు చేసేదీ వీళ్లే, అబద్ధాలను ప్రచారం చేసేదీ వీళ్లే, మళ్లీ ధర్మ పరిరక్షకులుగా తమనుతాము చిత్రీకరించుకునేది వీళ్లే. .. ఒకరు ఆదేశిస్తారు, మరొకరు పర్యవేక్షిస్తారు. సనాతన వాదిగా చెప్పుకుంటూ కాశీనాయన క్షేత్రంలో కూటమి ప్రభుత్వం చేసిన దారుణాలకు బాధ్యత వహించాల్సిన, అటవీశాఖను చూస్తున్న డిప్యూటీ సీఎం, తన శాఖ పరిధిలోనే జరిగిన ఈ కూల్చివేతలపై ఇప్పటివరకూ ఒక్క మాటకూడా మాట్లాడలేదు. ఇలాంటి వీరికి హిందూ ధర్మంపైన, ఆలయాల పరిరక్షణపైనా మాట్లాడే హక్కు ఉందా? అని వైఎస్ జగన్ నిలదీశారు.

## నేను అదే చేసి ఉంటే...కేటీఆర్ జైల్లో ఉండేవారు

మొదటి పేజి తరువాయి




సొంతపార్టీ ఆఫీసులో బూతులు తీయించి రికార్డు చేయించినా చెంపలు వాయించే శక్తి ఉన్నా నేను సంయమనం పాటించా. దేవుడు అన్ని చూస్తుంటాడంటూ సహనంతో ఎదురు చూశా. అంతేకానీ.. కేసీఆర్ కుటుంబంపై ఏనాడూ.. ఎలాంటి రాజకీయ కక్ష చర్యలకు పాల్పడలేదు. వారిని జైలుకు పంపుతానన్న హామీని కూడా నెరవేర్చలేదు. నేను ప్రమాణ స్వీకారం చేసిన రోజే.. కేసీఆర్ కుటుంబంలో ఏం జరగాలో అది జరిగింది. నా మీద కక్ష చూపిన వారిని ఆ దేవుడే ఆసుపత్రిపాలు చేశాడు. నేను నిజంగానే కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ఉంటే కేటీఆర్ అసెంబ్లీలో కూర్చొని ఇలా మాట్లాడేవారు కాదు. ప్రజలు రాష్ట్ర అభివృద్ధి కోసం నాకు అధికారం ఇచ్చారు. కక్షలు తీర్చుకోవడానికి కాదు. ఎవరివి కక్ష సాధింపు చర్యలో తెలంగాణ సమాజం ఇదంతా గమనిస్తోంది" అని సీఎం రేవంత్ అన్నారు.

## అలా నిరూపిస్తే అక్కడికక్కడే రాజీనామా చేస్తా...

మొదటి పేజి తరువాయి



రైతులు, నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు ఎవరూ సంతోషంగా లేరని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అతి తక్కువ సమయంలో అభివృద్ధి చెందిందని కేటీఆర్ అన్నారు. సంక్షేమంలో మానవీయ కోణాన్ని, అభివృద్ధిలో ప్రణాళికాబద్ధమైన దృక్పథాన్ని కలిపి కేసీఆర్ తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపారని ఆయన పేర్కొన్నారు. 2014 నుంచి 2022 వరకు రాష్ట్రాల ఆదాయాలను పరిశీలిస్తే తెలంగాణ స్వయం సమృద్ధి కలిగిన రాష్ట్రంగా ఎదిగిందని కేటీఆర్ అన్నారు.

## ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు చేయాలి

మొదటి పేజి తరువాయి



నిర్వాసితుల గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదని విమర్శించారు. కనీసం వారి సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవన్నారు. పోలవరం పూర్తవ్వాలంటే తెలంగాణలోని 7 ముంపు మండలాలు ఏపీలో విలీనం చేయాలని అప్పట్లో ప్రధాని మోదీని ఒప్పించినట్లు తెలిపారు. వీలైనంత వరకు నిర్వాసితులకు న్యాయం చేసి ఆదుకోవాలని ముందుకెళ్లామన్నారు. రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిందని తెలిపారు. ఇప్పుడు మళ్లీ రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా వృథా చేశారని మండిపడ్డారు. ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు చేయాలి తప్ప దుర్వినియోగం చేయకూడదని సీఎం చంద్రబాబు చెప్పారు.

గత పాలకులు పోలవరం నిధులు మళ్లించారు...

తాను సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనిచేశానని, 33 సార్లు ప్రాజెక్టును సందర్శించానని ముఖ్యమంత్రి తెలిపారు. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత పాలకులు ఇతర అవసరాలకు మళ్లించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రాజెక్టు సకాలంలో పూర్తయి ఉంటే నిర్వాసితులు ఈ పాటికే స్థిరపడేవారని తెలిపారు. పోలవరం హైడల్ ప్రాజెక్టు పూర్తయి ఉంటే రూ. 2,500 కోట్ల ఆదాయం వచ్చేదన్నారు. దాన్ని కూడా ఆలస్యం చేయడంతో అదనపు భారం పడి ఖర్చు కూడా పెరిగిపోయిందని తెలిపారు.

మా ప్రభుత్వంలో మాయమాటలు చెప్పేవారు లేరు...

పునరావాసం కల్పించిన తర్వాత నిర్వాసితుల ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. నిర్వాసితులు ధైర్యంగా ఉండాలని, ఇది మీ ప్రభుత్వం... మనందరి ప్రభుత్వమన్నారు. మంచిని మంచిగా చెబితే మరింత మంచి జరుగుతుందని తెలిపారు. మంచి చేసిన వారికి సహకరించకపోతే తప్పే అవుతుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలో దళారులు, దొంగలు, మోసగాళ్లు, మాయ మాటలు చెప్పేవారు అస్సలు లేరని తెలిపారు. ప్రాజెక్టు కోసం గిరిజనులు ఎక్కువ త్యాగం చేశారని, ఇళ్లు నిర్మించుకునే గిరిజనులకు రూ.75 వేలు అదనంగా తమ కూటమి ప్రభుత్వం అందిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు.

## 2027 డిసెంబరు నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది

మొదటి పేజి తరువాయి



2027 నవంబరు నాటికే ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం ఏర్పాటు పూర్తి చేయాలని భావిస్తున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నుంచి నీళు వదిలే ముందే పునరావాస చర్యలు పూర్తవుతాయని తెలిపారు. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. రూ.829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాల్లో వేసిన ఘనత తమది అని చంద్రబాబు ఉద్ఘాటించారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూ.10 లక్షల పరిహారం ఇస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక పైసా కూడా విదల్చలేదని మండిపడ్డారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వరదలు వస్తే ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. ఎప్పుడో పూర్తి కావాల్సిన పోలవరం ప్రాజెక్టు జగన్ కారణంగానే ఆలస్యమైందని విమర్శించారు. 2019 ఎన్నికల్లోనూ టీడీపీ గెలిచి ఉంటే పోలవరం ఎప్పుడో పూర్తయి ఉండేదని అన్నారు. పనులు ఆలస్యం కావడంతో పోలవరం వ్యయం భారీగా పెరిగిపోయిందని వెల్లడించారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్కనాడైనా జగన్ పోలవరంలో కనిపించారా? అని చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. తాను సోమవారాన్ని పోలవరం వారంగా మార్చుకుని పనిచేశానని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి పోలవరం పనులపై దృష్టి సారించామని, వీలైనంత త్వరగా పరిహారం అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. కాగా, కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారని, దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో సీఎం చంద్రబాబు వెంట మంత్రులు నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, అధికారులు కూడా పాల్గొన్నారు.

## రాబోయే నెలల్లో దేశవ్యాప్తంగా సహకార్ టాక్సీ సేవలు అందుబాటులోకి!


ఇందులో భాగంగా బైక్, క్యాబ్ మరియు ఆటో సేవలను అందిస్తుంది. పెద్ద కార్పొరేషన్లతో లాభాలను పంచుకోవాల్సిన అవసరం లేకుండా, డ్రైవర్లు నేరుగా సంపాదించే ప్రత్యామ్నాయ రవాణా సేవను అందించడమే ఈ చర్య యొక్క ముఖ్య ఉద్దేశం. దేశవ్యాప్తంగా టూ-వీలర్ ట్యాక్సీలు, ఆటో-రిక్షాలు, ఫోర్-వీలర్ ట్యాక్సీలను సహకార్ ట్యాక్సీ వ్యవస్థ కింద నమోదు చేసుకోవడం జరుగుతుందని కేంద్ర హోం మంత్రి, సహకార శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటులో ఈ కార్యక్రమాన్ని ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'సహకార్ సే సమృద్ధి' అనేది కేవలం నినాదం కాదని, దీనిని సాకారం చేయడానికి సహకార మంత్రిత్వ శాఖ గత మూడున్నర సంవత్సరాలుగా రాత్రింబవళ్లు పనిచేసిందని షా అన్నారు. రాబోయే నెలల్లో సహకార్ ట్యాక్సీ సేవను ప్రారంభించనున్నట్లు షా పేర్కొన్నారు. ప్రైవేట్ కంపెనీల మాదిరిగా కాకుండా, ప్రభుత్వం మద్దతుతో నడిచే సహకార్ ట్యాక్సీ సేవ ద్వారా వచ్చే ఆదాయం అంతా డ్రైవర్లకే చెందుతుందని, ఇది వారికి ఆర్థికంగా ఎక్కువ ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. సహకార్ సేవ ద్వారా వచ్చే లాభాలు ఏ పెద్ద పారిశ్రామికవేత్తకు వెళ్లవు, వాహనాల డ్రైవర్లకు మాత్రమే వెళతాయని అమిత్ షా స్పష్టం చేశారు. అదనంగా, దేశంలోని సహకార వ్యవస్థలో బీమా సేవలు అందించేందుకు ఒక సహకార బీమా కంపెనీ కూడా ఏర్పాటు చేస్తామని షా చెప్పారు. తక్కువ సమయంలోనే ఇది ప్రైవేట్ రంగంలోనే అతిపెద్ద బీమా కంపెనీగా అవతరిస్తుందని అన్నారు. ఈ కొత్త కార్యక్రమం ప్రయాణికులకు నమ్మకమైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన రవాణా ఎంపికను అందించడంతో పాటు డ్రైవర్లకు సాధికారత అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అమిత్ షా వివరించారు. ఇలాంటి సహకార ట్యాక్సీ విధానమే 'యాత్రి సాథీ' పేరుతో పశ్చిమ బెంగాల్‌లో ఇప్పటికే నడుస్తోంది. ఇది మొదట్లో కోల్‌కతాలో మాత్రమే అందుబాటులో ఉండేది. ప్రస్తుతం సిలిగురి, అసన్సోల్ మరియు దుర్గాపూర్ వంటి నగరాలకు విస్తరించింది. యాత్రి సాథి శీఘ్ర బుకింగ్‌లు, స్థానిక భాషల మద్దతు, సరసమైన ఛార్జీలు మరియు రౌండ్-ది-క్లాక్ కస్టమర్ సహాయాన్ని అందిస్తూ ప్రయాణికులలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2022లో, కేరళ ప్రభుత్వం సొంతంగా ఆన్‌లైన్ ట్యాక్సీ సేవ 'కేరళ సవారి'ని ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. తక్కువ వినియోగం కారణంగా ఇది మూతపడినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సవరించిన ఛార్జీలు మరియు మెరుగైన సాఫ్ట్‌వేర్‌తో తిరిగి ప్రారంభించాలని యోచిస్తోంది.

## పిఠాపురంపై పవన్ కల్యాణ్ రివ్యూ.. కీలక సూచనలు




**(లోకల్ గైడ్):** పిఠాపురం: పిఠాపురం అభివృద్ధిపై ఫోకస్ పెట్టారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఇకపై వరుసగా సమీక్షలు నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చారు.. పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించిన డిప్యూటీ సీఎం పేషి అధికారులు, పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అధికారులతో ఈ రోజు నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు పవన్. అధికారులతో రివ్యూలో కీలక సూచలను చేశారు.. పిఠాపురం నియోజక వర్గ పరిధిలో నాలుగు పోలీస్ స్టేషన్లలో ఉన్న పరిస్థితిపై ఇంటెలెజెన్స్ నివేదిక తీసుకోవాలని ఆదేశించారు.. అవినీతికి పాల్పడుతున్న పోలీసు అధికారుల మూలంగా పోలీస్ శాఖ చులకన అవుతోందన్న ఆయన.. ప్రతివారం పిఠాపురం అభివృద్ధిపై సమీక్ష చేస్తానని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పురోగతిని పరిశీలించాలని సూచించారు డిప్యూటీ సీఎం పవన్.. శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న ఆయన.. వేసవిలో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం ఉండ కూడదు.. సమ్మర్ స్టోరేజీ ట్యాంక్స్ దగ్గర తనిఖీలు చేయాలన్నారు. అమృత్ 2.0 ద్వారా పిఠాపురం పట్టణంలో తాగు నీటి సమస్యలు పరిష్కరించేందుకు ఇప్పటికే పురపాలక శాఖ అధికారులతో సమీక్ష చేశాను.. పిఠాపురం - ఉప్పాడ రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలిగాం.. రూ.59.7 కోట్లు నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.. ఇక, ఉపాధి హామీ పథకంలో రూ.40.2 కోట్లతో 444 రోడ్డు పనులు చేపట్టాం.. 431 గోకులాలు పిఠాపురం నియోజకవర్గానికి ఇచ్చాం.. పిఠాపురంలో ప్రభుత్వ ఆసుపత్రిని సీహెచ్‌సీ నుంచి ఏరియా ఆసుపత్రి స్థాయికి పెంచాం.. అందుకు అనుగుణంగా రూ.38.32 కోట్లు నిధులు వచ్చాయని సమీక్ష సమావేశంలో వెల్లడించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

## ఇమ్మిగ్రేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం



**(లోకల్ గైడ్):** ఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ రెండో దశ సమావేశాలు కొనసాగుతున్నాయి. కాగా, (మార్చి 27) ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. చొరబాట్లు, అక్రమ వలసలను అరికట్టాలనే లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ బిల్లు పేరు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ బిల్లు 2025. ఈ బిల్లు ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ.. భారతదేశ అభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తున్నామని హోం మంత్రి లోక్‌సభలో అన్నారు. విద్య, వ్యాపారం, పరిశోధనల కోసం దేశానికి వచ్చేవారిని స్వాగతిస్తున్నాం. 2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలన్నది ప్రధాని మోదీ లక్ష్యం. అందుకే చాలా పాత చట్టాలను రద్దు చేశాం అని పేర్కొన్నారు. ఇమ్మిగ్రేషన్ అనేది ప్రత్యేక అంశం కాదు.. దేశంలోని అనేక అంశాలు దీనికి సంబంధించినవి. జాతీయ భద్రత దృష్ట్యా, దేశ సరిహద్దుల్లోకి ఎవరు ప్రవేశిస్తారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశ భద్రతకు ప్రమాదం కలిగించే వ్యక్తులపై కూడా నిఘా ఉంచుతామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. 10 ఏళ్లలో మన ఆర్థిక వ్యవస్థ 11వ ర్యాంకు నుంచి 5వ స్థానానికి చేరుకుందని.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల జాబితాలో భారత్ ఉజ్వలమైన ప్రదేశంగా ఎదిగిందని.. భారత్ తయారీ కేంద్రంగా మారనుందని, అలాంటి పరిస్థితుల్లో ప్రపంచం నలుమూలల నుంచి ప్రజలు ఇక్కడికి రావడం చాలా సహజమని అమిత్ షా అన్నారు. మా ఇమ్మిగ్రేషన్ యొక్క స్కాన్ మరియు పరిమాణం రెండూ చాలా పెద్దవి. దీనితో పాటు, ఆశ్రయం పొందుతున్న వారి సంఖ్య, వారి శాశ్వత నివాసం, దేశాన్ని సురక్షితంగా మార్చడం కూడా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో భారతీయ వ్యవస్థకు తోడ్పడటానికి వచ్చేవారు, వ్యాపారం, విద్య కోసం వచ్చేవారు, అలాంటి వారందరికీ వారు రోహింగ్యా అయినా బంగ్లాదేశీ అయినా స్వాగతం. ప్రజలు అపరిశుభ్రతను వ్యాప్తి చేయడానికి ఇక్కడకు వస్తే.. అలాంటి వ్యక్తులతో స్నేహపూర్వకంగా వ్యవహరించలేమన్నారు. ఈ బిల్లు పాస్‌పోర్ట్, వీసా, రిజిస్ట్రేషన్, భారతదేశంలోకి ప్రవేశించడానికి. దేశం నుంచి నిష్క్రమించడానికి విదేశీయుల నియంత్రణకు సంబంధించినది. ఈ బిల్లు చట్టంగా మారిన తర్వాత, ఇమ్మిగ్రేషన్, విదేశీ పౌరులకు సంబంధించిన నాలుగు పాత చట్టాలు కూడా రద్దు చేయబడతాయి. దీని వల్ల దేశం అక్రమ చొరబాటుదారుల నుండి విముక్తి పొందుతుంది. ఇమ్మిగ్రేషన్, ఫారినర్స్ బిల్లు 2025 చట్టంగా మారిన తర్వాత ప్రభుత్వ నాలుగు చట్టాలు రద్దు చేయబడతాయి. వీటిలో విదేశీయుల చట్టం 1946, పాస్‌పోర్ట్ చట్టం 1920, విదేశీయుల నమోదు చట్టం 1939, ఇమ్మిగ్రేషన్ చట్టం 2000 ఉన్నాయి.

## విభేదాలు వీడి బీసీ రిజర్వేషన్ల పెంపుకు పోరాడుదాం



హైదరాబాద్, ప్రతినిధి (లోకల్ గైడ్ ) 42 శాతం రిజర్వేషన్ల అమలు,దేశ వ్యాప్త కులగణన, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ల కోసం ఇకపై ఉద్యమాలు ఉదృతం చేస్తాం.. బీసీ ఐక్య కూటమి కన్వీనర్ దాసు సురేశ్ బీసీ సంఘాలు సమన్వయంతో కదిలితేనే విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలు సాకారం అవుతుందని ఐక్య కూటమి కన్వీనర్ దాసు సురేష్ పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ హామీని నిలబెట్టుకునేలా అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశపెట్టి పాస్ చేయించిందన్నారు. దీనికి చట్టబద్ధత కల్పించేందుకు ఐక్యంగా కదిలి కేంద్రంపై ఒత్తిడి తీసుకువద్దామని బీసీ నాయకులకు ఓ ప్రకటనలో సూచించారు. విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, జతీయ స్థాయిలో కులగణన, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్లలో బీసీలకు సబ్ కోటా వంటి డిమాండ్ల సాధనకు ఐక్య కూటమి ఏర్పాటైందని దాసు సురేష్ తెలిపారు. రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య రాజకీయంగా ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. బీసీ నాయకుడిగా గౌరవించుకుందామన్నారు. బీసీ నేతలు పరస్పర గౌరవంతో ముందుకు కదిలి కేంద్రంపై ఒత్తిడి పెంచుదామని చెప్పారు. ఈ దిశగా విజ్ఞులైన బీసీ నాయకులు ఆలోచించాలని దాసు సురేష్ సూచించారు. హైదరాబాద్ కేంద్రంగా బీసీ ఉద్యమ కారులతో చర్చలు కొనసాగుతున్నాయని , త్వరలోనే స్టీరింగ్ కమిటీ , ఎక్సుర్ట్ కమిటీలను, చైర్మన్ , కో చైర్మన్లను ఎన్నుకోనున్నామని ఒక ప్రకటనలో తెలిపారు..

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇండ్ల స్థలాలు కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి

**రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తిప్పర్తి**

**మాజీ జెడ్పిటిసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**



నల్లగొండ జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్ ) : అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇండ్ల స్థలాలు కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయాలని లిసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తిప్పర్తి మాజీ జెడ్పిటిసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తి ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామంలలో స్థానిక సమస్యలపై గత పది రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా సర్వే సందర్భంగా వచ్చిన సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించడం జరుగుతుందని అన్నారు మండలంలోని అన్ని గ్రామాల నుంచి మండల కేంద్రానికి లింక్ రోడ్లను ఏర్పాటు చేయాలని. మండలంలోని రోడ్ల వెడల్పు సందర్భంగా ఇల్లు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారికి ఇల్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మరియు ఉపాధి హామీ పనులలో పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే ఇవ్వాలని ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచి 600 రూపాయల కూలి అమలు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయాలని అన్నారు మండలంలో ఉన్నటువంటి రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని వెంటనే వాటిని మరమ్మతు చేయాలని గ్రామాల్లో కొన్నిచోట్ల మురికి కాలువ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే అవసరం ఉన్న చోట మురికి కాలువలను ఏర్పాటు చేసి సిసి రోడ్లను వేయాలని డిమాండ్ చేశారు రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని కాలువల ద్వారా సాగు భూమికి నీరు అందించాలని అన్నారు లేని పక్షంలో పెద్ద ఎత్తున సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు లిఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరు వెంకటరమణారెడ్డి మండల కార్యదర్శి మన్నె బిక్షం నాయకులు భీమగాని గణేష్ గండమళ్ళ రాములు చనగోని వెంకన్న అకిటి లింగయ్య పోకల శశిధర్ మాలి భార్గవి శరత్ గండమళ్ళ యాదగిరి సంజీవరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మైల సైదులు కోట్ల గోవర్ధన్ రెడ్డి నలపరాజు యాదయ్య యాదగిరిరెడ్డి సింహాద్రి రోట్టెల జానయ్య గంటేకంపు చంద్రకళ ఝాన్సీ విజయలక్ష్మి బ్రహ్మచారి శంకరాచారి శ్రీను శంకర్ మల్లమ్మ జానమ్మ సైదులు అంజమ్మ యాదమ్మ సుజాత పద్మ సరిత అండాలు ప్రియాంక సునిత మంగమ్మ అనుష అరుణ సైదులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ వద్దిరాజు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో భేటీ



హైదరాబాద్ , ప్రతినిధి (లోకల్ గైడ్ ) రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో భేటీ అయ్యారు.తమ తెలంగాణలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు పామాయిల్ (ఆయిల్ ఫాం) తోటల సాగుకు అనువైన, సారవంతమైనవని ఎంపీ రవిచంద్ర కేంద్ర మంత్రికి వివరించారు.ఈ జిల్లాలలో పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎంపీ రవిచంద్ర మంత్రి చౌహాన్ దృష్టికి తెచ్చారు.నాసిరకమైన విత్తనాలు,నర్సరీలలో నెలకొన్న అవినీతి, వ్యవసాయ,ఉద్యానవన అధికారుల నుంచి సరైన మార్గనిర్దేశం లేని కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎంపీ వద్దిరాజు కేంద్ర మంత్రి శివరాజ్ కు వివరించారు.రైతులు తాము పెట్టుబడి కూడా తిరిగి పొందలేని పరిస్థితి నెలకొందని చెప్పారు.కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి తగు ఆదేశాలిచ్చి నాణ్యమైన విత్తనాలు,ప్రోత్సాహకాలు అందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుని ఆయిల్ ఫాం రైతులను ఆదుకోవలసిందిగా ఎంపీ వద్దిరాజు మంత్రి చౌహాన్ కు వినతిపత్రం సమర్పించారు.ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి తన శాఖ ఉన్నతాధికారులకు తగు ఆదేశాలిచ్చారు.

## బీసీల బిల్లును పార్లమెంట్లో ఆమోదించాలి మేకపోతుల నరేందర్ గౌడ్





హైదరాబాద్ ,ప్రతినిధి (లోకల్ గైడ్ ) : 9 షెడ్యూల్లో బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ప్రవేశపెట్టి ప్రధానమంత్రి ఆమోదించాలని బిసి సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు గురువారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో 60 శాతం బీసీలు ఉన్నారని, ప్రభుత్వం 42 శాతాన్ని ఆమోదించిందని ఆ బిల్లును పార్లమెంట్లో ఆమోదించడానికి ప్రధానమంత్రి ప్రధానమంత్రి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఏప్రిల్ 2వ తేదీన ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమానికి బీసీ సంఘాల అంతా విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్రం నుంచి భారీ సంఖ్యలో ఢిల్లీ వెళ్లడానికి బీసీలంత ఐక్యంగా ఉండి రావాలని ఆయన కోరారు బిసి జేఏసీ చైర్మన్ ఓరుగంటి వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ బీసీల హక్కులను సాధించుకోవడానికి ఇదే సరైన సమయం అని బీసీ అంత ఐక్యంగా ఉండి ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు రాష్ట్రం ఆమోదించిన బిల్లును పార్లమెంట్లో నరేంద్ర మోడీ చేత ఆమోదిస్తే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు డాక్టర్ సాంబశివుడు గౌడ్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలు నుంచి పోరాటాలు చేయడం వల్ల నేడు 42 శాతానికి బిల్లు ఆమోదించారని ఈ ఘనత బీసీ సంఘాలది అని ఆయన చెప్పారు బీసీ సంఘం నేతరామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ బీసీల పోరాటానికి అందరు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో బీసీ మహిళ నేత సౌజన్య బీసీ సంఘం నేతలు రమేష్ ,రామ్మూర్తి రాపోలు, శివకుమార్, విజయకుమార్, రామ్ కోటి రామకృష్ణ గౌడ్ నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ప్లే కార్డ్స్ ప్రదర్శన చేశారు బీసీలకు న్యాయం చేయాలంటే పార్లమెంట్లో బిజీ బిల్లును ఆమోదించాలని నినాదాలు చేశారు ఈ సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించారు

## ముజ్గి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ (లోకల్ గైడ్ ) : ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం నిర్మల్ గ్రామీణ మండలం ముజ్గి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బయోమెట్రిక్ హాజరు, ఇన్ పేషేంట్ వార్డు, ఆయుష్ క్లినిక్, డ్రగ్స్ స్టోరూం లను సందర్శించి, రిజిస్టర్లను పరిశీలించారు. అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు లభిస్తున్న సదుపాయాలపై వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు. వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని, ఆసుపత్రుల్లో సరిపడినన్ని బెడ్లు, మందులు, ఇతర వైద్య పరికరాలు అందుబాటులో ఉండాలని సూచించారు. అందిస్తున్న వైద్యచికిత్సలు, మందులను రోజువారీగా రిజిస్టర్ లలో నమోదు చేయాలన్నారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలనను పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆసుపత్రిలో నిరంతరం పరిశుభ్రతను పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రిలోని సౌకర్యాలు, అందిస్తున్న చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రాజేందర్, వైద్యశాఖ అధికారులు శ్రీనివాస్, రవీందర్, తహసీల్దార్ సంతోష్, ఎంపిడిఓ గజానంద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



హైదరాబాద్, ప్రతినిధి, (లోకల్ గైడ్ ) జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ,మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని,తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు.ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ,కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు.రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50 శాతంరాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు,వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50 శాతంరాయితీ కల్పించడమనేది సమంజసం,సముచితమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

## ప్రభుత్వం అందజేస్తున్న నష్టపరిహారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- రైతులకు ఒకే విడతలో నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగింది**

**- స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన రైతులు**

**- భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం తమ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాల**

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




వికారాబాద్ జిల్లా: (లోకల్ గైడ్ ) : కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు కొడంగల్ నియోజకవర్గం,దుద్యాల మండలం,హాకీంపేట కు సంబంధించిన పట్టా భూమి కలిగిన రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమ్మతి తెలిపిన రైతులకు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి నష్ట పరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు ఒకే విడత లో నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం ద్వారా తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. దుద్యాల మండలం, హాకీంపేటలో పట్టా భూమి కలిగిన 32 మంది రైతులు 29 ఎకరాల భూమిని పారిశ్రామిక పార్క్ కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద 5,80,00,000 /-కోట్ల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దుద్యాల మండలం తహసీల్దార్ కిషన్, జి సెక్షన్ సూపరింటెండెంట్ నాఫీస్ ఫాతిమా, టీఎస్ ఐ ఐ సి అసిస్టెంట్ మేనేజర్ అనురాధ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అరులైన వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని, ఆరోగ్యారెంటీలు అమలు చేయాలి

### తిప్పర్తి ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

(లోకల్ గైడ్ ) : అరులైన వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని, ఆరోగ్యారెంటీలు అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ సిపిఎం నల్గొండ జిల్లా కార్యదర్శి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తి ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తిప్పర్తి మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నాలో మొదటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు మండల కేంద్రం నుండి లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని, మండలంలో రోడ్డు వెడల్పు సందర్భంగా ఇల్లు ఓడిపోతున్న బాధ్యతలకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కాంగ్రెస్ సభ్యులు నన్నూరు వెంకట రమణారెడ్డి మండల కార్యదర్శి మండల బిక్షం నాయకులు భీమ గాని గణేష్ గండమల్ల రాములు కనుగొను వెంకన్న ఆకిటి లింగయ్య తోకల శశిధర్ మాలి భార్గవి, శరత్ గంగమ్మల యాదగిరి సంజీవరెడ్డి శ్రీనివాసరెడ్డి మహిళా సైదులు కోట్ల గోవర్ధన్ నల్పరాజు యాదయ్య యాదగిరిరెడ్డి సింహాద్రి గొట్టెల జానయ్య గంటకు రంప చంద్రకళ ఝాన్సీ విజయలక్ష్మి బ్రహ్మచారి శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

## సొరంగంలో చిక్కుకున్నవారి కోసం సహాయక చర్యలు



హైదరాబాద్ ,ప్రతినిధి (లోకల్ గైడ్ ) : ముమ్మరం, టన్నెల్ లో కి మరోసారి కడావర్ డాగ్స్, ఎస్ ఎల్ బి సి, ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి (ఐఎఎస్) గురువారం, ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ప్రమాదం జరిగిన ప్రదేశంలో సహాయక చర్యలు వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి ( ఐఏఎస్) ని నియమించగా ఈరోజు ఉదయం 10 గంటలకు సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు పలు సలహాలు, సూచనలు, అందజేశారు ఈ సందర్భంగా శివశంకర్ లోతేటి మాట్లాడుతూ %ా% కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు 34 రోజులుగా నిరంతరం సహాయక చర్యలో పాల్గొంటున్నట్లు, ప్రతిరోజు మూడు షిఫ్టులలో 600 మంది సిబ్బంది పాల్గొంటు సహాయక చర్యలు చేపడుతున్నట్లు, సహాయక బృందాల మధ్య పూర్తిస్థాయి సమన్వయంతో సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నట్లు తెలియజేశారు. టన్నెల్ ప్రమాదం జరిగిన రోజు నుంచి నిరంతరా యంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, సహాయక చర్యల్లో భాగంగా సొరంగంలో ఉన్నటువంటి మట్టిని టీబీఎం భాగాలను ఊట నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు, రెట్టింపు సహాయక బృందాల చే సహాయక చర్యలను చేపడుతున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల సహాయక చర్యల ద్వారా వెలువడిన వ్యర్థ పదార్థాల ను ఎప్పటికప్పుడు లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు తెలిపారు.నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని అత్యధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. సహాయక చర్యలలో పాల్గొంటున్న సహాయక సిబ్బందికి కావలసిన ఆహారం,వసతి,ఆరోగ్యం తదితర సదుపాయాలను కల్పిస్తూ,వాటిపై నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నట్లు తెలిపారు. ప్రమాదం ప్రదేశం సమీపంలో టన్నెల్లో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు కేరళకు చెందిన ప్రత్యేక శిక్షణ పొందిన కడవర్ డాగ్స్ ను గురువారం ఉదయం 11 గంటలకు ఎస్ ఎల్ బి సి సొరంగంలోనికి పంపినట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారి వికాస్ సింగ్, మేజర్ డాక్టర్ విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్ డి ఆర్ ఎఫ్, అధికారి అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి ఎన్. చంద్ర, హైడ్రా అధికారులు జేపీ కంపెనీ ప్రతినిధులు ర్యా ట్ హెూల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, కడవర్ డాగ్ ప్రతినిధి బృందం, తదితరులు పాల్గొన్నారు



## ప్లాస్టిక్ రహిత తెలంగాణనే ప్రభుత్వ లక్ష్యం .

**ఆ దిశగా సర్కారు ఆలోచన చేయడం శుభపరిణామం.**

**తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి .**



నల్లగొండ జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్ ) : ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి , పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరికీ ఉందని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు ప్లాస్టిక్ వాడకం వలన పరిసరాలు అపరిశుభ్రంగా మారి కలుషితం అవుతున్నాయని ఆయన చెప్పారు . ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే విధంగా తెలంగాణ ప్రభుత్వం జూట్ బ్యాగుల వాడకంపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని , ఇది శుభపరిణామమని ఆయన తెలిపారు . నేడు తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ , సీఎస్ శాంతి కుమారి తెలంగాణ శాసన మండలిలో గుత్తా సుఖేందర్ రెడ్డి ని కలిసి జ్యూట్ బ్యాట్ ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఈ వాక్యాలు చేశారు .

## అక్రిడిటేషన్ కార్డు మరో మూడు నెలల పాటు పొడగింపు

### జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ



వికారాబాద్ (లోకల్ గైడ్ ) : రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాల పరిమితి మరో 3 నెలల పాటు ఏప్రిల్ ఒకటి నుండి జూన్ 30 వరకు పొడగించినట్లు వికారాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ తెలిపారు పొడిగించినందున, అక్రిడిటేషన్ కార్డుపై స్టిక్కర్ వేయడం జరుగుతున్నాది ఆమె తెలిపారు కావున తేది:: 27-03-2025 మధ్యాహ్నం ఒంటిగంట నుండి వికారాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో కార్యాలయ పని వేళలో మీ యొక్క ఒరిజినల్ అక్రిడిటేషన్ కార్డుపై స్టిక్కర్ వేయించుకోవాలని కోరనైనది.

## ప్లాస్టిక్ రైతా తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని ఆదర్శగా ప్రభుత్వం ఆలోచన చేయడం శుభ పరిణామం అనితెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు

(లోకల్ గైడ్ ) : ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి , పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరికీ ఉందన్నారు తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వలన పరిసరాలు అపరిశుభ్రంగా మారి కలుషితం అవుతున్నాయని ఆయన చెప్పారు . ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే విధంగా తెలంగాణ ప్రభుత్వం జూట్ బ్యాగుల వాడకంపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని , ఇది శుభపరిణామమని ఆయన తెలిపారు . గురువారం తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ , సీఎస్ శాంతి కుమారి తెలంగాణ శాసన మండలిలో గుత్తా సుఖేందర్ రెడ్డి గారిని కలిసి జ్యూట్ బ్యాట్ ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఈ వాక్యాలు చేశారు

## ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆంగ్లంలో బోధించాలి

ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు ఆంగ్లంలో ధారాళంగా మాట్లాడటం హర్షించదగిన విషయం

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్





వికారాబాద్ జిల్లా: (లోకల్ గైడ్ ) : గురువారము కలెక్టరేట్ సమావేశము హాలు నందు జరిగిన యంగ్ ఓరేటర్స్ క్లబ్ మరియు బోస్చ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్య కదంబం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో ఏర్పాటుచేసిన వై ఓ సి యంగ్ ఓటర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా లో ఉన్నటువంటి ఉన్నటువంటి ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ బోధించడం జరిగిందని ,ఇంగ్లీష్ కు సంబంధించి విద్యార్థులు దారాళంగా ఇంగ్లీషు మాట్లాడడానికి ఉపాధ్యాయులు వివిధ రకాల కృత్యాలు మరియు యాక్టివిటీస్ ద్వారా ఇంగ్లీష్ నేర్పించడం జరిగిందని , ఇంగ్లీష్ మాట్లాడడానికి ఉపాద్యాయులు బోధన జరిపించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వై ఓ సి చేస్తున్నటువంటి సేవలు కొనియాడారు. అదేవిధంగా వైఓసి క్లబ్ ద్వారా పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడటం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఇంగ్లీష్ పట్ల మరింత శ్రద్దను చూపిస్తూ పిల్లలకు ఇంగ్లీషు భాష పట్ల ఆసక్తిని కలిగించేలా భోధించాలని సూచించారు. విద్యార్థులు మాతృభాషతో పాటు ఇంగ్లీష్ భాషను కూడా కచ్చితంగా నేర్చుకుని ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నాటికను తిలకించి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్య అధికారి రేణుక దేవి ,మరియు వై ఓ సి సభ్యులు, పి అర్ పి లు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టించడానికి దిమ్మె నిర్మాణం



వికారాబాద్ జిల్లా: (లోకల్ గైడ్ ) : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తా వద్ద నూతనంగా ప్రతిష్టించబోయే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ప్రతిష్టించడానికి దిమ్మె నిర్మాణానికి పునాదులు తీసి ఆ పునాదులలో మహారాష్ట్రలోని పూణేలో ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి సమాధి నుంచి తెచ్చిన మట్టిని పునాదులలో వేసి ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు జగదీష్ , పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ సిపిఎం జిల్లా కార్యదర్శి, భూముల కృష్ణయ్య, మల్లేష్ ,పవన్, వెంకటరత్నం, ఆలంపల్లి సురేష్, ఎర్రవల్లి రవీందర్, అశోక్, ఎకమామిడి నర్సింలు, టి ఆనంద్, రాజు బూరుగుపల్లి, పెద్ది అంజయ్య, రత్నం బూరుగుపల్లి, రమేష్ మాజీ కౌన్సిలర్, నర్సింలు మాజీ సర్పంచ్ గిర్గెట్ పల్లి, రవి ఎర్రవల్లి, ఎస్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మండలికి విద్య శాఖ పై చర్చించడానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్ ప్రతినిధి (లోకల్ గైడ్ ) : శాసనమండలిలో విద్యాశాఖ అంశాలపై జరిగిన చర్చలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికిన ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తదితరులు.

## ఎస్సారెస్పీ డిబిఎం 48 పునరుద్ధరణ గురించి అసెంబ్లీలో చర్చించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



వరంగల్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ) : : ఎస్సారెస్పీ డిబిఎం 48 పునరుద్ధరణ గురించి అసెంబ్లీలో చర్చించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సారెస్పీ డిబిఎం 48 కెనాల్ ద్వారా ఒక వర్ధన్నపేట నియోజకవర్గమే కాకుండా మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల వరకు సుమారు 1లక్ష 50 వేల ఎకరాల సాగు నీరు అందుతుంది. కాబట్టి దీనిని రీ జనరేషన్ చేయవలసిన బాధ్యత మన మీద ఉన్నది. ఎందుకంటే గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కెనాల్ కాలువలో పూడిక కాదు కదా శుభ్రం కూడా చేయలేదు. దీని వల్ల కెనాల్ కి నీరు విడుదల చేసినప్పుడు నీరు అంతా పక్కదారి పట్టి వృధా అవుతూ చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. మీ ద్వారా సంబంధిత నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలని అసెంబ్లీ లో కోరడం జరిగింది.

## జనగాం జిల్లా బార్ కౌన్సిల్ గెలుపొందిన శ్రీమాన్



జనగామ జిల్లా (లోకల్ గైడ్ ) : జనగాం జిల్లా బార్ కౌన్సిల్ ఎలక్షన్స్ లో 111 ఓట్లకు గాను 87 ఓట్లతో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా విజయకేతనం ఎగిరేసిన నా ఆర్య వైశ్య జాతి ముద్దుబిడ్డ యువ కెరటం శ్రీ నేతి శ్రీమాన్ కి వైశ్య హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

**(37 ఏండ్ల యువకుడు రాసిన చరిత్ర ఇది)**

# స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలి




వికారాబాద్ జిల్లా: (లోకల్ గైడ్ ) : వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ లో రబ్బీ ధాన్యం కొనుగోలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్, పెట్రోల్ బంకుల నిర్వహణ తదితర కార్యక్రమాల వల్ల స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలి గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్ నుండి సెర్ఫ్ సీఈఓ దివ్య తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్డిఓ,సెర్ఫ్ అధికారులతో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐ కె పి ద్వారా రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరింత పెంచాలని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐకెపి మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన పెండింగ్ లో ఉన్న కమిషన్ ను సమీక్షించాలని, కమిషన్ మొత్తాన్ని 10% జిల్లా సమాఖ్యలు, 90% గ్రామ సమస్యలకు వెళ్లే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగుల సమీకరణ చేయాలని , భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మహిళ సంఘాల ద్వారా గోడౌన్లతో పాటు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటివి ఆలోచిస్తున్నందున ధాన్యం కొనుగోలులో స్వయం సహాయక మహిళా సంఘాలు చురుకుగా పాల్గొనేలా చూడాలన్నారు. యుడిఐడి నంబర్లు,సదరం క్యాంపుల నిర్వహణకు సంబంధించి స్లాట్ పెండింగ్లో ఉన్న జిల్లాలు తక్షణమే స్లాట్ ఇవ్వాలని, సదరం క్యాంపుల నిర్వహణకు ఆసుపత్రులలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపించాలని, సదరం క్యాంపులు డేటాను ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు మంచి డేటా ఎంట్రీ ఆపరేటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సదరం క్యాంపులలో మౌలిక సదుపాయాలతో పాటు, పౌర సదుపాయాలను పెంచాలన్నారు. వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి చనిపోయిన వారి పేర్లను జాబితాలో తీసివేయడం భాగస్వామికి అర్హత ఉన్నట్లయితే పెన్షన్ మంజూరి చేయడం, ఒక కుటుంబంలో ఒకరికే వృద్ధాప్య పింఛన్ ఉండేలా చూడడం, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు తొలగించడం వంటివి ఎంపీడీవోల ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. చనిపోయిన కేసుల విషయంలో పూర్తిగా పరిశీలన చేసిన తర్వాతే నిర్ధారణకు రావాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలు ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ తో పాటు,వారి ఆదాయ మార్గాలు పెంచుకునే విధంగా ప్రైవేట్ ఆర్డర్లపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రత్యేకించి యూనిఫామ్స్ కుట్టడానికి రాష్ట్ర స్థాయిలో ఆరుగురు మాస్టర్ ట్రైనర్లను గుర్తించడం జరిగిందని వీరు మండల స్థాయి లో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ప్రతి జిల్లా , నియోజక వర్గ, మండల కేంద్రాలలో పెట్రోల్ బంక్ లను నిర్వహించాలని ఆలోచిస్తున్నందున జిల్లా స్థాయిలో పెట్రోల్ బంక్ ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించినట్టే, మండల, నియోజకవర్గాల స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ పెట్రోల్ బంకుల వద్ద రెస్టారెంట్ ,మాల్స్ నిర్వహించాలని, భవిష్యత్తులో ఇందిరా మహిళా శక్తి బజార్ వంటి వాటిని నిర్వహించేందుకు ఆస్కారం ఉందన్నారు. సాధారణ జీవిత బీమా, ప్రమాద బీమాలపై ఆయన సమీక్షించారు. సర్ఫ్ సీఈవో దివ్య వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 128 సెంటర్లలో ఐకేపీ కేంద్రాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ 34 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గన్ని బ్యాగులు సరిపడ అందుబాటులో ఉన్నాయని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉందని అన్నారు. దివ్యాంగులను నిర్ధారించేందుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్ ,సుదీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, సరోజ, మోహన్ బాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మోర్ సూపర్ మార్కెట్ పై చర్యలు తీసుకోవాలి కోరుతూ అదనపు కలెక్టర్ గారికి మెమోరాండం


సిపిఎం జనగామ పట్టణ కమిటీ డిమాండ్...



జనగామ జిల్లా (లోకల్ గైడ్ ) : జనగామ పట్టణ కేంద్రంలోని నెహ్రు పార్క్ రోడ్డుకు గల మోర్ సూపర్ మార్కెట్ పై చర్యలు తీసుకొని నాణ్యమైన మేలిమైనా తిను బండారాలు ఆహార పదార్థాలు వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఎం జనగామ పట్టణ కమిటీ ప్రతినిధి బృందం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ లు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ గారిని కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా వారి దృష్టికి మొన్న 25వ తేదీన జనగామ మండలం చీటకోడూరు గ్రామానికి చెందిన బండారు లక్ష్మణ్ అనే రైతు వారి పిల్లలకు పోషక పదార్థాలు బలమైన ఆహార పదార్థాలు ఉండే డ్రై ఫ్రూట్స్ నట్స్ తో తయారైన యోగా బార్ అనే ప్యాకింగ్ ఫుడ్ ను తీసుకుపోయి వారి పిల్లలకు తినిపించగా వారు అస్వస్థతకు గురి అయ్యారని నిన్న వచ్చి సూపర్ మార్కెట్ సిబ్బందిని నిలదీయడం జరిగింది.వారు పొంతనలేని సమాధానాలు చెబుతూ దాటవేసే ప్రయత్నం చేశారు సూపర్ మార్కెట్లో విక్రయించిన పిల్లలు తినే ఆహార పదార్థానికి మార్చి 19 వరకే ఎక్స్పైరీ డేట్ అయిపోయిందని అయినా వినియోగదారులకు అమ్మడం వల్ల అవి వినియోగించి వాడుకున్న ప్రజలు పిల్లలు ఆరోగ్యాలు దెబ్బ తినే ప్రమాదాలు ఉన్నాయని తెలిపారు.అలాగే గతంలో 25 రోజుల క్రితం జనగామ పట్టణంలోని బీరప్పగడ్డకు చెందిన ఉపేందర్ అనే వినియోగదారుడు వారి పిల్లల కోసం తీసుకుపోయిన ప్యాకింగ్ ఫుడ్ లో ఫంగస్ వచ్చి కుళ్లిపోయి ఉన్నదని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే మోర్ సూపర్ మార్కెట్ వారిని మందలించి అపరాధ రుసుము కూడా వేశారని వేశారని తెలిపారు. అయినా వారి తీరు మార్చుకోక లాభాపేక్షతో కాలం చెల్లిన వస్తువులను తినుబండాలను అమ్మి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. పట్టణంలోని అన్ని సూపర్ మార్కెట్లను హోటళ్లను బిర్యాని సెంటర్లను తనిఖీలు నిర్వహించాలని కోరారు. ఈవిషయమై వారు స్పందించి ఫుడ్ ఇన్స్పెక్టర్ మున్సిపాలిటీ అధికారులతో సంయుక్తంగా సూపర్ మార్కెట్లోని అన్ని రకాల వస్తువులను తనిఖీ నిర్వహించి కాలపరిమితి ఉన్నవాటిని మాత్రమే అనుమతించి కాల పరిమితి చెల్లిని వాటిని తొలగిస్తామని తనిఖీ పూర్తి అయిపోయిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## జనగామ లో ఇండస్ట్రియల్ కారిడార్, మినీ టెక్స్ టైల్ పార్క్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు,సాఫ్ట్ వేర్ కంపెనీలు నెలకొల్పాలి




తేది: 25-03-2025
సెల్: 7981481234.

జనగామ జిల్లా (లోకల్ గైడ్ ) : జనగామ జిల్లా లో ఇండస్ట్రియల్ కారిడార్, మినీ టెక్స్ టైల్ పార్క్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు,సాఫ్ట్ వేర్ కంపెనీలు నెలకొల్పాలి - యాసారపు కరుణాకర్ జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా కి వినతి పత్రం ఇచ్చిన మాదిగ మేధావుల ఫోరం జనగామ కో - ఆర్డినేటర్ యాసారపు కరుణాకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని చెప్పి జనగామ జిల్లా ప్రజలను నిరుద్యోగులను విద్యార్థులను మోసం చేస్తున్నాయని ఇప్పటికి అయినా వెంటనే హన్మకొండ హైదరాబాద్ మధ్యలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసి ఇక్కడి నిరుద్యోగుల ఆకాంక్షను నెరవేర్చాలని కోరినారు.ఎర్రబెల్లి దయాకర్ రావు పది సంవత్సరాలు ప్రభుత్వం లో ఉండి రేపు ఎన్నికల కోడ్ వస్తది అనగా హడావిడిగా శంకుస్థాపన చేసిన కొడకండ్ల మిని టెక్స్ టైల్ పార్క్ పనులు ఆగిపోయాయి అని అన్నారు పాలకుర్తి ఎంఎల్ఏ శ్రీమతి యశస్విని రెడ్డి గారు చొరవ చూపి మినీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు నిధులు తేవాలని అన్నారు.జనగామ జిల్లా లో సాఫ్ట్ వెర్ కంపెనీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మాదిగ మేధావుల ఫోరం జనగామ అధ్యక్షుడు గొంగల్ల కుమార్,మేకల సమ్మయ్య,మొహమ్మద్ అబ్దుల్ గఫార్ ,జేరిపోతుల రఘు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులు రాజకీయంగా రాణించి చట్టసభల్లో అడుగుపెట్టాలి: ప్రముఖ సంగీత దర్శకుడు విష్ణుకిషోర్



జనగామ, జిల్లా (లోకల్ గైడ్ ) : కళాకారులు రాజకీయాలల్లోను రాణించి చట్టసభలో ప్రజాప్రతినిధులుగా అడుగుపెట్టినప్పుడే సాంస్కృతిక రంగానికి న్యాయం జరుగుతుందని తెలంగాణ ఉద్యమ కళాకారులు,ప్రముఖ సంగీత దర్శకులు విష్ణు కిషోర్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని జూబ్లీ ఫంక్షన్ హాల్ లో గురువారం తెలంగాణ కళాకారుల వేదిక విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జనగామ జిల్లా కవులు కళాకారులకు వేదిక కన్వీనర్ జి. కృష్ణ అధ్యక్షత వహించారు. సందర్భంగా విష్ణు కిషోర్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సిద్ధాంతాలు తయారు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ కళా వేదిక రాష్ట్ర వ్యవస్థాపకులు కామల్ల అయిలన్న మాట్లాడుతూకళాకారుల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. జానపద కళలను పరిరక్షించి కళాకారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ బైరాగి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలలో కళాకారుల వాటా ఎంత అని ప్రశ్నించారు. కల్చరల్ పాలసీ ఉండాలని, స్పోర్ట్స్ కోటా ఉన్నట్టుగానే సాంస్కృతిక రంగానికి కోటా ఉండాలని డిమాండ్ చేశారు. దళిత బంధు మాదిరిగా కళాబంధు స్కీమ్ ఎర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారధులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటాచారి మాట్లాడుతూ కళాకారులకు తగిన గుర్తింపు రావడం లేదని, కళాకారులు ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి చిలుమోజు సాయికిరణ్, గొలుసులు ఎల్లయ్య, గడ్డం యాదయ్య, కడారి శ్రీను, నల్ల ఆంజనేయులు,నర్సింగ యాదయ్య, దామెర లావణ్య, రమేష్ నాయక్, లగిశెట్టి ప్రభాకర్, అంబాల శ్రీనివాస్ గౌడ్,కొదిరిపాక మ్యాజిక్ ఆనంద్,మసురం రాజేంద్రప్రసాద్, కిరణ్ కుమార్, డి. శ్రీదేవి,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్నుకు వన్ టైమ్ సెటిల్మెంట్ ( ఓటిఎస్ ) పథకం

పన్ను వడ్డీ బకాయిలపై ప్రభుత్వం 90 శాతం రాయితీ

పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా (లోకల్ గైడ్ ) : తెలంగాణ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని పట్టణ,స్థానిక సంస్థలకు ( యు ఎల్ బి ) ఆస్తి పన్నుపై 90% బకాయి వడ్డీని మాఫీ చేసే వన్ టైమ్ సెటిల్మెంట్ ( ఓటిఎస్ ) పథకాన్ని విస్తరించిన నేపథ్యంలో ... ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటన లో తెలిపారు ఆస్తి పన్ను (ప్రాపర్టీయ్ టాక్స్)పై వన్ టైమ్ సెటిల్మెంట్ చేసుకునే అవకాశం.. ఈ మార్చి 31 వరకు మాత్రమే ఉందని.. వన్టైమ్ సెటిల్మెంట్ కింద ఆస్తి పన్ను చెల్లించే వారికి పన్ను వడ్డీ బకాయిలపై ప్రభుత్వం 90 శాతం రాయితీ వస్తుందన్నారు ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆస్తి పన్నును వడ్డీ బకాయిలతో చెల్లించినవారికి... వచ్చే ఆర్థిక సంవత్సరానికి సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ కి సంబందించి... గ్రామ పంచాయతీ పరిధిలో 35,615 దరఖాస్తులు రాగ .. అందులో 3713 మంది రుసుము చెల్లించారని.. అలాగే..జనగామ, ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో 22553 దరఖాస్తు లు రాగ... 1013 మంది ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించారని ... జనగామ పరిధిలోని కూడా కి సంబందించి 3241 దరఖాస్తు లు రాగ... ఇప్పటి వరకు 341 మంది ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించారని. ఇప్పటివరకు దాదాపు 640 మందికి ప్రొసీడింగ్ లను జారీ చేశామని.. మిగతావారికి కూడా త్వరగా ప్రొసీడింగ్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు ఎల్ఆర్ఎస్ రుసుము పైన 25 శాతం ఉన్న రాయితీ కూడా మరో 4 రోజుల్లో ముగియనుందని... ఈ అవకాశాన్ని కూడా దరఖాస్తు దారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# స్వయ సహాయక మహిళా సంఘాల ఆర్థికంగా బలోపేతం కోసం అధికారులు కృషి చేయాలి.

## పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ కు 18 కోట్ల నిధులు విడుదల చేయండి

శాసనసభలో ఎమ్మెల్యే పవా ర్ రామరావు పటేల్



నిర్మల్ (లోకల్ గైడ్ ) : ముధోల్ నియోజకవర్గంలోని పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ కు అదనంగా 18 కోట్ల రూపాయల నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ గురువారం శాసనసభ లో కోరారు. గడువు మూడు నెలలు మాత్రమే ఉందని తక్షణమే జీవో విడుదల చేయలన్నారు. పనులు పూర్తయితే 4200 ఎకరాలకు సాగునీరు అందుతుందని, పిప్రి, మొల, నగర్, ధర్మోరా, బాగాపూర్, రాయపూర్ కాండ్లి, లోకేశ్వరం, నగర్ తండాల తో పాటు, పలు తండాల్లో, సాగునీరు అందుతుందన్నారు. ఎలక్ట్రికల్ పనులు మినహా అన్ని పనులు పూర్తి కావడం జరిగిందని ఇప్పటివరకు ప్రభుత్వం 40 కోట్లు ఖర్చు చేసిందని తక్షణమే ప్రభుత్వం 18కోట్లు విడుదల చేస్తే తక్కువ ఖర్చుతో రైతాంగానికి ఎక్కువ సాగునీరు అందుతుందన్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం



నిర్మల్ (లోకల్ గైడ్ ) : తానూరు మండలం లోని హిప్ నెల్లి గ్రామం లో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్మల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధన్లి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య



అతిధి గా ముధోల్ మాజీ శాసన సభ్యులు జి. విఠల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళలను అన్ని రంగాలలో ముందంజలో ఉంచాలని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం అన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు పథకం అమలు చేయడం, గృహ జ్యోతి పథకం ద్వారా సుమారు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని ఉగాది తర్వాత వచ్చే నెల నుండి సన్నబియ్యం పంపిణీకి కూడా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు.ఏఎంసి చైర్మన్ ఆనంద్ రావు పటిల్,జడ్పీ మాజీ వైస్ చైర్మన్, పి ఎస్ సి సి చైర్మన్ నారాయణ రావు పటిల్,పోతారెడ్డి మాజీ జడ్పీటీసీ ఉత్తమ్ బాలేరావు, చంద్రశేఖర్, సీనియర్ నాయకులు లక్ష్మణ్, పుండాలిక్, గని, పోశెట్టి, ఆనంద్, బాలాజీ, లాస్మన్న, శ్యామ్ రావు మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ సభ్యులు లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో ప్రసంగం




ఖమ్మం (లోకల్ గైడ్ ) : రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ,మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని,తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు.ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ,కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు.రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50% రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు,వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50% రాయితీ కల్పించడమనేది సమంజసం,సముచితమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.అలాగే, రాజ్యసభలో మాట్లాడిన తర్వాత ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను పార్లమెంటులోని ఆయన ఛాంబర్ లో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేయగా,ఆయన వెంటనే సానుకూలంగా స్పందిస్తూ అధికారులకు తగు ఆదేశాలిచ్చారు.

## రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బాగం ఎన్నిక

-రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యం



ఖమ్మం (లోకల్ గైడ్ ) : ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులుగా తిరిగి బాగం హేమంతరావు ఎన్నికయ్యారు. నిజామాబాద్లో ఈనెల 25, 26, 27 తేదీల్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో హేమంతరావును తిరిగి రెండవ సారి రాష్ట్ర అధ్యక్షునిగా మహాసభఎన్నుకుంది. నేలకొండపల్లి మండలం ముటాపురం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన హేమంతరావు విద్యార్థి, యువజన ఉద్యమాలలో చురుకైన పాత్ర నిర్వహించారు. విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షునిగా, కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన హేమంతరావు సుదీర్ఘ కాలం సిపిఐ ఉమ్మడిజిల్లా కార్యదర్శిగా అవశేష ఖమ్మంజిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా, జాతీయ సమితి సభ్యులుగా పనిచేస్తున్నారు. రైతాంగ సమస్యలపై ప్రత్యేకించి వ్యవసాయ రంగంపై పూర్తి అవగాహన కలిగిన హేమంతరావు రైతు సంఘం అధ్యక్షునిగా ఎన్నిక కావడం అభినందనీయం. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పక్షాన రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామన్నారు. మోడీ పాలనలో వ్యవసాయ రంగం వివక్షకు గురైందని రైతాంగ ఉద్యమాలను అణిచివేసేందుకు తప్ప సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం లేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర ప్రకటించడంతో పాటు గిట్టుబాటు ధర కోసం వ్యవసాయోత్పత్తులకు మార్కెటింగ్ కల్పన కోసం వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేతృత్వంలో పోరాడతామని హేమంతరావు తెలిపారు. ఖమ్మంజిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు దొండపాటి రమేష్ మిడికంటి వెంకట రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్.



నల్లగొండ జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్ ) : ధాన్యం కొనుగోలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్, పెట్రోల్ బంకుల నిర్వహణ తదితర కార్యక్రమాల వల్ల స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్ నుండి సెర్ప్ సీఈఓ దివ్య తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్డిఓ,సెర్ఫ్ అధికారులతో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐ కె పి ద్వారా రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరింత పెంచాలని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐకెపి మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన పెండింగ్ లో ఉన్న కమిషన్ ను సమీక్షించాలని, కమిషన్ మొత్తాన్ని 10% జిల్లా సమాఖ్యలు, 90% గ్రామ సమస్యలకు వెళ్లే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగుల సమీకరణ చేయాలని , భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మహిళ సంఘాల ద్వారా గోడౌన్లతో పాటు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటివి ఆలోచిస్తున్నందున ధాన్యం కొనుగోలులో స్వయం సహాయక మహిళా సంఘాలు చురుకుగా పాల్గొనేలా చూడాలన్నారు. యుడిఐడి నంబర్లు , సదరం క్యాంపుల నిర్వహణకు సంబంధించి స్లాట్ పెండింగ్లో ఉన్న జిల్లాలు తక్షణమే స్లాట్ ఇవ్వాలని, సదరం క్యాంపుల నిర్వహణకు ఆసుపత్రులలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపించాలని, సదరం క్యాంపులు డేటా ను ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు మంచి డేటా ఎంట్రీ ఆపరేటర్ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సదరం క్యాంపుల లో మౌలిక సదుపాయాలతో పాటు, పౌర సదుపాయాలను పెంచాలన్నారు. వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి చనిపోయిన వారి పేర్లను జాబితాలో తీసివేయడం భాగస్వామికి అర్హత ఉన్నట్లయితే పెన్షన్ మంజూరి చేయడం, ఒక కుటుంబంలో ఒకరికే వృద్ధాప్య పింఛన్ ఉండేలా చూడడం, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు తొలగించడం వంటివి ఎంపీడీవోల ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. చనిపోయిన కేసుల విషయంలో పూర్తిగా పరిశీలన చేసిన తర్వాతే నిర్ధారణకు రావాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలు ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ తో పాటు,వారి ఆదాయ మార్గాలు పెంచుకునే విధంగా ప్రైవేట్ ఆర్డర్లపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రత్యేకించి యూనిఫామ్స్ కుట్టడానికి రాష్ట్ర స్థాయిలో ఆరుగురు మాస్టర్ ట్రైనర్లను గుర్తించడం జరిగిందని వీరు మండల స్థాయి లో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ప్రతి జిల్లా , నియోజక వర్గ, మండల కేంద్రాలలో పెట్రోల్ బంక్ లను నిర్వహించాలని ఆలోచిస్తున్నందున జిల్లా స్థాయిలో పెట్రోల్ బంక్ ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించినట్టే, మండల, నియోజకవర్గాల స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ పెట్రోల్ బంకుల వద్ద రెస్టారెంట్ ,మాల్స్ నిర్వహించాలని, భవిష్యత్తులో ఇందిరా మహిళా శక్తి బజార్ వంటి వాటిని నిర్వహించేందుకు ఆస్కారం ఉందన్నారు . సాధారణ జీవిత బీమా, ప్రమాద బీమా ల పై ఆయన సమీక్షించారు. సర్ఫ్ సీఈవో దివ్య వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## మాదిగలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి

– తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జన్ను నర్సయ్య



(లోకల్ గైడ్ ) : వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జన్ను నర్సయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జన్ను నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హై కమాండ్ అనుమతి ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్రములో అధిక జనాభా కలిగిన మాదిగ కులానికి మంత్రి వర్గ విస్తరణ లో ప్రాధాన్యత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కు విజ్ఞప్తి చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్,పెద్దపేల్లి, వరంగల్ నియోజక వర్గాలలో మాదిగ సామాజిక వర్గానికి ఒక్క సీటు కూడా కేటాయించక పోవడంతో పాటు ఇటీవల ఎమ్మెల్యే కోటా కింద జరిగిన ఏమ్మేలెసి ఎన్నికలలో కూడా మాదిగలకు అవకాశం కల్పించ లేదనే విషయాన్ని గుర్తు చేస్తున్నాము అని అన్నారు.రాబోయే రాష్ట్ర మంత్రి వర్గంలో మాదిగ కులానికి రెండు మంత్రి పదవులు కేటాయించి సముచిత స్థానం కలిపించాలని కోరుచున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు,మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర పోలిటి బ్యూరో సభ్యుడు ఈ రెల్లి శ్రీనివాస్ మాదిగ, ఏమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు మరుపట్ల అంజయ్య,తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ తాటికాయాల వివేకానంద,జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్,నాయకులు మరుపట్ల అనిల్ లు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన వాటర్ ట్యాంక్


- ఇనుప నిచ్చన పాక్షికంగా ధ్వంసం
- ఎక్కి శుభ్రం చేయడానికి భయపడుతున్న జనం
- అపరిశుభ్రమైన నీరు త్రాగుతున్న గ్రామస్తులు
- విష జ్వరాల బారిన పాడుతున్నామంటూ ఆందోళన
- మరమ్మతులు చేయించి శుభ్రం చేయాలని కోరుకుంటున్నారు.



బషీరాబాద్ (లోకల్ గైడ్ ) : మండల పరిధిలోని దామర్చేడ్ గ్రామంలో వాటర్ ట్యాంకు ప్రమాదకరంగా మారింది. ఈ ట్యాంకు ద్వారానే గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో నీటి సరఫరా జరిగింది. ప్రస్తుతం ఈ ట్యాంకు కూలిపోయే ప్రమాదంలో ఉంది. సిమెంట్ పెచ్చులు ఊడిపోయాయి. ఇనుప రాడ్లు తేలి తుప్పు పట్టి దర్శనమిస్తున్నాయి. కాగా వాటర్ ట్యాంక్ నిర్మించేటప్పుడు పైకి ఎక్కడానికి ఇనుప నిచ్చిన ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇనుప నిచ్చిన పాక్షికంగా ధ్వంసం అయింది. ఈ నేపథ్యంలో వాటర్ ట్యాంకు పైకి ఎక్కి శుభ్రం చేయడానికి ఎవరు ముందుకు రావడం లేదు. గత కొంతకాలంగా వాటర్ ట్యాంకు శుభ్రం చేయక పోవడం వలన నీరు కలుషితమై చిన్న చిన్న దుమ్ము, ధూళి కణాలు నాచు వంటి మొదలైన పదార్థాలు వస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. కాగా గ్రామంలో చాలా మంది ఈ నీరు త్రాగుతున్నారు. అపరిశుభ్రమైన నీరు త్రాగడం వలన విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి వాటర్ ట్యాంకు మరమ్మత్తులు చేసి వాటర్ ట్యాంక్ శుభ్రం చేయించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు

## వశిష్ట వైద్య చికిత్సకు చేయుతనందించి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

-వశిష్ట తల్లితండ్రులు భానుప్రియ,శివ కుమార్.



/పెద్దేముల్:(లోకల్ గైడ్ ) : చిన్నారి వశిష్ట వైద్య చికిత్సకు భారీగా విరాళాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు అంటూ చిన్నారి వశిష్ట తల్లిదండ్రు కృతజ్ఞతలు తెలిపారు.యాలాల మండలం సంగెం ఖుర్దు గ్రామానికి చెందిన భానుప్రియ 10 నెలల కుమారుడు చిన్నారి వశిష్ట అరుదైన కాలేయ వ్యాధి బైలేరియా ఆట్రేసై వ్యాధితో బాధపతున్న నేపథ్యంలో, కాలేయ మార్పిడి చికిత్సకై రూ.25లక్షలు కావలిసి ఉండడంతో, దాతలను ఆశ్రయించడం జరిగింది.ఇందుకు తాండూరు చెందిన వ్యాపార సంఘాలు, స్వచ్చంధ సంస్థలు, పెద్దలు, ప్రజలు అందరీ దాతృత్వంలో ఇప్పటి వరకు సుమారు రూ.16లక్షల వరకు సమకూరడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు సహాయం చేసిన దాతలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రక్త పరీక్షలు జరుగుతున్నాయి అని,ఇంకా కూడా దాతలు సహకరిస్తే బాబు ఆపరేషన్ పేస్ హాస్పిటల్ మాదాపూర్ లో పూర్తవుతుంది అని తెలిపారు.ఈ సంధర్భంగా బాబు తల్లితండ్రులు దాతల ప్రోత్స హిస్తున్న ఆర్బీటీఎల్ సీఈఓ బయ్యని శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సంధర్భంగా అధ్యా పకులు పర్యాద రామకృష్ణ మాట్లాడుతూ.... పేస్ హాస్పిటల్ వైద్యులతో మాట్లాడం జరిగిందని త్వరలోనే కాలేయ మార్పిడి చేస్తాం అని వైద్యులు తెలిపారు అని అన్నారు. తాండూరు చెందిన పెద్దలు,సామాన్య ప్రజలు, వ్యా పార, స్వచ్చంద సంస్థలు చిన్నారి చికిత్సకై మానవతా దృక్పధంతో స్పందించిన తీరు అభినందనియ్యం అని పేర్కొన్నారు. ఇలాంటి కష్టం ఏ బిడ్డకు, కుటుంబానికి రాకూడదు అని, చిన్నారి వశిష్ట ఆరోగ్యం మెరుగు పడాలి అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బాబు మేనమామ చందు, జోషి వికాస్, లోకేష్ పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాలో ప్రజా నాయకుడు స్వర్గీయ గుండగోని మైసయ్య గౌడ్ గొప్ప జాతీయ నాయకున్ని కోల్పోయిన బిజెపి పార్టీ

నమ్ముకున్న సిద్ధాంతాల కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని తన ప్రాణాల సైతం ఫణంగా పెట్టిన నాయకుడు. ఎమ్మెల్సీ అంజి రెడ్డి





నల్లగొండ జిల్లా ప్రతినిధి.(లోకల్ గైడ్ ) : గుండగోని మైసయ్య గౌడ్ గౌడ్ 27వ వర్ధంతి సందర్భంగా నల్గొండ పట్టణంలోని వారి విగ్రహానికి మైసయ్య గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి ఉమ్మడి కరీంనగర్ -నిజామాబాద్ -ఆదిలాబాద్ -మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమెయిల్ అంజి రెడ్డి , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా౹౹ కాసం వెంకటేశ్వర్లు నీ వాళ్ళ అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు డా౹౹ నాగం వర్షిత్ రెడ్డి ఏర్పాటు సంస్మరణ సభలో ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లా ఒక గొప్ప జాతీయ నాయకుడిని కోల్పోయిందని, నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజాసేవలో అహర్నిశలు శ్రమించిన మహానేత గుండగోని మైసయ్య గౌడ్ . బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఆయన, పేద ప్రజలకు పెన్నిధిగా నిలిచారు.మైసయ్య గౌడ్ ఆశయం కోసం ప్రతి కార్యకర్త నల్గొండ జిల్లాలో కాషాయజెండా గెలిపించడం కోసం పని చేయాలనీ కోరారు.

ఈ సందర్భంగా డా౹౹ కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ

మైసయ్య గౌడ్ తన రాజకీయ జీవితంలో అనేక అడ్డంకులను అధిగమించి, నిస్వార్థ సేవను తన లక్ష్యంగా చేసుకున్నారు.దేశద్రోహుల కుట్రలకు ఎదురొడ్డి,ఎన్నో దాడులను తట్టుకుని,చివరకు నక్సలైట్ల దుర్మార్గపు చేతుల్లో చండూర్ మండలం తెరట్ పల్లి గ్రామంలో ప్రాణాలు కోల్పోయారు. కానీ ఆయన చూపిన మార్గం, ఆయన కలలు మనందరికీ మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్ ,బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్ ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చల్ల శ్రీలత రెడ్డి , జాతీయ కిసాన్ మోర్చ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి ,బిజెపి రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్ ,శ్రీ గుండగోని గిరిబాబు దోనూరు వీరా రెడ్డి సాధినేని శ్రీనివాస్, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ బండారు ప్రసాద్ పట్టణ కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫాను అందించడం ఆదర్శనీయం..

బీఆర్ఎస్ యువనాయకుడు వై. రవీందర్ యాదవ్..

రంజాన్ పర్వ మాసాన్ని పురస్కరించుకొని..

బీఆర్ఎస్ నాయకులు చెర్క శివ సహకారంతో తోఫా పంపిణీ చేయడం పట్ల అభినందనలు..



షాద్ నగర్ :(లోకల్ గైడ్ ) : రంజాన్ పర్వ మాసాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటీ 10 వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు చెర్క శివ ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను ఇవ్వడం ఆదర్శనీయమని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ అన్నారు. గురువారం షాద్ నగర్ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను అందజేసిన అనంతరం మాట్లాడారు. ముస్లింల అత్యంత పవిత్ర మాసమైన రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తే సకల శుభాలు కలుగుతాయని, అల్లా కృప వల్ల



తెలంగాణ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రంజాన్ మాసంలో తోటి ఇస్లాం మిత్రులకు దానధర్మాలు చేయడం ఆనవాయితని, తమకు తోచిన విధంగా సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. బీఆర్ఎస్ నాయకుడు శివ తోఫా పంపిణీకి ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎం.ఎస్. నటరాజ్, నాయకులు యుగంధర్, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, చీపిరి రవి యాదవ్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), చిన్న యాదగిరి, సాదిక్, బిలాల్, అష్రఫ్, అజహార్, నిజాం, మహమూద్, భిక్షపతి, సందీప్ సింగ్, రాఘవేందర్, పవన్ సింగ్, నవీన్ దుమ్మని, రహమత్ అలీ, వినోద్, సాయి యాదవ్, మంగ శ్రీశైలం, మల్లేష్, మధు, రాజశేఖర్, పాండు, మూర్తి, రఘు తదితరులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందిస్తున్న సేవలు అభినందనీయం




నిర్మల్ (లోకల్ గైడ్ ) : నిర్మల్ జిల్లాలోని సోన్ మండలం నకు సంబంధించిన భవిత కేంద్రం ను గురువారం జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి రాధిక సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక అవసరాలు గల పిల్లలు విభిన్న ప్రతిభావంతులని, వీరు దైవంతో సమానమని, వీరికి ప్రత్యేక శ్రద్ధ, సహకారం అవసరమని, ఆమె అన్నారు. అలాగే ఇటువంటి విభిన్న ప్రతిభావంతులకు భవిత కేంద్రంలో సేవలందించడం గొప్ప విషయమని, వీరి సేవలు అభినందనీయమని, ప్రశంశించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో ముచ్చటించారు. వారు వేసిన చిత్రాలు పరిశీలించారు. స్వయంగా చిత్రం వేసి, దానికి వారి చేత రంగులు వేయించారు.వారి గురించి, వారికి అందిస్తున్న సేవల గురించి పూర్తి వివరాలు అక్కడి రిసోర్సు ఉపాధ్యాయులను. అడిగి తెలుసుకున్నారు.వారికి నోట్ బుక్ పెన్సిల్ లను చిరుకానుకగా అందించారు. ఈ సందర్భంగా ఆమె, ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ప్రత్యేక చట్టాలు కూడా రూపొందించడం జరిగిందని, వీరి పట్ల అందరూ గౌరవ భావం కలిగి ఉండాలని, వారికి పూర్తి సహకారం, తోడ్పాటు ను అందించాలని తెలిపారు. వారి పట్ల జరిగే వివక్ష, విపరీత ధోరణులు మరియు సంఘటనలపై చట్టంలో సూచించిన విధంగా తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరిగుతుందని హెచ్చరించారు. కాబట్టి సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి విభిన్న ప్రతిభావంతుల పట్ల, మంచి అభిప్రాయం కలిగి, వారికి సహకారం అందించి, వారి ప్రగతికి తోడ్పాటును అందించాలన్నారు. వీరి గురించి, వీరి మానసిక స్థితి గురించి, వీరికి గల సమస్యలు, సౌకర్యాలు, అందించే సేవలు గూర్చి, వారికి గల చట్టాలు మరియు వారికి ఉన్నటువంటి సదుపాయాల గురించి వారి తల్లిదండ్రులకు మరియు వారి కుటుంబ సభ్యులకు పూర్తిఅవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా విభిన్న ప్రతిభావంతులైన అమ్మాయిలపై జరిగే చర్యల గురించి అస్సలు ఉపేక్షించడం జరగదని, చట్టం ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. సమాజం విభిన్న ప్రతిభావంతుల పట్ల సహకార ధోరణితో, గౌరవభావాన్ని కలిగి, వారి ఉపాధికి పూర్తి సహకారం అందించాలని తెలియజేశారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులతో సమావేశమై మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కూడా గుడ్ టచ్ మరియు బాడ్ టచ్ గురించి వివరించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విలీన విద్య సమన్వయకర్త శ్రీ యన్ ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్, రిసోర్సు ఉపాధ్యాయులు సంధ్యారాణి ప్రత్యేక ఉపాధ్యాయిడు రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంత్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# జిల్లాలో వికలాంగుల యూడిఐడి కార్డుల అర్హుల ఎంపిక ప్రక్రియను ప్రారంభానికి చర్యలు



నిర్మల్ (లోకల్ గైడ్ ) : జిల్లాలో ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల (యూడిఐడి కార్డుల) పంపిణీ కోసం అర్హుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం హైదరాబాదు నుంచి సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి సెక్రటరీ లోకేష్ కుమార్ తో కలిసి జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో యుడిఐడి కార్డులు, ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ బంకుల ఏర్పాటు, ప్రమాద బీమా మంజూరు, ఏకరూప దుస్తుల తయారీ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ, అన్ని జిల్లాల్లో ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులను జారీ చేసేందుకై అర్హుల గుర్తింపు ప్రక్రియను ప్రారంభించాలన్నారు. యుడిఐడి కార్డులను పొందేందుకై దివ్యాంగులకు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులను పంపిణీ చేసేందుకై, ఎస్ హెచ్ జి సభ్యులచే ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ బంకులు, విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాలు, మహిళా శక్తి బజార్ లు ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. మహిళా శక్తి బజార్లలో ఆయా జిల్లాలలో స్థానికంగా తయారయ్యే లభ్యమయ్యే వస్తువులను, మహిళా సంఘాలచే తయారు చేయబడిన వస్తువులను ఒక చోటికి చేర్చి విక్రయించాలన్నారు.

ప్రమాదవశాత్తు మరణించిన మహిళా సంఘాల సభ్యులకు సంబంధించిన భీమా డబ్బులను మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, యుడిఐడి కార్డుల మంజూరు కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నమోదు చేసుకున్న దివ్యాంగులకు సమాచారం అందించి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో యుడిఐడి కార్డుల నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. యూడిఐడి కార్డుల ప్రక్రియపై సందేహాలను తొలగించేందుకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామన్నారు. మహిళా శక్తి పెట్రోల్ బంకులు, విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాలు, ఏర్పాటు చేసేందుకై అనువైన స్థలాలను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ఇప్పటికే ఇందిరా మహిళా బజార్ ఏర్పాటుకు సంబంధించి స్థల గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని, ఇందిరా మహిళా బజార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సంవత్సరం నుంచి ఐకెపికి అదనపు వరి కొనుగోలు కేంద్రాలను కేటాయించడంతో పాటు సిబ్బందికి శిక్షణను అందించనున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇన్ ఛార్జ్ డిఆర్డిఓ శ్రీనివాస్, మెప్మా పీడీ సుభాష్, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రంగంపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం..

## ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య..



షాద్ నగర్ :(లోకల్ గైడ్ ) : ఫరూఖ్ నగర్ మండలం రంగంపల్లి గేట్ వద్ద వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులకు శీతల నీటి అందుబాటును కల్పించేందుకు బీజేపీ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు పిట్టల సురేష్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా అందె బాబయ్య మాట్లాడుతూ, వేసవి కాలంలో దాహార్తిని తీర్చే విధంగా ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం గొప్ప సామాజిక సేవా కార్యక్రమమని, ఇటువంటి ప్రజాహిత కార్యక్రమాలను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే, ప్రజాసేవలో బీజేపీ ఎప్పుడూ ముందు ఉంటుందని, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పార్టీ నిరంతరంగా కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ గుప్త, ప్యాట అశోక్, వంశీ కృష్ణ, ఎంకనోళ్ల వెంకటేష్, ప్రశాంత్ ముదిరాజ్, శ్రీనివాస్ చారి, శివకృష్ణ తదితరులు పాల్గొని తమ మద్దతును తెలిపారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన పిట్టల సురేష్ గారిని అందె బాబయ్య ప్రత్యేకంగా అభినందించి, సేవా దృక్పథంతో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పిట్టల పాపయ్య, జవాజి లక్ష్మయ్య, సారం అంజయ్య గౌడ్, బద్దుల శ్రీకాంత్, చౌలపల్లి రవీందర్ గౌడ్, దుర్గం రాఘవేందర్, గడ్డాల రమేష్, గుంటి శ్రీకాంత్, పిట్టల శివకుమార్, రంగంపల్లి బూత్ అధ్యక్షుడు జవాజి శివకుమార్, జవాజి వేణు, జె సురేష్, గుంటి సత్తయ్య, గడ్డల కృష్ణ, గుంటి లక్ష్మయ్య, చెక్కల బిక్షపతి, పిల్లి బాబు పోగుల, నర్సింలు, జెట్టి గారి ప్రశాంత్, అజయ్ కుమార్, జవాజి పాండయ్య, పురుగుల పవన్ కళ్యాణ్, పల్లెల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం ఇటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని, బీజేపీ నేతలు తమ సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ప్రజాసేవే ప్రథమ లక్ష్యంగా, పార్టీ కార్యకర్తలు ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తారని పేర్కొన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా చేపట్టేందుకు బీజేపీ కట్టుబడి ఉందని, ప్రజల మేలు కోసం నిరంతరం కృషి చేస్తుందని నేతలు స్పష్టం చేశారు..

# తొమ్మిదిరేకుల మాజీ ఎంపీటీసీ నాగిళ్ళ యాదయ్యకి మాతృ వియోగం..

## పరామర్శించిన బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్..



షాద్ నగర్ :(లోకల్ గైడ్ ) : షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామం మాజీ ఎంపీటీసీ నాగిళ్ళ యాదయ్య మాతృమూర్తి లక్ష్మమ్మ అనారోగ్యంతో ఈ రోజు మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ వారి స్వగృహానికి వెళ్ళి, పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశి, ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు..

# పదవ తరగతి లో 100 % ఉత్తీర్ణత సాధించాలి

## మండల ప్రత్యేక అధికారి %ఛ% జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు.మరియన్న.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ) : వసతి గృహాలలో మెనూ ప్రకారం తాజా, నాణ్యమైన ఆహారం తో అందించడం తో పాటు, పదవ తరగతి లో 100 % ఉత్తీర్ణత సాధించాలని మండల ప్రత్యేక అధికారి %ఛ% జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు.మరియన్న అన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశానుసారం గురువారం నెల్లికుదురు మండలంలో వున్న అన్ని వసతి గృహాలను తనిఖీ చేసి విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు.తాజా కూరగాయలు, మంచి ఆహార పదార్థాలు ఇవ్వాలని అన్నారు. వసతి గృహాలలో పెరటి తోటల కూరగాయల పెంపకం (కిచెన్ గార్డెనింగ్) చేపట్టాలని కోరారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, 100% ఉత్తీర్ణత సాధించే విధంగా సకల చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భన లో స్థానిక తహసీల్దార్ కె.రాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాలరాజు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టిసి కార్మికుల సేవలు ప్రశంసనీయం.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ఆర్టిసి సిబ్బందికి ఆర్థిక ప్లానింగ్ పై అవగాహన కార్యక్రమాలు

## బస్సు డిపోలో ఆర్టిసి సిబ్బందికి వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్




ఖమ్మం- (లోకల్ గైడ్ ) : ప్రజల జీవన వ్యవస్థ సజావుగా జరిగేందుకు కృషి చేస్తున్న ఆర్టీసీ కార్మికుల సేవలు ప్రశంసనీయమనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారు. గురువారం ఖమ్మం బస్సు డిపోలో ఆర్టిసి సిబ్బందికి జిల్లా కలెక్టర్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శరీరంలో రక్తం ఎంత ముఖ్యమో ప్రజలకు సేవలు అందించే ఆర్టిసి కూడా అంతే ముఖ్యమని, ప్రజలకు చాలా సేవలను ఆర్టిసి కార్మికులు అందిస్తున్నారని, వీరి కృషి ఫలితంగా నేడు విద్యార్దులకు విద్య, మహిళలకు ఉపాధి అవకాశాలు, ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందుతున్నాయని ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. డ్రైవర్లు, కండక్టర్లు చాలా కష్టపడి పని చేస్తున్నారని, ప్రస్తుత వేసవి కాలంలో వారికి ఉపయోగపడే విధంగా జిల్లా యంత్రాంగం తరుపున 650 బాటిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఆర్టిసి కార్మికుల పిల్లల చదువులు, డిపోలో ఇతర సౌకర్యాలు, ఇబ్బందులను తమ పరిధి మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. సమాజంలో మనం ఎంత బాగా పని చేసినా గుర్తింపు రాదని, మనం లేని సమయంలో లోటు బాగా తెలుస్తుందని, అటువంటి విభాగాల్లో ఆర్టిసి ఒకటని అన్నారు. ఆర్టీసీ కార్మికులకు ఉన్న సమస్యలను డిపో మేనేజర్ కు అందించాలని, జిల్లా పరిధిలో పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఆర్టిసి కార్మికులందరికీ ఫైనాన్షియల్ ప్లానింగ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ప్రత్యేకంగా పంపి శిక్షణా తరగతులు ఏర్పాటుకు సహకారం అందిస్తామని అన్నారు. మహిళా కండక్టర్లు, సిబ్బందికి మార్గ మధ్యంలో ఉన్న అవసరమున్న చోట పెట్రోల్ బంక్ లలో ప్రత్యేకంగా టాయిలెట్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్, మెకానికల్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ మల్లయ్య, డిపో మేనేజర్ దినేష్ కుమార్, డ్రైవర్లు, కండక్టర్, సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణాలు... గ్రామాల అభివృద్ధికి నిలయాలు..

## పిట్టల గడ్డ తండాలో ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం..

## ఆంజనేయ స్వామి విగ్రహ దాత ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి..



షాద్ నగర్ :(లోకల్ గైడ్ ) : దేవాలయ నిర్మాణాలు గ్రామాల అభివృద్ధికి నియాలు అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలోని కందివనం గ్రామం వద్దగల పిట్టల గడ్డ తండాలో తండా వాసులు నూతనంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణాన్ని చేపట్టారు. దేవాలయ నిర్మాణానికి సంబంధించి దేవాలయంలో ప్రతిష్టింప చేయడానికి కావలసిన విగ్రహానికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి విరాళం ఇచ్చారు. విగ్రహానికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి విరాళం ఇచ్చినందుకు తండావాసులు సంతోషం వ్యక్తం చేశారు. శాసనమండలిలో సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డికి బదులుగా మాజీ ఎంపిటిసి కట్న మాధవి రవీందర్, మొగిలిగిద్ద గ్రామ నాయకుడు గుట్ట రాజు తదితరులు పాల్గొని విగ్రహ విరాళాన్ని తండా వాసులకు అందించారు. ఈ కార్యక్రమంలో తండా వాసులతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు..

# వ్యాపార విస్తరణ దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలి.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ఖమ్మం నగరంలో విజయ డెయిరీ పార్లర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం (లోకల్ గైడ్ ) : వ్యాపార విస్తరణ దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం బుర్హాన్ పురం పాత డిఆర్డిఏ ఆఫీసు రోడ్డు ప్రక్కన ఏర్పాటు చేసిన విజయ డెయిరీ పార్లర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నూతనంగా విజయ డెయిరీ పార్లర్ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన పాల పదార్థాలు విక్రయిస్తూ మంచి లాభాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మధిరలో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని, విజయ డైరీతో సమన్వయం చేసుకుంటూ పాడి రైతులు నుంచి పాల సేకరణ చేసి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. డెయిరీ పార్లర్ నిర్వాహకులకు అవసరమైన శిక్షణ అందించేందుకు సహకారం అందిస్తామని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా వ్యాపార అభివృద్ధిలో భాగంగా మిల్క్ షేక్, ఫాలుదా, పండ్ల రసాలు వంటివి విక్రయించేందుకు గల అవకాశాలు పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పాలను ఉపయోగించి నాణ్యమైన లస్సీ తయారు చేసి అమ్మితే అధిక లాభాలు వస్తాయని, ఆ దిశగా ఆలోచనలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ డి.డి. మోహన్ మురళీ, డిస్ట్రిబ్యూటర్లు నరేష్, జగదీష్, విజయ డెయిరీ పార్లర్ నిర్వాహకులు మదార్, తదితరులు ఉన్నారు.


# ఎంపీ రవిచంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో బేటి



హైదరాబాద్ ప్రతినిధి (లోకల్ గైడ్ ) : దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన తెలంగాణలోని సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో బైపాస్ రోడ్డుకు సమీపాన ప్రతిపాదిత రైలుమార్గంలో భూములు కోల్పోతున్న రైతులకు సముచిత రీతిలో నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు.ఎంపీ రవిచంద్ర గురువారం మధ్యాహ్నం మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను పార్లమెంటులోని ఆయన ఛాంబర్ లో కలిశారు. శ్రీరాజరాజేశ్వర స్వామి కొలువైన వేములవాడ క్షేత్రం ప్రతినిత్యం వేలాదిమంది భక్తుల రాకపోకలతో దినదినాభివృద్ధి చెందు తుండడంతో పట్టణాభివృద్ధి సంస్థ కూడా ఏర్పాటైందని ఎంపీ రవిచంద్ర మంత్రి వైష్ణవ్ దృష్టికి తెచ్చారు.దైవ దర్శనం కోసం వచ్చే భక్తులు రోజురోజుకు పెరుగుతుండడం,పట్టణం విస్తరిస్తుండడం, మరింత అభివృద్ధి చెందుతున్నందున మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా కొత్తగా రైల్వే లైన్,స్టేషన్, బస్టాండుల నిర్మాణాలను ప్రతిపాదించడం జరిగిందన్నారు.ఇందుకుగానుఏటా మూడు పంటలు పండే విలువైన భూములను 10 ఏండ్ల కిందటే అధికారులు సేకరించారని రైల్వే మంత్రి వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర వివరించారు.అయితే, ఇప్పటిదాకా అక్కడ ఎటువంటి పనులు మొదలు కాలేదని,పంటలు వేయలేక,విక్రయవిక్రయాలు లేక 300 రైతు కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు పడుతుండడాన్ని ఎంపీ వద్దిరాజు మంత్రి వైష్ణవ్ దృష్టికి తెచ్చారు.భక్తుల వాహనాల పార్కింగ్ కోసం గుడికి సమీపాన ఉన్న చెరువు పక్క భూములను గతంలో ప్రభుత్వం సేకరించి ఎకరాకు 94లక్షల చొప్పున పరిహారంగా చెల్లిందని రైల్వే మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడను సందర్శించిన సందర్భంలో భూములు కోల్పోయిన వారికి గతంలో కంటే మూడు రెట్లు పెంచి నష్టపరిహారం అందిస్తామన్న హామీ కార్యరూపం దాల్చకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి వైష్ణవ్ కు చెప్పారు.ఈ భూముల ప్రస్తుత మార్కెట్ ధర ఎకరాకు 3 కోట్లు ఉందని,ఆ విధంగా నష్ట పరిహారం అందించి న్యాయం చేయాల్సిందిగా బాధిత రైతుల పక్షాన ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు.ఎంపీ రవిచంద్ర సమర్పించిన వినతిపత్రాన్ని మంత్రి వైష్ణవ్ సావధానంగా చదివి రైతులకు న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు.

# పెద్దేముల్ మెయిన్ చౌరస్తాలో హైమస్ లైట్లు ఏర్పాటు

## -అధికారులు స్పందించి హైమాస్ లైట్ల ఏర్పాటు.


లోకల్ గైడ్ తెలంగాణ
www.localguidenews.com
Page 6 - 15 Mar 2025

అంధకారంలో పెద్దేముల్ మండల కేంద్రం

-వీధి దీపాలు వెలగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు.

- తక్షణమే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్.

పెద్దేముల్ (లోకల్ గైడ్ తెలంగాణ ) : పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి చౌరాస్తా లో వీధి దీపాలు వెలగక గ్రామం మొత్తం చీకటిమయమైనది. దీంతో కాలినడకన చౌరాస్తా ఏరియాలో నడవాలంటే స్థానికులు జంకుతున్నారు. అంతేకాక వీధి దీపాలు లేక గ్రామం మొత్తం అటవీ ప్రాంతాన్ని తలపిస్తుందని గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తక్షణమే వీధి దీపాలు వెలిగేలా తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తుల డిమాండ్.




పెద్దేముల్: (లోకల్ గైడ్ ) : ఈనెల 15న లోకల్ గైడ్ తెలంగాణ దినపత్రికలో "అంధకారంలో పెద్దేముల్ మండల కేంద్రం"అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించి ప్రధాన చౌరస్తాలో లైట్లు ఏర్పాటు చేశారు. ఈ మేరకు లైట్లు ఏర్పాటు చేయడంతో.. గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఆత్మహత్య ప్రయత్నం నుంచి ప్రాణాలు కాపాడిన నల్లగొండ పోలీసులు



నల్లగొండ జిల్లా బ్యూరో .(లోకల్ గైడ్ ) : నల్గొండ టూ టౌన్ పరిధిలో రాత్రి సమయమున ఒక వివాహిత కుటుంబ సమస్యల వలన మనస్పర్థ చెంది రైలు పట్టాల మీద చనిపోవడానికి ఆత్మహత్య ప్రయత్నంకు సిద్ధమైంది. ఇది గమనించిన స్థానికులు టూ టౌన్ ఎర్ర సైదులు కు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి 100 కాల్ సిబ్బంది కానిస్టేబుళ్లు నాగరాజు, సతీష్ ను అక్కడికి పంపించినారు. సిబ్బంది వెంటనే అక్కడ చేరుకొని అప్రమత్తమై చాకచక్యంగా ఆమెను కాపాడి , పోలీస్ స్టేషన్ తీసుకొని రాగా ఆమెను సఖి సెంటర్లో ఉంచి మరుసటి రోజు ఉదయం టూ టౌన్ ఎస్ఐ ఎర్ర సైదులు ఆమెకు మరియు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేసి ఆమెను, కుటుంబ సభ్యులకు అప్పగించినారు...

# ప్రతీ ఒక్కరూ విధిగా పన్నులు చెల్లించాలి



పరిగి మండలం సొండే పూర్ తండా సెక్రెటరీ గిరిరెడ్డి అన్నారు.

పరిగి **(లోకల్ గైడ్ ) :** ప్రతీ ఒక్కరూ విధిగా పన్నులు చెల్లించి తండా అభివృద్ధికి సహకరించాలని పరిగి మండలం సొండే పూర్ తండా సెక్రెటరీ గిరి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించి తమ తమ ఇంటి పన్నును, దుకాణ సముదాయల పనులను చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు.

## ట్రాఫిక్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల కారణాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా ఎస్పీ

**హెూటల్, దాబాలో ఆకస్మిక తనిఖీ. 104 లీటర్ల మందు బాటిళ్లు సీజ్.**






నిర్మల్ **(లోకల్ గైడ్ ) :** ఇటీవల జిల్లాలో ట్రాఫిక్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల కారణాలపై జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ సందర్భంగా ఆమె పలుమార్లు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే రెండు రోజుల క్రితం ట్రాఫిక్ నియంత్రాణ సామాగ్రిని అన్ని పోలీస్ స్టేషన్లు కు సరఫరా చేశారు. జిల్లాలో రాత్రి వేళల్లో హెూటళ్లలో , డాబాల్లో మద్యం సేవించి వాహనాలు నడపటంతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రహించి,మంగళ వారం రోజు రాత్రి డాబా లాపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గురువారం రాజేష్ మీన ఐపిఎస్ నేతృత్వం లో నిర్మల్ రూరల్ మండల్ గ్రామం రాణాపూర్ లో రిలయన్స్ పెట్రోల్ బంకు దగ్గర గ్రామంలోని రోడ్డుపై గల హెూటల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదే చందు వద్ద రూపాయలు 73187 విలువగల 104 లీటర్ల మందు బాటిళ్లు సీజ్ చేసి కేసు చేశారు.

# తెలంగాణలో మరిన్ని క్రీడా పోటీలు

భావి ఛాంపియన్లను తీర్చిదిద్దడమే తెలంగాణ లక్ష్యం

జాతీయ కరాటే పోటీలను ప్రారంభించిన శివసేనారెడ్డి




హైదరాబాద్ ప్రతినిధి **(లోకల్ గైడ్ ) :** నేడు ముఖ్యమంత్రి హాజరు భావి ఛాంపియన్లను తీర్చిదిద్దే క్రమంలో తెలంగాణ ప్రభుత్వం వివిధ క్రీడా కార్యక్రమాలకు రూపకల్పన చేస్తోందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న 4వ కియో జాతీయ కరాటే చాంపియన్ షిప్ 2025 పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒలంపిక్స్ తో పాటు అనేక అంతర్జాతీయ పోటీలో చిన్న చిన్న దేశాలు పత కాలు సాధిస్తుంటే, 130 కోట్ల జనాభా కలిగిన భారతదేశం పత కాల పోటీలో వెనకబడిపోవడం బాధాకరమని అన్నారు. అంచలంచలుగా క్రీడాభివృద్ధి సాధిస్తూ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు సాధించే లక్ష్యంతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారు ఇస్తున్న ప్రోత్సాహంతో తెలంగాణ రాష్ట్రం మరిన్ని జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీలకు వేదిక కానుందని, ఆయన అన్నారు. తెలంగాణ గ్రామాల్లో కూడా అందుబాటులో ఉండే క్రీడా కరాటే అని, ఆత్మరక్షణకే కాక స్వీయ నియంత్రణకు కూడా కరాటే దోహదం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే ఇండియా ఆర్గనైజేషన్ అధ్యక్షులు భరత్ శర్మ, తెలంగాణ కరాటే అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కీర్తన్ తదితరులు పాల్గొన్నారు



నేడు ముఖ్యమంత్రి హాజరు (28-03-2025 శుక్రవారం )జరగబోయే పోటీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు అవుతున్నారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ%డ% తెలంగాణ కరాటే దూ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పలువురు శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు హాజరుకానున్నారు

## యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా: లారీ అసోసియేషన్

ఇసుక ట్రాక్టర్ను పట్టుకున్న పరిగి లారీ అసోసియేషన్ సభ్యులు



పరిగి **(లోకల్ గైడ్ ) :** పరిగి మండల కేంద్రంలోని గోవిందా పూర్ తండా గేటు సమీపంలో ఇసుక ట్రాక్టర్ పరిగి లారీ అసోసియేషన్ సభ్యులు పట్టుకున్నారు. ఇసుకను తాండూరు నుంచి దోమ మండలంలోని ఓ గ్రామానికి అక్రమంగా తరలిస్తున్నట్లు వారు తెలిపారు. మండలంలో అక్రమ ఇసుక తరలింపు యథేచ్ఛగా జరుగుతుందని చెప్పారు. పోలీసులకు సమాచారం అందించగా, వారు ట్రాక్టర్ పరిగి పోలీస్టేషన్ తరలించారు.

## మాలల సమస్యలను ప్రభుత్వానికి వివరిస్తా తాళ్ల పల్లి రవి



హైదరాబాద్, ప్రతినిధి,**(లోకల్ గైడ్ ) :** మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి ఆదేశానుసారం పట్టణములో ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని మన మాల పల్లెల్లో వివరించాల్సిందిగా రాష్ట్ర శాఖకు ఆదేశానుసారం ఇచ్చారు ఈ పిలుపుమేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకబ్ ప్రతాప్ ఈ కార్యక్రమాన్ని స్థానిక రామన్న గుట్టలో కాలనీలో ప్రారంభించారు ఈ సందర్భంగా వర్గీకరణకు వ్యతిరేకంగా చెప్తుంటే కొందరు మాకు తెలవదు అన్నా అంటున్నారు ఎస్సీలుగా కలిసుందాం మనల్ని ఏ బి సి గా విభజించారు ఉద్యోగాలు లోన్లు మనకు సంబంధించినటువంటి వాటిల్లో మనకు చాలా అన్యాయం జరుగుతుందని చట్టం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లి ఉపేందర్ జిల్లా ప్రచార కార్యదర్శిపాగా యోనా యోనా నగర అధ్యక్షుడు తలారి రాధాకృష్ణ నగర ప్రధాన కార్యదర్శి దోతుల వెంకన్న జిల్లా యువజన అధ్యక్షుడు పోతురాజు కమలాకర్ మర్పకట్ల వెంకటేశ్వర్లు రాయల శ్రీను శంకర్ మద్దెల ఉపేందర్ శివ తదితరులు పాల్గొన్నారుఅరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్.

పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.

స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి.

నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి.

సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి.





వరంగల్ జిల్లా ప్రతినిధి **(లోకల్ గైడ్ ) :** సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ఫ్ సీఈఓ డి. దివ్యదేవరాజన్ తో కలిసి సెర్ఫ్ కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణిలతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు సూచనలు చేశారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హెూటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశం లో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

**వచ్చే డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టు పనులన్ని పూర్తి.**

**రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**



ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్ **(లోకల్ గైడ్ ) :** గత పదేళ్ల నుంచి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంపింగ్ స్టేషన్ పేజ్ -3 ప్యాకేజ్ 3 లో భాగంగా ఏర్పాటుచేసిన నూతన మోటార్ల ద్వారా నీటి విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా దేవన్నపేట టోల్ గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్టేషన్ ఘన్ పూర్, వర్ధన్నపేట, పాలకుర్తి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి చేరుకోగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సాగునీటి పారుదల శాఖ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి దేవన్నపేట శివారులోని దేవాదుల పంపింగ్ స్టేషన్ కు మంత్రులు చేరుకొని సొరంగం తో పాటు మోటార్ యూనిట్లను మంత్రులు పరిశీలించారు. దేవాదుల నీటి పంపింగ్ ను స్విచ్ ఆన్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అక్కడే ఉన్న సాగునీటిపారుదల శాఖ అధికారులు, ఆస్ట్రియాకు చెందిన ఇంజనీర్ల బృందంతో మంత్రులు సమావేశమై నీటి పంపింగ్ సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ కు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్. నాగరాజు , యశస్విని రెడ్డిలతో చేరుకున్నారు. దేవాదుల పైపు ద్వారా రిజర్వాయర్ లోకి వస్తున్న నీటి ప్రవాహాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టును అన్ని రకాలుగా పూర్తి చేస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు మాట ఇస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించి అన్ని ఫేజ్ లు, అన్ని లింకులు, అన్ని మోటార్లు, అన్ని పంపులను పూర్తి చేస్తామన్నారు. ఒక పంపును ఆన్ చేసి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగలుగుతున్నామని అన్నారు. మరో రెండు పంపులను 15 రోజుల్లోగా ఆన్ చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా రాజవరంలోని పంపింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు. గత పదేళ్లుగా పెండింగ్లో ఉన్న దేవాదుల, ఉమ్మడి నల్గొండలోని ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే విధంగా సాగునీటి ప్రణాళిక రూపకల్పనతో తమ ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. దేవాదుల ప్రాజెక్టు మోటార్ పంపులు ద్వారా నీటి విడుదల కార్యక్రమానికి రావడం జరిగిందన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గడచిన 15 నెలలలో రైతుల పట్ల ఇందిరమ్మ ప్రభుత్వం ప్రేమ, అభిమానం ఎలా ఉందో ప్రత్యక్షంగా అనేక సందర్భాలలో మీరు గమనిస్తున్నారు అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇచ్చిన ప్రతి హామీని ఇందిరమ్మ ప్రభుత్వం శ్రద్ధతో నెరవేరుస్తుందన్నారు. ఆనాడు దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. దేవాదుల మూడో దశకు సంబంధించి ప్రారంభించాలనుకున్నా మని, కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఆలస్యం అయిందన్నారు. కొన్ని అనివార్య కారణాల వలన కొంత ఆలస్యమైనప్పటికీ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ శాఖ అధికారులతో పనులను పూర్తి చేయించే విధంగా టెక్నికల్ ఇబ్బందులు వచ్చిన వాటన్నింటినీ అధిగమించి ఈరోజు విజయవంతంగా నీటి పంపింగ్ను చేసినట్లు పేర్కొన్నారు. సుమారు 600 క్యూసెక్కుల నీటిని విడుదలవుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాలను ఇందిరమ్మ ప్రభుత్వం మరింత సస్యశ్యామలం చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలూ, ముఖ్యంగా రైతుల పక్షపాతి అయిన ఇందిరమ్మ ప్రభుత్వంలో రాబోయే రోజుల్లో మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల మూడో పేజ్ పంప్ హౌస్ మోటార్ల ద్వారా రబీ సీజన్లో పంటలను కాపాడాలనే ఉద్దేశంతో కాంట్రాక్టర్లు, ఇంజనీర్లను సాగునీటిపారుదల శాఖ మంత్రి ఆదేశించి పనులన్నీ పూర్తి చేయగా మోటార్ ను ఆన్ చేయడం జరిగిందన్నారు. రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక చొరవ తీసుకున్న సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఉమ్మడి జిల్లా ప్రజలు, రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సాగునీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.

**బిజెపి జిల్లా సర్పంచుల సంఘం మాజీ ఉపాధ్యక్షులు కమ్మరి. భూపాల్ చారి**



జిల్లేడు చౌదరి గూడెం. **(లోకల్ గైడ్ ) :** రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులతో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ఆపలేరని బిజెపి పార్టీ జిల్లా సర్పంచుల సంఘం మాజీ ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల్ చారి అన్నారు. గురువారం పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ ధర్నా కు వెళుతున్న సందర్భంగా భూపాలచారిని మండల పోలీసులు స్వగృహంలో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులుగా పదవిలో కొనసాగుతూ గ్రామాలను అభివృద్ధి చేయటంలో ప్రధాన పాత్ర పోషించామని సొంత డబ్బులతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు.తమకు రావాల్సిన డబ్బుల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు వెళ్తున్న మమ్ములను గృహనిర్బంధం చేయడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మమ్ములను అరెస్టు చేయడం ఎంత మాత్రం సరైన విధానం కాదన్నారు. రానున్న రోజుల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## రాజీవ్ యువవికాసం దరఖాస్తు గడువును పొడిగించాలి.

ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గిరి



జెల్లేడు చౌదరి గూడెం. **(లోకల్ గైడ్ ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువును పొడిగించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లేడు చౌదరిగూడెం మండల అధ్యక్షుడు గిరి గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడంలో భాగంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువు ఏప్రిల్ 5 తేదీ వరకు మాత్రమే ఉండడంతో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల దరఖాస్తు చేయుటలో అవసరం ఏర్పడుతున్నాయి. కావున ధ్రువీకరణ పత్రాలను సంబంధిత మండల తాసిల్దార్ కార్యాలయం ద్వారా తీసుకోవడంలో నిరుద్యోగ యువకులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు తేదీని పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## వివాహిత మహిళ అదృశ్యం..

**ఆచూకీ లభిస్తే ఈ క్రింది నెంబర్లకు సంప్రదించండి..8639189301,9908337990..**



నందిగామ:**(లోకల్ గైడ్ ) :** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని మొదల్ల గూడెం గ్రామానికి చెందిన పడకల వినోద (38) , కుమార్తె వెన్నల రెండు సంవత్సరాల పాపతో ఈనెల 24న ఉదయం 5 గంటల సమయంలో తన ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటనపై వినోద అన్నా రామాంజనేయులు నందిగామ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కుటుంబ తగాదాల కారణంగానే ఆమె ఇంటి నుంచి వెళ్లిపోయిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. వినోద గురించి ఏమైనా సమాచారం లభిస్తే కుటుంబ సభ్యులను లేదా నందిగామ పోలీస్ స్టేషన్ను వెంటనే సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 8639189301, 9908337990 సంప్రదించాలని కోరారు..

## కొత్తూరు ఆరో వార్డులో విద్యుత్ సమస్యలకు పరిష్కారం

కౌన్సిలర్ హేమా దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మరమ్మత్తులు



కొత్తూరు. **(లోకల్ గైడ్ ) :** కొత్తూరు మున్సిపాలిటీలోని ఆరో వార్డులో విద్యుత్ సమస్యలకు పరిష్కారం లభించింది. తీగలు ఒకదానిపై మరొకటి వెళ్లడంతో గాలివానకు షార్ట్ సర్క్యూట్ తో వీధిలైట్లు, కాలనీలోని ఎలక్ట్రానిక్ పరికరాలు పాడవుతున్నాయి. కాలనీవాసుల ఫిర్యాదు మేరకు కౌన్సిలర్ హేమా దేవేంద్ర ముదిరాజ్ లైన్లను మార్పించారు. మున్సిపాలిటీ నుంచి సంప్రదించి వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. ఇందుకు సంబంధించిన సామాగ్రిని సొంత నిధులు వెచ్చించినట్లు ఆయన తెలిపారు. కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, వెంకటేష్, మున్సిపల్ ఎలక్ట్రిషన్లు రాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ నాగిళ్ళ యాదయ్యకి మాతృ వియోగం

పరామర్శించిన తాజా మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్



**(లోకల్ గైడ్ ) :** కేశంపేట మండల పరిధిని తొమ్మిదిరేకుల గ్రామం మాజీ ఎంపీటీసీ నాగిళ్ళ యాదయ్య మాతృమూర్తి లక్ష్మమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ వారి స్వగృహానికి వెళ్ళి, పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశి, ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు





మిడ్జిల్ **(లోకల్ గైడ్ ) :** మిడ్జిల్ మండల కేంద్రం లోని మజీద్ లో గురువారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు కార్యక్రమానికి ముఖ్య అతితులుగా తహసీల్దార్ రాజు పాల్గొన్నారు ఈసందర్భంగా మజీద్ లో ప్రత్యేక ప్రార్థన లు నిర్వహించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ గౌస్ జహీర్ సంపత్ కుమార్ ఎడ్ల శంకర్ బాల్ రెడ్డి నరేందర్ రెడ్డి నిరంజన్ అజాం పసుల శివ గోదా కృష్ణ వెంకటేష్ హకిమ్ పాషా అశోక్ కోట్ల పర్వతాలు ఆంజనేయులు లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## ఫోటోగ్రాఫర్ కు ఆర్థిక సహాయం



మిడ్జిల్ **(లోకల్ గైడ్ ) :** మిడ్జిల్ మండలకేంద్రం లో ఫోటో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్ కుటుంబానికి గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల ఫోటో అసోసియేట్ సభ్యులు ఫోటోగ్రాఫర్ సురేష్ ను పరామర్శించారు. మెరుగైన ఆరోగ్యం కోసం కుటుంబ అవసరాల నిమిత్తం రూ. 10 వెల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు పాప కంటి మహేష్, ప్రధాన కార్యదర్శి బాలు , బి శ్రీను వాసు, పరుశురాం, కృష్ణ గౌడ్,మాసుమ్ బాబా,పి.సురేష్ నాగరాజ్, ప్రవీణ్, మహేష్, శ్రీశైలం, సందీప్ తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యమే మహాభాగ్యం చింత ఆరోగ్యం పులకింత



వికారాబాద్**(లోకల్ గైడ్ ) :** చింత చిగురు కనిపిస్తే అస్సలు వదలద్దు. ఆహారంలో తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి.,కూర వండుకుని తిన్నా.. పచ్చిగా తిన్నా.. ఎలాగైనా సరే తినేయండి.,చింత చిగురులో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ,దీంతో ఇది సహజ సిద్ధమైన లాక్సేటివ్‌గా పని చేస్తుంది., ఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటంతో చింతచిగురు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. , చిగురును ఉడికించిన నీటిని పుక్కిలిస్తే గొంతునొప్పి, మంట, వాపు తగ్గుతాయి. , యాంటీ ఇన్‌ఫ్లేమటరీ గుణాలు చింత చిగురులో ఉండటమే ఇందుకు కారణం.,కడుపులో నులి పురుగుల సమస్యతో బాధపడుతున్న చిన్నారులకు చింత చిగురుతో చేసిన వంటలు తినిపిస్తే ఫలితం ఉంటుంది., జీర్ణాశయ సంబంధ సమస్యలను తొలిగించడంలో చింత చిగురు బాగా ఉపయోగపడుతుంది. చిగురులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీరంలో రోగ నిరోధక వ్యవస్థను పటిష్ఠపరుస్తాయి.తరచూ చింత చిగురును తింటే ఎముకలు ధృడత్వాన్ని సంతరించుకుంటాయి. థైరాయిడ్‌తో బాధపడేవారు చింత చిగురును తమ ఆహారంలో తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. గుండె జబ్బులను చింత చిగురు దరిచేరనీయదు. శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తి అవసరమైన పోషకాలను అందించడమే గాక, రక్తాన్ని శుద్ధి చేస్తుంది.

## ఢిల్లీలో జనగామ వాసి బానోత గణేష్ కు ఘనసన్మానం




జనగామ జిల్లా **(లోకల్ గైడ్ ) :** జనగామ ప్రముఖ ధూమ్ దాం కళాకారుడు, కవి, గాయకుడు బానోత్ గణేష్ కు ఢిల్లీలో ఘన సన్మానం జరిగింది.ఇండియన్ కరెన్సీ నోట్ల మీద డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని డిమాండ్ చేస్తూ జేరిపోతుల పరశురాం ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బుధవారం రోజున తెలంగాణ నుంచి వచ్చిన సుమారు 100 మంది కళాకారులతో ధూంధాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా పలువురు తెలుగు రాష్ట్ర ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని స్థాపించిన మేధావి అంబేద్కర్ అని తెలిపారు. ఆనాడు పరాయి పాలనలో ఉన్న మన దేశంలో అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక పరిస్థితులని సరిదిద్ది, దేశంలో నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టిన బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీ నోట్ల మీద తప్పకుండా ముద్రించాలని అన్నారు. అనంతరం ధూమ్ దాం లో పాల్గొన్న కళాకారులకు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీలు ఈటెల రాజేందర్, ఆర్. కృష్ణయ్య, బీద మస్తాన్ రావు, వకుళాభరణం కృష్ణమోహన్ రావు, అప్పలనాయుడు, ప్రసిద్ధ ధూంధాం కళాకారులు ఏపూరి సోమన్న, వొల్లాల వాణి, చెరుకు మల్లిక, ముక్కెర సంపత్, రామంచ భరత్, రేలారే గంగ తదితర 100 మంది కళాకారులు పాల్గొన్నారు.

# ఎండాకాలం జాగ్రత్తలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా?

### ఉష్ణోగ్రత పెరిగే కొద్దీ ఆరోగ్య సంరక్షణ ఎలా చేయాలి?



**(లోకల్ గైడ్ ) :** ప్రతి సంవత్సరం ఎండాకాలం రాగానే అత్యధిక ఉష్ణోగ్రతలు పెరుగుతాయి, ముఖ్యంగా వృద్ధులు,చిన్నపిల్లలు ఎండా, వేడినికి తట్టుకోలేక ఇబ్బందులు పడతారు. ముఖ్యంగా పేద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా వడదెబ్బ,నీరసం, డీహైడ్రేషన్ లాంటి సమస్యల గురి అవుతారు.ప్రతిరోజు జీవనోపాధి కోసం వ్యవసాయ, కూలీ పనులు చేయడం వల్ల శారీరకంగా అలసిపోతారు. సమయానికి తగిన ఆహారము,నీరు తీసుకోకపోవడం వల్ల కూడా అనారోగ్యానికి గురి అవుతారు.ప్రతి సంవత్సరం ముఖ్యంగా ఏప్రిల్ నెల నుండి జూన్ మాసం వరకు అత్యధిక ఎండలు ఉంటాయి.ఇకనైనా ప్రతి ఒక్కరూ ఎండాకాలం ఎక్కువగా నీరు తాగాలి మంచి ఆహారం తీసుకోవాలి. ఎండాకాలంలో శరీరంలోని నీటి శాతం తగ్గిపోతుంది. డీహైడ్రేషన్ గురి అవుతారు. ఈ సమస్యను నివారించేందుకు ప్రతి ఒక్కరు రోజుకు కనీసం 3-4 లీటర్ల నీరు తాగాలి.కొబ్బరి నీరు,నిమ్మరసం,మజ్జిగ,జ్యూస్‌లు వంటి తేలికపాటి ద్రవాలు తీసుకోవాలి. పోషక పదార్థాలు ఉండే ఆహారం మాత్రమే తినాలి

ఆహారం ద్వారా కూడా శరీరానికి తగినంత పోషకాలు అందించుకోవచ్చు

తాజా పండ్లు ద్రాక్ష, నారింజ ఎక్కువగా తినాలి.

ఆకుకూరలు,కీరా,టమాటా వంటి తేలికపాటి ఆహారం తీసుకోవాలి.వేడి నుండి రక్షించుకోవాలి ఎండ వేడిమిని తగ్గించుకునేందుకు ఉదయం 11 %ూవీ% నుంచి మధ్యాహ్నం 3 %ూవీ% వరకు సాధ్యమైనంత వరకు ఇంట్లోనే ఉండడం మంచిది. తప్పని పరిస్థితుల్లో బయటకు వెళ్ళేటప్పుడు కూలింగ్ గ్లాసెస్,టోపీ లేదా గొడుగు ఉపయోగించాలి. హైట్ లో బయట తరచూ నీరు తాగాలి.సరైన దుస్తులు ధరించాలి గాలి ఆడేలా ఉండే దుస్తులు ధరించడం మంచిది. ముదురు రంగుల బదులుగా తెల్లటి లేదా లైట్ కలర్ డ్రస్సులు ధరించాలి.చర్మాన్ని మరియు కళ్లను సంరక్షించుకోవాలి ఎండలో ఎక్కువ సమయం ఉంటే చర్మంపై



ప్రభావం పడుతుంది, దానిని నివారించేందుకు సన్‌స్క్రీన్ లేదా అంతకంటే ఎక్కువ వాడాలి.గ్లాసెస్ మరియు టోపీ ధరించడం వల్ల కళ్లను కిరణాల నుండి రక్షించుకోవచ్చు.అతిగా చెమట పట్టడం లేదా పూర్తిగా ఆగిపోవడం తలనొప్పి,నీరసం అధికంగా దాహం,బిపి తగ్గడం ఈ లక్షణాలు ఉంటే వెంటనే చల్లని నీరు తాగాలి,నీడలో విశ్రాంతి తీసుకోవాలి. తీవ్రస్థాయిలో ఉంటే వైద్యసహాయం తీసుకోవాలి. ఎండాకాలంలో ఈ జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండొచ్చు. శరీరానికి తగినంత నీరు,సరైన ఆహారం, తేలికైనా దుస్తులు వాడాలి. ఎండ నుంచి రక్షణ తీసుకోవడం చాలా ముఖ్యం.మరింత ఆరోగ్యంగా,ఉల్లాసంగా ఉండడం కోసం సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా రైతులు సాధ్యమైనంతవరకు వ్యవసాయ పనులు ఉదయం సమయంలోనే పూర్తి చేసుకుని మధ్యాహ్నం వరకు మాత్రమే తిరిగి ఇంటికి చేరుకోవాలి. ఎండాకాలంలో కూల్ డ్రింక్స్ తాగకూడదు.నిమ్మకాయ రసము తాగితే చాలా మంచిది. ప్రతి ఒక్కరూ ఎండాకాలంలో జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకున్న వాళ్ళుఅవుతారు. ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఎండాకాలం రాగానే ఉష్ణోగ్రతలు పెరుగుతాయి, వడదెబ్బ, నీరసం, డీహైడ్రేషన్ లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఈ సమస్యల నుండి రక్షణ పొందేందుకు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలి. శరీరానికి తగినన్ని ద్రవాలు అందించాలి ఎండాకాలంలో శరీరంలోని నీటి శాతం తగ్గిపోతుంది. డీహైడ్రేషన్ సమస్యను నివారించేందుకు రోజుకు కనీసం 3-4 లీటర్ల నీరు తాగాలి.కొబ్బరి నీరు, నిమ్మరసం, మజ్జిగ, జ్యూస్‌లు వంటి తేలికపాటి ద్రవాలు తీసుకోవాలి.క్యాఫేన్ మరియు సోడా పానీయాలు తగ్గించాలి, ఇవి నీరు కోల్పోవడానికి కారణమవుతాయి. సరైన ఆహారం తీసుకోవాలి ఆహారం ద్వారా కూడా శరీరానికి తగినంత పోషకాలు అందించుకోవచ్చు ఆకుకూరలు, కీరా, టమాటా వంటి తేలికపాటి ఆహారం తీసుకోవాలి.

వేడి నుండి రక్షించుకోవాలి

ఉదయం 11 %ూవీ% నుంచి మధ్యాహ్నం 3 %ూవీ% వరకు దృష్టి గమనించి ఇంట్లోనే ఉండడం మంచిది. బయటకు వెళ్ళేటప్పుడు కూలింగ్ గ్లాసెస్, టోపీ లేదా గొడుగు ఉపయోగించాలి. ఎండలోబయట పనిచేయాల్సిన పరిస్థితి ఉంటే నెమ్మదిగా పనిచేయాలి, తరచూ నీరు తాగాలి.సరైన దుస్తులు ధరించాలి గాలి ఆడేలా ఉండే సుత్తి దుస్తులు ధరించడం మంచిది. ముదురు రంగుల బదులుగా తెల్లటి లేదా లైట్ కలర్ డ్రస్సులు ధరించాలి. చర్మాన్ని మరియు కళ్లను సంరక్షించుకోవాలి ఎండలో ఎక్కువ సమయం ఉంటే చర్మంపై ప్రభావం పడుతుంది.ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి అతిగా చెమట పట్టడం లేదా పూర్తిగా ఆగిపోవడం తలనొప్పి, తలనిరుపిద, నీరసం అధికంగా దాహం, బిపి తగ్గడం.ఈ లక్షణాలు ఉంటే వెంటనే చల్లని నీరు తాగాలి, నీడలో విశ్రాంతి తీసుకోవాలి. తీవ్రస్థాయిలో ఉంటే వైద్యసహాయం తీసుకోవాలి. ఎండాకాలంలో ఈ జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండొచ్చు. శరీరానికి తగినంత నీరు, సరైన ఆహారం,సరైన దుస్తులు మరియు ఎండ నుంచి రక్షణ తీసుకోవడం చాలా ముఖ్యం. మరింత ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండేవిధంగా ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలి.

**అందరూ బాగుండాలి అందులో నేను కూడా బాగుండాలని కోరుకుందాం.**

వ్యాసకర్త వి.జానకి రాములు గౌడ్ జడ్చర్ల.

## బీసీ హక్కుల కోసం బీసీ సేన ఐక్యంగా ముందుకు..

షాద్ నగర్‌లో బీసీ సేన సమావేశం..



షాద్ నగర్ :**(లోకల్ గైడ్ ) :** షాద్ నగర్ బీసీ సేన కార్యాలయంలో, బీసీ సేన నియోజకవర్గ సమావేశం బీసీ సేన నియోజకవర్గ అధ్యక్షుడు చంద్ర శేఖర్ అప్ప గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ గారు ముఖ్య అతిథిగా హాజరై, బీసీ వర్గాల సామాజిక, రాజకీయ అభ్యున్నతిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ, బీసీ హక్కుల పరిరక్షణ, ప్రగతికి బీసీ సేన అన్ని స్థాయిల్లో కృషి చేస్తోందని, ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి అందరూ ఒకే తాటిపై రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్,కోశాధికారి చందూలాల్,పరుఖ్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్, యువత ఉపాధ్యక్షులు శివ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి రవి మల్కాపూర్,బీసీ టౌన్ యూత్ పద్మ వెంకటేష్,అసెంబ్లీ మహిళా అధ్యక్షులు వరలక్ష్మి,టౌన్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి ప్రధాన కార్యదర్శి సౌజన్య,ప్రచారక్ కార్యదర్శి మమత,ఉపాధ్యక్షులు విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు భవిష్యత్తులో బీసీ హక్కుల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించేందుకు ఈ సమావేశంలో చర్చించబడింది..

## సమాజంలో అందరూ సోదరభావంతో మెలగాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

పీర్లగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ మోబిన్ ఘోరీ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.



షాద్ నగర్ :**(లోకల్ గైడ్ ) :** ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని, సమాజంలో అందరూ సోదర భావంతో మెలగాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం పీర్లగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ మోబిన్ ఘోరీ ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోదషంగా ఉందన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. రంజాన్ మాస విశిష్టతను మాజీ ఎమ్మెల్యే గారు కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ముస్లిం సోదర సోదరి మనులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ జిల్లా ప్రతినిధి. **(లోకల్ గైడ్ ) :** విద్యార్థి దశనుండే. ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులకు బోధించారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని శ్రీ రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్ లో ఏర్పాటుచేసిన నిడమనూరు తెల ంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు . ముందుగా జిల్లా కలెక్టర్ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థుల తెలివితేటలను పరీక్షించారు. గణితం, సైన్స్, సోషల్ ,హిందీ ,ఇంగ్లీష్ సబ్జెక్టులపై వివిధ రకాల ప్రశ్నలను అడిగారు .సరైన సమాధానాలు చెప్పిన పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఆయా తరగతి గదులలో విద్యార్థినిలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎండాకాలంలో విద్యార్థులు అనారోగ్యం పాలు కాకుండా సులభంగా జీర్ణం అయ్యే ఆహారాన్ని తీసుకోవాలని, ఎట్టి పరిస్థితులలో జంక్ ఫుడ్ తినవద్దని చెప్పారు.పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ తక్కిన పరీక్షలను బాగా రాయాలని చెబుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని బోధించారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయండి

**అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయపరమైన స్కిల్ మాట్రిక్స్ అమలుపరచండి**

**యాజమాన్యం రాజు లాంటిది తలుచుకుంటే కార్మికుల భవిష్యత్తును మెరుగుపరుస్తుంది**

**కంపెనీ అభివృద్ధిలో కాంట్రాక్టు కార్మికుల పాత్ర కీలకమైనది వారి కష్టానికి తగ్గ ఫలితాన్ని వారికి అందించాలి**

**కార్మికుల శ్రమను యాజమాన్యం గుర్తిస్తే దానికి తగిన ప్రతిఫలాన్ని కాంట్రాక్ట్ కార్మికులు చూపిస్తారు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం**(లోకల్ గైడ్ ) :** సారపాక గ్రామం లోగల ఐటీసీ పి ఎస్ పి డి పరిశ్రమలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు సింగమనేని ప్రసాద్, గౌరవ సలహాదారు తన్నీరు వెంకటేశ్వర్లు, కాంట్రాక్టు కార్మికుల ప్రధాన కార్యదర్శి షేక్ జహూర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నవీన్, ల ఆధ్వర్యంలో ఐటిసి హెచ్ ఆర్ మేనేజర్ చాంద్ పాషా కి మెమోరాండం అందజేయడం జరిగినది. ఇటీవల కాలంలో స్కిల్ మ్యాట్రిక్స్ అమలుపరిచారు. స్కిల్ మాట్రిక్ అమల్లో అనేక అవకతవకలు జరిగాయని చాలామంది అర్హులైన వారికి స్కిల్ మాట్రిక్స్ అందని ద్రాక్ష ల మారిందని సింగమనేని ప్రసాద్ వాపోయారు. యాజమాన్యం రాజు లాంటిది అలాంటి యాజమాన్యం తలుచుకుంటే అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయగలరని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో అమలైన స్కిల్ మాట్రిక్స్ లో అర్హులైన చాలామంది కార్మికుల పేర్లు లేకపోవడంతో వారి శ్రమకి తగిన ఫలితం అందట్లేదని కన్నీరు మున్నీరు అవుతున్నారు అని ఆయన వాపోయారు. ప్రొడక్షన్ వృద్ధి చేయడంలో కాంట్రాక్టు కార్మికులు అధిక శాతంలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన యాజమాన్యానికి మరొకసారి గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి స్కిల్ మాట్రిక్ అమలు చేస్తే వారు ఆనందంతో రెట్టింపు ఉత్సాహంగా పనిచేస్తూ కంపెనీ ప్రొడక్షన్ పెంచుతూ మరింత ఆదాయాన్ని చేకూర్చే విధంగా అడుగులు వేస్తారని ఆయన తెలియజేశారు. కార్మికుల శ్రేయస్సు కోసం ఏఐటిసి ముందుంటుందని వారి మంచి కోసం ఏం చేయడానికి అయినా వెనుకాడ పోమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కమ్యూనిస్టు పార్టీ కార్మికుల కష్టం నుండి పుట్టినదని వారి శ్రమను యాజమాన్యం గుర్తించాలి లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు సింగమనేని ప్రసాద్, గౌరవ సలహాదారు తన్నేరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కోటమర్తి శ్రీనివాస్, స్వామి గౌడ్, ఎండి సాజిద్ కాంట్రాక్టు కార్మికుల ప్రధాన కార్యదర్శి షేక్ జహూర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నవీన్, జాయింట్ సెక్రటరీలు అనిల్ శర్మ, ఉపేందర్, గౌతమ్, నాగరాజు, తోకల నరేష్ కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు స్వచ్ఛందంగా వచ్చిన కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## సురేంద్రగాడ్లింగ్, జ్యోతిజగతప్‌ల బెయిల్ పిటిషన్‌లు వాయిదా




**(లోకల్ గైడ్):** న్యూఢిల్లీ : ఎల్గార్ పరిషత్ కేసులో అరెస్టయిన న్యాయవాది సురేంద్ర గాడ్లింగ్, సామాజిక కార్యకర్త జ్యోతి జగ్‌తప్‌ల బెయిల్ పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. సామాజిక కార్యకర్త మహేష్ రౌత్‌కు మంజూరు చేసిన బెయిల్‌ను సవాలు చేస్తూ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ రాజేష్ బిందాల్‌లతో కూడిన ధర్మాసనం గురువారం వాయిదా వేసింది. మహేష్ రౌత్‌కు బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే ఆయన బెయిల్‌ను సవాలు చేస్తూ ఎన్ఐఏ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఆ ఉత్తర్వులపై స్టే విధించింది. మావోయిస్టులకు సాయం అందించారని, పరారీలో ఉన్న వారితో పాటు సహ నిందులతో ఈ కేసుకు కుట్ర పన్నారని న్యాయవాది సురేంద్ర గాడ్లింగ్‌పై ఎన్ఐఏ ఆరోపించింది. యుఏపిఏ చట్టంలోని పలు సెక్షన్లు, ఐపిసి కింద ఆయనపై కేసు నమోదైంది. ఎల్గార్ పరిషత్-మావోయిస్ట్ సంబంధాల కేసులో కూడా సురేష్ గాడ్లింగ్ ప్రమేయం ఉందని ఆరోపించింది. 2017 డిసెంబర్ 31న పూణెలో నిర్వహించిన ఎల్గార్ పరిషత్‌లో రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన కబీర్ కళా మంచ్ (కెకెఎం) గ్రూపులో జ్యోతి జగతప్ చురుకైన సభ్యురాలిగా ఉన్నారని హైకోర్టు ఆరోపించింది. 2022 ఫిబ్రవరిలో ఆమెకు బెయిల్ నిరాకరించడాన్ని సవాలు చేస్తూ జ్యోతి జగతప్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది.

## వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ఎం.కె స్టాలిన్



**(లోకల్ గైడ్):** చెన్నై : కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది స్టాలిన్ అన్నారు. నేడు ఆయన ఈ బిల్లుపై అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులు, సంస్కృతి సంప్రదాయాలకు వ్యతిరేకంగా పథకాలను ప్రవేశపెడుతోంది. భారతదేశంలో వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు ఉన్నాయి. కానీ వారు రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశంతోనే వీటన్నింటినీ చేస్తున్నారు. ఇటీవల కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా ఉంది. ఈ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమం గురించి గానీ, హక్కుల గురించి గానీ ఎప్పుడూ ఆలోచించలేదు. కాబట్టి కేంద్రం తెచ్చిన ఈ బిల్లుకి వ్యతిరేకంగా మేము తీర్మానం చేయాల్సిన స్థితిలో ఉన్నాము' అని ఆయన అన్నారు. వక్ఫ్‌బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు భాగం కావడం.. వక్ఫ్ ఆస్తుల్ని ఆక్రమించుకోవడానికి ఒక మార్గం. దీనికే ముస్లింలు భయపడుతున్నారు. ఇది మత స్వేచ్ఛకు విరుద్ధం. ముస్లిం మనోభావాలను దెబ్బతీస్తోంది. వీటిపై కేంద్ర ప్రభుత్వం పట్టించుకోదు. ఈ బిల్లు జెపిసిలోని డిఎంకె సభ్యులు ఎ.రాజా, ఎం.ఎం అబ్దుల్లా దీనికి వ్యతిరేకంగా మాట్లాడారు. డిఎంకెతో సహా అనేక పార్టీలు దీనిని వ్యతిరేకించాయి. వక్ఫ్ బిల్లును పార్లమెంటులో ఎప్పుడైనా ప్రవేశపెట్టవచ్చు. ప్రతిపక్షంగా ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఈ సవరణ భవిష్యత్తులో వక్ఫ్‌బోర్డును అణిచివేస్తుంది. అందుకే వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నేను తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్టాలిన్ తెలిపారు.

## అమెరికా ఆటో టారిఫ్‌లు మా దేశంపై ప్రత్యక్ష దాడి



టొరంటో : అమెరికా ఆటోలపై విధించిన టారిఫ్‌లపై కెనడా ధ్వజమెత్తింది. ఈ టారిఫ్‌లు తమ దేశంపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. "అమెరికా టారిఫ్‌లు మా దేశంపై ప్రత్యక్ష దాడి, మా కార్మికులను రక్షించుకుంటాం, మా కంపెనీలను రక్షించుకుంటాం, మా దేశాన్ని రక్షించుకుంటాం" అని ప్రధాని మార్క్ కార్నీ పేర్కొన్నారు. అయితే ప్రతీకార చర్యలకు ముందు ట్రంప్ ఉత్తర్వులను పరిశీలించాల్సివుందని అన్నారు. ఇది అన్యాయమని దుయ్యబట్టారు. మందస్తుగా 1.4 బిలియన్ డాలర్ల 'వ్యూహాత్మక ప్రతిస్పందన నిధి'ని ప్రకటించారు. ఈ నిధి ట్రంప్ విధించే సుంకాల వలన ప్రభావితమైన కెనడా ఆటో ఉద్యోగాలను కాపాడుతుందని అన్నారు. ఆటోలు కెనడా రెండవ అతిపెద్ద ఎగుమతిగా ఉన్నాయని, ఈ పరిశ్రమలతో 1,25,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తుండగా, సుమారు 5,00,000 మందికి సంబంధిత పరిశ్రమలలో పరోక్షంగా ఉపాధి కలుగుతోందని అన్నారు. కెనడా ప్రభుత్వం ఆటో కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు. అమెరికా సంబంధాలపై ప్రత్యేక కేబినెట్ గురువారం సమావేశం కానుంది. ఈ కమిటీకి అధ్యక్షత వహించేందుకు ఎన్నికల ప్రచారాన్ని వీడి తాను ఒట్టావాకు వెళ్లనున్నానని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ఆటో దిగుమతులపై 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇవి శాశ్వతమని అన్నారు. ట్రంప్ గతంలోనూ మెక్సికో , కెనడాల నుండి దిగుమతులపై అమెరికా వాహన తయారీదారులకు కొత్త సుంకాలపై ఒక నెల మినహాయింపు ఇచ్చిన సంగతి తెలిసిందే. రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యయుద్ధానికి తెరతీశారు. పొరుగు దేశాలపై కొత్త సుంకాలు విధిస్తూ అనిశ్చితిని పెంచుతూనే ఉన్నారు.

## కేరళలో పాఠశాల ప్రవేశ వయస్సు మార్పు!



**(లోకల్ గైడ్):** తిరువనంతపురం: కేరళలో పాఠశాల ప్రవేశ వయస్సు ఆరేళ్లుగా మార్చవచ్చని మంత్రి వి. శివన్‌కుట్టి అన్నారు. అధికారిక విద్య కోసం ప్రస్తుతం రాష్ట్రంలో పాఠశాల ప్రవేశ వయస్సు ఐదు సంవత్సరాలుగా ఉంది. దీనిని 2026-27 విద్యా సంవత్సరం నుండి ఆరు సంవత్సరాలకు పెంచవచ్చని మంత్రి తెలిపారు. ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలు అధికారిక విద్యను అభ్యసించేందుకు సిద్ధంగా ఉంటారని శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయని ఆయన తెలిపారు. అందుకే విద్యాపరంగా అభివృద్ధి చెందిన అన్ని దేశాలు అధికారిక విద్యలో ప్రవేశ వయస్సును ఆరు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. కానీ కేరళ సమాజం ఐదు సంవత్సరాల వయస్సులో పిల్లలను మొదటి తరగతిలో చేర్చుకుంటోందని, అయితే ఆరేళ్ల వయస్సులోనే పెద్ద సంఖ్యలో పిల్లలు పాఠశాలలో చేరుతున్నారని తెలిపారు. ప్రస్తుతం 50 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలు ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పాఠశాలకు హాజరవుతున్నారని, దీనిని ప్రోత్సహించాలని మంత్రి శివన్‌కుట్టి అన్నారు.

# ఎన్నాళ్లీ ఆగడాలు!



**(లోకల్ గైడ్):** సందేహం లేదు... న్యాయస్థానాలతో ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఆటలాడుతున్నారు. పరిధులు గుర్తెరిగి విధినిర్వహణ చేయాలని పదిరోజులనాడు చెప్పినా తమ వెనకటి గుణం మానుకోవటానికి ససేమిరా అంటున్నారు. అందుకే ఏపీ హైకోర్టు మంగళవారం మరోసారి చీవాట్లు పెట్టవలసి వచ్చింది. హైకోర్టు ధర్మాసనం ముందు ప్రస్తావనకొచ్చిన ప్రేమ్‌కుమార్ కేసు విచిత్రమైనది. మాదిగ మహాసేన వ్యవస్థాపక అధ్యక్షుడైన ప్రేమ్‌కుమార్ రహదారుల బాగుకు నిధుల కోసం ఊరూరా టోల్‌గేట్లు పెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటనపై వ్యంగ్యంగా, ప్రతీకాత్మకంగా ఒక చిన్న రూపకాన్ని సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. దానిపై ప్రజల్లో మంచి స్పందన వచ్చింది. తాము కట్టే పన్నుల్లో రోడ్ సెస్ వంటివి ఉండగా ఇలా ప్రత్యేకించి మళ్లీ వసూలు చేయడమేమిటన్న చర్చ మొదలైంది. అందుకే సర్కారువారికి కంటగింపైంది. ఆయన్ను ముప్పుతిప్పలు పెట్టడమే ధ్యేయంగా తప్పుడు కేసు సృష్టించారు. 'మనోభావాలు' దెబ్బతిన్నాయని ఒక వ్యక్తి ద్వారా ఫిర్యాదు చేయించి కర్నూలునుంచి గుంటూరుకు ఆగమేఘాలమీద వచ్చి అర్ధరాత్రి అరెస్టుకు పూనుకున్నారు. ఇంగితం మరిచి ఆయన భార్య, కుమార్తెలపై దౌర్జన్యం కూడా చేశారు. ఇదొక్కటే కాదు... నిరుడు డిసెంబర్‌నుంచి ఇలాంటి కేసులెన్నో ఉన్నత న్యాయస్థానం దృష్టికి వస్తూనేవున్నాయి. ఆ పిటిషన్లపై విచారించిన న్యాయమూర్తులు హెచ్చరిస్తూనే వున్నారు. కానీ పోలీసులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. బహుశా ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఏలినవారే చూసుకుంటారన్న ధైర్యమేమో! హైకోర్టుతో చీవాట్లు తిన్న మరునాడే శ్రీ సత్యసాయి జిల్లా రామగిరిలో పోలీసుల తీరు ఈ సందేహాన్నే కలిగిస్తోంది. ఎంపీపీ ఎన్నికల్లో విప్ జారీ చేయటానికి అధికారులను కలవడానికెళ్లిన వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులపై తెలుగుదేశం నేతలు దౌర్జన్యానికి దిగితే అడ్డుకోవాల్సిన పోలీసులు వైఎస్సార్ కాంగ్రెస్ నేతలపైనే తప్పుడు కేసు బనాయించి నిర్బంధంలోకి తీసుకున్నారు. నిద్రపోయేవారిని లేపవచ్చు... నిద్ర నటిస్తున్నవారిని తెలివిలోకి తీసుకురావటం సాధ్యమేనా? వీళ్లంతా కొత్తగా విధి నిర్వహణలో చేరినవారు కాదు. 'జీ హుజూర్' అంటే తప్ప జీతంరాళ్లు రాని వారు కాదు. ప్రజలు చెల్లిస్తున్న పన్నులద్వారా వచ్చే ఆదాయంతో నెలనెలా జీతభత్యాలు పొందు తున్నవారు. అంచెలం చెలుగా పదోన్నతులు పొందినవారు. కానీ పాలకులు మారేసరికి వీరిలో అపరిచితుడు బయటికొచ్చినట్టుంది. తప్పుడు వాగ్దానాలతో, ప్రత్యర్థులపై దుష్ప్రచారంతో, చడీ చప్పుడూ కాకుండా సాగించిన అక్రమాలతో అందలం ఎక్కిన పాలకులు ఎంతకాలం ఊరేగుతారు? వారిని నమ్ముకుని ఇష్టారాజ్యం చేయొచ్చనుకోవటం, తమకేమీ కాదనుకోవటం మంచిదికాదని అధికారులు గ్రహించాలి. ఈ పాలన కొడిగట్టి కొండెక్కాక తమ పరిస్థితేమిటన్న స్పృహ కలగాలి. అసలు దేశానికి రాజ్యాంగం ఉన్నదని, పౌరులకు దానిద్వారా హక్కులు సమకూరాయని, తమతో సహా అన్ని వ్యవస్థలూ వాటికి అనుగుణంగానే ప్రవర్తించాలని, ఉల్లంఘనలకు పాల్పడితే న్యాయ స్థానాలు చూస్తూ ఊరుకోవని తెలుసుకోవాలి. ఈ దేశంలో న్యాయస్థానాలు ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో సైతం నిర్భయంగా తీర్పులిచ్చిన ఉదంతాలున్నాయి. ఆ సంగతిని ప్రభుత్వమూ, పోలీసులూ కూడా తెలుసుకోవాలి. విధినిర్వహణ తీరుతెన్నులెలా వుండాలో తెలిపే మాన్యువల్ గురించి ధర్మాసనం పోలీసులకు గుర్తు చేయక తప్పలేదు. సాధారణ స్థాయి కానిస్టేబుల్ మొదలుకొని డీజీపీ వరకూ విధినిర్వహణ ఎలా వుండాలో, బాధ్యతలేమిటో తెలిపే మాన్యువల్ అది. ఎఫ్ఐఆర్‌ల నమోదు, దర్యాప్తు విధి విధా నాలూ, అధికారాల వినియోగంలో పాటించాల్సిన పద్ధతులు, పరిమితులు వగైరాలన్నీ అందులో నిర్దేశించివుంటాయి. పౌరులకుండే హక్కులేమిటో, విధినిర్వహణలో వాటిని పాటించాల్సిన అవసర మేమిటో మాన్యువల్ చెబుతుంది. హైకోర్టు భిన్న సందర్భాల్లో చేసిన వ్యాఖ్యలు గమనిస్తే ఈ మాన్యువల్‌ను పోలీసులు పట్టించుకోవటం మానేశారని అర్థమవుతుంది. కనీసం గుర్తు చేస్తున్నా దున్నపోతు మీద వానపడిన చందాన ప్రవర్తిస్తున్నారు. వర్రా రవీంద్రరెడ్డి, అవుతు శ్రీధర్‌రెడ్డి, పప్పుల వెంకటరమణారెడ్డి, బొసా రమణ వగైరాల అరెస్టుల విషయంలో పదే పదే చెబుతున్నా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారు. అందుకే పోలీసుల తీరు చూస్తే మాకు బీపీ పెరిగిపోతున్నదని ధర్మా సనం వ్యాఖ్యానించింది. అవసరాన్నిబట్టి కేసులు కాక, ఏదోవిధంగా కేసులు పెట్టాలి... ఎవరో ఒకర్ని అరెస్టు చేయాలని చూడటం సరికాదని హెచ్చరించింది. తమ ముందు దాఖలైన పత్రాలను పూర్తిగా పరిశీలించకుండానే మేజిస్ట్రేట్‌లు రిమాండ్ విధిస్తు న్నారని కూడా ఈ సందర్భంగా ధర్మాసనం అనటం గమనించదగ్గది. ప్రేమ్‌కుమార్ కేసు సంగతే తీసుకుంటే ఆయన అక్రమార్జనకు పూనుకున్నాడంటూ రూ. 300 స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో తెలిపారు. ఇంత హాస్యాస్పదంగా పెట్టే కేసుల్ని మేజిస్ట్రేట్‌లే తమ స్థాయిలో అడ్డు కోవచ్చు. అది లేకపోవటంవల్ల ఉన్నత న్యాయస్థానంలో కేసుల సంఖ్య పెరుగుతోంది. జిల్లా స్థాయిలో న్యాయవ్యవస్థ సక్రమంగా పనిచేయక పోవటంవల్ల బెయిల్ దరఖాస్తులు తమవద్దకు వెల్లువలా వచ్చిపడుతున్నాయని నిరుడు జూలైలో అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆందోళన వ్యక్తం చేశారు. గత సోమవారం కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ దరఖాస్తులపై కిందిస్థాయి కోర్టుల తీరును తప్పుబట్టింది. హైకోర్టు ధర్మాసనం తాజా వ్యాఖ్యల్ని తేలిగ్గా తీసుకుంటే చిక్కులు తప్పవని తెలుసుకోవాలి. నిబంధనలు గుర్తెరిగి మసులుకోవాలి.

# వికాస 'తిరస్కరణ'



**(లోకల్ గైడ్):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ పథకం పొందాలన్నా, దరఖాస్తు చేసుకోవాలన్నా ఆధార్‌కార్డు తప్పనిసరి. కార్డులో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు, కొత్తగా పొందడానికి, ఉన్నవారు ఫోన్ నెంబరును లింకు, పైగా తాజా ఫొటో చేర్చాలనే నిబంధనతో ఇంటిల్లిపాది 'మీసేవ', ఆధార్ అప్‌డేట్ కేంద్రాల చుట్టూ నిత్యం ప్రదక్షిణలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తూనే ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వకాలం నుంచి కొత్త రేషన్‌కార్డులు అందించకపోగా మార్పులకు కూడా నోచని దుస్థితి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డుల జారీకి హామీనిచ్చినా.. ప్రకటనలే తప్ప సరైన స్పష్టత లేదనే విమర్శలనేకం. ఈ నేపథ్యంలో ఆధార్ అప్‌డేట్ సమస్యలు, రేషన్‌కార్డుకోసం దరఖాస్తుదారుల తిప్పలు, వెరసి యువత అనేక సమస్యలు ఎదుర్కొంటున్నది. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం ద్వారా యాభై శాతం వరకు బ్యాంకుల ద్వారా రుణాలిప్పించి యూనిట్‌ను బట్టి రూ.40వేల నుంచి 80 వేల వరకు సబ్సిడీ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. ఈ పథకానికి మార్గదర్శ కాలు రాకపోయినా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ ఐదు గడువు. గతంలో ఆయా కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి డేటాను వెబ్‌సైట్ నుంచి తొలగించకపోవడంతో కొత్తగా దరఖాస్తులు ఎంట్రీ కావడం లేదు. దీంతో నిరుద్యోగ యువత ఇబ్బందుల ఇక్కట్లు అన్నీఇన్నీకావు. ఈ పథకానికి కూడా రేషన్ కార్డుతో ముడి పెట్టడంతో కార్డులు లేని వాళ్లు ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితి. దీంతో నిరుద్యోగుల కష్టాలు వర్ణణాతీతం. కొత్తగా పెండ్లయినవారు ప్రభుత్వ పథకాలు పొందడానికి ఉమ్మడి కుటుంబంలో ఉన్న రేషన్‌కార్డు నుంచి పేర్లు రద్దు చేసుకుని కొత్తకార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారికి కొత్తవి రాకపోగా, ఉన్న పాత రేషన్‌కార్డులో పేరు డిలీట్ కావడంతో తాజాగా ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం సైతం పొందలేకపోతున్నామని యువత ఆవే దన చెందుతున్నది. కొత్త రేషన్ కార్డులు జారీ చేసే విషయం ఎలా ఉన్నా.. కనీసం ఆ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసేం దుకు కూడా అవకాశం లేకపోవడంతో పేదలు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో దరఖాస్తు దారుల పరిస్థితి 'కొండ నాలుకకు మందేస్తే..ఉన్న నాలుక ఊడిందన్న' చందంగా మారింది. మరోవైపు కోటి ఆశలతో రాజీవ్ యువ వికాసం పథకానికి యువత చేసుకుంటున్న దరఖాస్తులు తిరస్కరణకు గురవుతూ నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు కుమ్మరిస్తున్నాయి. కుటుంబంలో ఒక్కరికే అవకాశం కల్పించడమేగాక, రేషన్‌కార్డు ఉంటేనే పథకానికి అర్హులని సర్కారు షరతులు విధించింది. గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకుని.. లబ్ధి పొందని వారికి ఈ సమస్య మెడకు గుదిబండలా మారింది. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి అవ కాశాలు పొందని వారు రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తులో ఆధార్ నంబర్‌ను నమోదు చేయగానే 'అల్రెడీ అప్లయిడ్' అని చూపుతోంది. వీరే కాకుండా.. వికలాంగులు ఆ శాఖ ద్వారా స్వయం ఉపాధి కోసం ఏడాది క్రితం దరఖాస్తు చేసుకున్నవారి పరిస్థితీ అంతే. అసలు వీరిలో లబ్ధిదారుల ఎంపికే జరగలేదు. కానీ, యువ వికాసం కింద దరఖాస్తు కోసం ప్రయత్నిస్తే అప్లరు చేసినట్టే సైట్‌లో కనిపిస్తోంది. ఈ పరిణామాలతో స్వయం ఉపాధి పొందాలనుకున్న నిరుద్యోగ యువత తీవ్ర నిరాశలో పడింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లు చాలా కాలం నుంచి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అందించే ప్రక్రియను నిలిపేశాయి. దీంతో ప్రస్తుతం రాజీవ్ యువ వికాసం పథకం ఒక ఆశాజ్యోతిగా ఉంది. దీనికితోడు ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ పథకానికి రూ.ఆరు వేల కోట్లు కేటాయించడంతో దాదాపు ఐదు లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించే అవకాశాలున్నాయి. అదే కనుక సక్రమంగా అమలు జరిగితే యువత నెత్తిన సర్కార్ పాలు పోసినట్టే. ఒకవైపు దరఖాస్తుకు గడువు చూస్తే ముంచుకొస్తుంది. మరోవైపు ఈ ఇబ్బందులు యువతను కలవర పెడుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సత్వరమే రేషన్ కార్డులను జారీ చేసి, దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించాలి. కనీసం గతంలో చేసిన దరఖాస్తులనైనా పరిగణనలోకి తీసుకోవాలి. అదే విధంగా గతంలో దరఖాస్తుదారులు నమోదు చేసిన వివరాలను అధికారులు తొలగించకపోవడం వల్లే తలెత్తుతున్న సమస్యలను సైతం పరిష్కరించాల్సిన అవసరం ఏంతైనా ఉంది. దీనిపై ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. లేదంటే అంతిమంగా నష్టపోయేది పేదపిల్లలే..ఉద్యోగాల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూసే అభాగ్యులే.

# తెలంగాణకు 555 టీఎంసీలు కేటాయించినా ఏపీకి నష్టం ఉండదు



**(లోకల్ గైడ్):** హైదరాబాద్: కృష్ణా జలాల్లో తెలంగాణకు 555 టీఎంసీలు కేటాయించినా, ఏపీకి నష్టమేమీ ఉండదని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ స్పష్టం చేశారు. ఏపీ బేసిన్ బయట ప్రాంతాలకు కృష్ణా జలాలను ఏ మేరకు మళ్లిస్తోందని ట్రిబ్యునల్ చైర్మన్ జస్టిస్ బ్రిజేష్‌కుమార్ ప్రశ్నించగా.. ఉమ్మడి రాష్ట్రంలో అంతర్గత ఏర్పాటు ద్వారా 512 టీఎంసీలను ఏపీ వినియోగించుకుంటోందని వైద్యనాథన్ వివరించారు. ఇందులో ఇతర బేసిన్‌లకు 323 టీఎంసీలను మళ్లిస్తోందని, కృష్ణా బేసిన్‌లో 189 టీఎంసీలను మాత్రమే వినియోగిస్తోందని తెలిపారు. ఢిల్లీలో జస్టిస్ బ్రిజేష్‌కుమార్ అధ్యక్షతన జస్టిస్ రామ్మోహన్‌రెడ్డి, జస్టిస్ ఎస్.తాళపత్ర సభ్యులుగా ఉన్న ట్రిబ్యునల్ ఎదుట బుధవారం మూడోరోజు తన వాదనలు కొనసాగించారు.

### ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం

ఏపీలో కృష్ణా డెల్టాకు డ్రెయిన్ల కింద 43.2 టీఎంసీలు, పోలవరం ప్రాజెక్టు నుంచి మళ్లించే 80 టీఎంసీల గోదావరి జలాలు అందుబాటులో ఉన్నాయని ట్రిబ్యునల్‌కు వైద్యనాథన్ వివరించారు. పోలవరం ప్రాజెక్టుకు దిగువన గోదావరిపై పట్టిసీమ ఎత్తిపోతలను ఏపీ నిర్మించిందని, 2015 నుంచి ఆ ఎత్తిపోతల ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలిస్తోందన్నారు.

పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా ఏడాదిలో 100 టీఎంసీలను కృష్ణా డెల్టాకు తరలిస్తున్నారని చెప్పారు. కృష్ణా బేసిన్‌లో 2023-24లో తీవ్రమైన నీటి కొరత ఉందని, ఆ ఏడాది శ్రీశైలం ప్రాజెక్టులోకి కేవలం 145 టీఎంసీల ప్రవాహం మాత్రమే వచ్చిందన్నారు. అయినాసరే కృష్ణా డెల్టా కింద దాదాపు 125 టీఎంసీలను ఏపీ వినియోగించుకుందని వివరించారు. ఇందులో పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా తరలించిన జలాలే 40 టీఎంసీలన్నారు. ఏపీలోని ప్రాజెక్టులకు అదనపు నీటి వనరులు అందుబాటులో ఉన్నాయని.. అక్కడ ఆదా చేసిన నీటిని తెలంగాణలో బేసిన్‌లోని ప్రాజెక్టులకు కేటాయించాలని కోరారు.

### ఎస్ఆర్‌బీసీ, ఎస్ఎల్‌బీసీ ఒకేసారి చేపట్టినా...

శ్రీశైలంఎడమ గట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ)ని నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలకు గ్రావిటీ ద్వారా 150 టీఎంసీలను అందించడానికి ప్రతిపాదించారన్నారు. కానీ.. ఈ పథకానికి నీటిని కేటాయించాలని కేడబ్ల్యూడీటీ-1 ఎదుట ఉమ్మడి రాష్ట్రం ఒత్తిడి చేయలేదని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతంలో ఇతర బేసిన్‌లలోని ప్రాజెక్టులకు నీటిని తరలించేందుకు ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. శ్రీశైలం కుడి గట్టు కాలువ(ఎస్ఆర్‌బీసీ), ఎస్ఎల్‌బీసీలను 1980లో ఒకేసారి చేపట్టారని.. ఎస్ఎల్‌బీసీకి మిగులు జలాలుగా కేటాయించగా, ఎస్ఆర్‌బీసీకి 75 శాతం లభ్యత కింద నికర జలాలను ఉమ్మడి రాష్ట్రం కేటాయించిదని ట్రిబ్యునల్‌కు వివరించారు. కేడబ్ల్యూటీటీ-2 ఎదుట ఎస్ఆర్‌బీసీకి నికర జలాలను కేటాయించాలని కోరకుండా.. బేసిన్ బయటకు నీటిని తరలించే తెలుగుగంగ ప్రాజెక్టుకు నీటిని కేటాయించాలని ఉమ్మడి రాష్ట్రం ట్రిబ్యునల్‌పై ఒత్తిడి తెచ్చిందని వివరించారు.

### ఏప్రిల్ 15కు వాయిదా

కృష్ణా జలాలను రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయడంపై బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ మూడు రోజుల విచారణ బుధవారం ముగిసింది. విచారణను ఏప్రిల్ 15-17కు ట్రిబ్యునల్ వాయిదా వేసింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున తుది వాదనలను వినగా, తదుపరి వాదనలను ఏప్రిల్ 15 నుంచి చేపట్టే విచారణలో వింటామని ట్రిబ్యునల్ పేర్కొంది.

# యోగి వ్యాఖ్యలు "రాజకీయాల్లో బ్లాక్ కామెడీ"




**(లోకల్ గైడ్):** చెన్నై : డీలిమిటేషన్, త్రిభాషా విధానంపై ఇటీవల యుపి సిఎం యోగి చేసిన వ్యాఖ్యలపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. యోగి వ్యాఖ్యలు "రాజకీయ బ్లాక్ కామెడీ" (తీవ్రమైన అంశాలను తేలికగా కొట్టిపారేసే హాస్యశైలి)గా అభివర్ణించారు. ద్విభాషా విధానం, న్యాయమైన డీలిమిటేషన్‌పై తమిళనాడు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తున్న స్వరం బిజెపిని కలవరానికి గురిచేసిందని గురువారం ఎక్స్‌లో పేర్కొన్నారు. భాషను రుద్దడాన్ని, జాతి దురభిమానాన్ని తమిళనాడు వ్యతిరేకిస్తోందని, ఏదైనా ప్రత్యేక భాషను కాదని, ఈ సమస్యను 'గౌరవం మరియు న్యాయం' కోసం జరిగే పోరాటంగా స్పష్టం చేశారు. "న్యాయమైన డీలిమిటేషన్, ద్విభాషా విధానంపై తమిళనాడు ధృడమైన స్వరం దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోంది. ఇది బిజెపిని కలవారిని గురిచేస్తోంది. బిజెపి నేతల ఇంటర్వ్యూలను చూడండి. గౌరవనీయులైన యోగి ఆదిత్యనాథ్ ద్వేషం గురించి మాకు ఉపన్యాసాలు ఇవ్వాలనుకుంటున్నారా? మమ్మల్ని వదదిలేయండి. ఇది వ్యంగ్యం కాదు. ఇది రాజకీయాల్లో బ్లాక్ కామెడీ. మేము ఏ భాషను వ్యతిరేకించము. బలవంతంగా రుద్దడాన్ని, దురభిమానాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఇది ఓట్ల కోసం హింసా రాజకీయాలు కావు. గౌరవం మరియు న్యాయం కోసం జరిగే యుద్ధం" అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# అమిత్ షాపై సభా హక్కుల నోటీసు తిరస్కరణ



న్యూఢిల్లీ,: కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ సమర్పించిన సభా హక్కుల ఉల్లంఘన నోటీసులను గురువారం రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ తిరస్కరించారు. ఆయన వ్యాఖ్యలను పరిశీలించాను. అందులో అతిక్రమణ ఏదీ కనిపించలేదని చెబుతూ నోటీసులను తిరస్కరించారు. విపత్తుల నిర్వహణ బిల్లు 2024పై రాజ్యసభలో మంగళవారం జరిగిన చర్చలో అమిత్‌షా మాట్లాడుతూ "కాంగ్రెస్ హయాంలో ప్రధానమంత్రి సహాయనిధి కేవలం ఒక కుటుంబం గుప్పిట్లో ఉండేదని, ప్రధానమంత్రి సహాయనిధిని ప్రభుత్వం ఏర్పాటు చేసినా అందులో కాంగ్రెస్ అధ్యక్షులు సభ్యులుగా ఉండేవారు" అని వ్యాఖ్యానించారు. అయితే ఈ వ్యాఖ్యలు పరోక్షంగా సోనియా గాంధీ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించేవిగా ఉన్నాయని, హోం మంత్రి సభ్యులను తప్పుదోవ పట్టించారని, ఇది సభా హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని పేర్కొంటూ జైరాం రమేశ్ ప్రివిలేజ్ నోటీసు రాజ్యసభ ఛైర్మన్‌కు అందించారు.

# ఇప్పుడు పుతిన్ వంతు.. త్వరలో భారత్‌కు



మాస్కో: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారతదేశ ఆహ్వానాన్ని మన్నించారు. త్వరలో ఆయన భారత్‌కు రానున్నారు. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ధృవీకరించారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలయ్యాక ఆయన భారత్‌కు వస్తుండడం ఇదే. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని బాధ్యతలు చేపట్టాక రష్యాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే పుతిన్‌ను ప్రధాని మోదీ భారత్‌కు ఆహ్వానించారు. అయితే ఆ ఆహ్వానంపై ఇప్పుడు క్రెమ్లిన్ వర్గాలు ఒక ప్రకటన చేశాయి. మోదీ మూడోసారి గెలిచాక మా దేశానికే మొదట వచ్చారు. ఇక ఇప్పుడు మా వంతు. అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి అని సెర్గీ ప్రకటించారు. అయితే ఆ పర్యటన ఎప్పుడు ఉంటుందనేదానిపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. భారత్-రష్యా మధ్య సంబంధాలు ఎంత బలంగా ఉంటాయన్నది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఉక్రెయిన్ యుద్ధం సైతం దీనిపై ఎలాంటి ప్రభావం చూపలేకపోయింది. పైగా రష్యా-ఉక్రెయిన్ మధ్య చర్చలు.. శాంతి ఒప్పందం ద్వారానే యుద్ధం ముగుస్తుందని భారత్ మొదటి నుంచి చెబుతూ వస్తోంది. పుతిన్ గతంలో చాలాసార్లు భారత పర్యటనకు వచ్చారు. 2000 సంవత్సరంలో అధ్యక్షుడి హోదాలో తొలిసారిగా ఆయన భారత భూభాగంలో అడుగుపెట్టారు. ఆ తర్వాత పలు సదస్సులు, ద్వైపాక్షి ఒప్పందాల కోసం 2004, 2010, 2012, 2014, 2018, 2021లో పర్యటించారు. ఇక భారత ప్రధాని హోదాలోనూ నరేంద్ర మోదీ నాలుగుసార్లు రష్యాకు వెళ్లారు. 2015లో బ్రిక్స్ సదస్సు కోసం తొలిసారి అక్కడికి వెళ్లిన ఆయన.. 2017, 2019, కాస్త గ్యాప్ తర్వాత 2024లో రష్యాలో పర్యటించారు.

# హౌతీ దాడుల 'సిగ్నల్' ముచ్చట్లు లీక్.. ట్రంప్ రియాక్షన్ ఇదే..



**(లోకల్ గైడ్):** వాషింగ్టన్: యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులపై దాడి వ్యూహాలను రహస్యంగా 'సిగ్నల్' యాప్ గ్రూప్‌చాట్‌లో చర్చిస్తూ పొరపాటున ఒక సీనియర్ పాత్రికేయుడిని ఆ గ్రూప్‌లో చేర్చుకున్న ఉదంతంలో అసలు ఆ గ్రూప్‌లో ఏం చర్చించారన్న వివరాలు బహిర్గతమయ్యాయి. సీనియర్ పాత్రికేయుడు జెఫ్రీ గోల్డ్‌బర్గ్ ఎడిటర్-ఇన్-చీఫ్‌గా ఉన్న 'ది అట్లాంటిక్' మేగజైన్ ఈ వివరాలను బుధవారం స్క్రీన్‌షాట్ల రూపంలో బయటపెట్టింది. ఈ గ్రూప్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, జాతీయ భద్రతా సలహాదారు మైఖేల్ వాల్జ్, విదేశాంగ మంత్రి రూబియో, ఆర్థిక మంత్రి స్కాట్, రక్షణమంత్రి పీట్ హెగ్సెత్, హోంల్యాండ్ సెక్యూరిటీ సలహాదారు స్టీఫెన్ మిల్లర్‌సహా 19 మంది సభ్యులుగా ఉన్నారు. మార్చి 15వ తేదీ మధ్యాహ్నం 12.15 గంటల నుంచి ఏ సమయంలో ఎక్కడెక్కడ ఏ రకం బాంబులు, యుద్ధవిమానాలు, డ్రోన్లతో దాడిచేసేది రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ చాటింగ్‌లో పేర్కొన్నారు. దాడులను ప్రశంసిస్తూ మిగతావాళ్లు అమెరికా జెండాలు, పిడికిలి గుర్తు, ఎమోజీలను పోస్ట్‌చేశారు.

## సభ ముందుకు నిఘా అధికారులు

లీకేజీ ఉదంతంపై ఉన్నతస్థాయి విచారణలో భాగంగా సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్, నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్, ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాశ్ పటేల్ తదితరులు బుధవారం పార్లమెంట్ దిగువ సభలో ఇంటెలిజెన్స్ కమిటీ ఎదుట హాజరై వివరణ ఇవ్వనున్నారు. దేశం ఎదుర్కొంటున్న ముప్పులపై వార్షిక సమీక్షలో భాగంగా వీళ్లంతా వివరణ ఇచ్చుకోనున్నారు. ఇప్పటికే వీళ్లంతా మంగళవారం ఎగువసభ సెనేట్ ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. లీకేజీపై కొందరు డెమొక్రటిక్ పార్టీ సెనేటర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. లీకేజీని అధ్యక్షుడు ట్రంప్ అతిచిన్న పొరపాటుగా అభివర్ణించారు. గతంలో డెమొక్రటిక్ నాయకురాలు హిల్లరీ క్లింటన్ విదేశాంగ మంత్రిగా ఉన్న కాలంలో సొంత ఈ%-%మెయిల్ వాడినందుకే అత్యంత సున్నిత సమాచారం తస్కరణకు గురయ్యే ప్రమాదముందని తీవ్ర వివాదం రేపిన రిపబ్లికన్లు ఇప్పుడు లీకేజీ ఘటన అత్యంత అప్రాధాన్యమైన అంశమని కొట్టిపారేయడం గమనార్హం.

# పాత పథకాలకు పాతరేనా?




**(లోకల్ గైడ్):** దశాబ్దాలుగా గూడు కట్టుకుపోయిన మూసభావన, వివక్షను తరిమివేస్తూ విలక్షణ ఆలోచనలతో మానవీయ కోణంలో ప్రవేశపెట్టిన కెసిఆర్ సంక్షేమ పథకాలు రద్దు దిశగా రేవంత్ సర్కారు ఆలోచన చేస్తున్నది. కెసిఆర్ పథకాలను రద్దు చేస్తం అని నేరుగా చెప్పే దమ్ము ధైర్యం లేక ఆ పథకాల ఊసెత్తే సాహసం చేయడం లేదు. అంతేకాదు కాంగ్రెస్ రెండోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ లోనూ కెసిఆర్ పథకాలకూ దమ్మిడి సొమ్ము కేటాయించకపోవడం వివక్ష, పక్షపాత ధోరణిని స్పష్టం చేస్తున్నది. 2025-26 వార్షిక బడ్జెట్‌లో రైతుబంధు పేరు మార్చి రైతుభరోసాకు అరకోరగా కేటాయిం చారే తప్ప కెసిఆర్ అమ్ముల పొదిలోని అస్త్రాలైన పథకాలను పేరెత్తే ధైర్యం చేయడం లేదు. అధికారంలోకి వచ్చిన తొలినాటి నుండే కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి ఆచరణలో అమలు చేస్తూ ప్రతీకారం, కక్షపూరిత వైఖరిని ప్రదర్శిసు_న్నట్టు తేటతెల్లమవుతున్నది. కెసిఆర్ ఏ పథకం ప్రవేశపెట్టినా దాని వెనుక ఓ నేపథ్యం, ఓ కారకం ఉంటుంది అంటే ప్రజల కష్టాల్లోంచి పుట్టిన పథకాలను పదేండ్ల పాటు తెలంగాణ ప్రజలకు అందించారు. నిత్యం మనుషుల్ని చదివి పుస్తకాలతో మాట్లాడిన ప్రతీ సందర్భంలో ఒక్కో పథకానికి పునాది వేశారు. కెసిఆర్ సర్కారు అమలు చేస్తున్న ప్రతి పథకానికీ ఓ బలమైన నేపథ్యం ఉంది. కెసిఆర్ జీవితానుభవాలతో అది ముడిపడి ఉంది. ఆయన అంతర్మథనంలోంచి పుట్టుకొచ్చి ఉంటుంది. ఏదో తండాలో పల్లెనిద్రకు వెళ్లినప్పుడు అనుకోని సంఘటనలో ఓ గిరిజనుడి ఇల్లు అగ్నిప్రమాదానికి బూడిదై కష్టార్జిత సొమ్మూ కాలిపోతే ఆ ఇల్లాలి ఏడుపులు కెసిఆర్‌ను ఉద్వేగానికి గురిచేశాయి. అప్పుడే, మనసులో 'కల్యాణ లక్ష్మి' కి బీజంపడింది. కాని తాము అధికారంలోకి వస్తే కెసిఆర్ కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామన్న రేవంత్ సర్కారు ఈసారి బడ్జెట్‌లో సున్నా కేటాయింపులు చేయడం విడ్డూరం. కెసిఆర్ దుబ్బాకలో చదువుకునే రోజుల్లో బీడీ కార్మికుల బతుకులు, వెతలను చూసి అధికారంలోకి వచ్చినంక పెన్షన్ స్కీమ్‌కు పునాది వేశారు. ఒంటరి మహిళలు, వృద్ధులు, నేత, గీత, బీడి కార్మికులతో పాటు దివ్యాంగులు పెన్షన్లు అన్నీ కలుపుకుని ఇవాళ పాత వాళ్లే 46 లక్షల మంది ఉన్నారు. వారందరికీ అధికారంలోకి వస్తే పెన్షన్లు పెంచుతామని బాసచేసి అందలమెక్కిన కాంగ్రెస్ మొండి చేయి చూపుతూ తన సహజ స్వరూపాన్ని ప్రదర్శిస్తున్నది. కెసిఆర్ నాయకుడిగా కంటే రైతుగానే సీనియర్. రైతు కుటుంబంలో పుట్టి పొలాల మధ్య పెరిగి సేద్యం చేశారు. తీవ్రమైన కూలీల కొరత, కమ్ముకొస్తున్న కరవు, కరెంట్ కోతలు, పెట్టుబడి సాయం లేక అన్నదాతల వెతలనుండి పుట్టిన పథకాలే 24 గంటలు ఉచిత విద్యుత్, రైతుబంధు సహా ఇతర పథకాలు. నిరుపేద మహిళలు గర్భం దాల్చిన తర్వాత కూడా కూలీ పనులు చేస్తుంటారు. అది తల్లి ఆరోగ్యానికి కానీ, శిశువు ఆరోగ్యానికి కానీ మంచిది కాదు. వారు కూలీకి వెళ్లే డబ్బులను భర్తీచేసేందుకు మానవీయ కోణంలో తీసుకొచ్చిందే కెసిఆర్ కిట్. అలాంటి పథకాల ఊసే లేదు. ప్రధానంగా తెలంగాణ ప్రజల కష్టాల్లోంచి పుట్టిన పథకాలకు ఈసారి పద్దులో దళితబంధు ప్రస్తావనే లేదు. కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టుల గురించి మాటే లేదు. ఒక్కో దళిత కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున సాయం అందించి, వారు తమకు నచ్చిన, నైపుణ్యం ఉన్న రంగంలో వ్యాపారులుగా ఎదిగేందుకు కెసిఆర్ సర్కారు తీసుకొచ్చిన దళితబంధు చేయూత అందించింది. కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల హామీల్లో భాగంగా దళిత బంధును రూ. 12 లక్షలకు పెంచి అమలు చేస్తామని ప్రకటించింది. గత బడ్జెట్‌లో గాని, ఈ బడ్జెట్‌లో గాని దళిత బంధుకు నిధులు కేటాయించలేదు. తప్పుల తడకతో బోగస్ సర్వేలు చేసి బిసిల కోసం కులగణన పూర్తి చేశామని చేతులు దులుపుకున్న ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో వారి అభ్యున్నతిపై చర్చించలేదు. ఉప్పల్ భగాయత్, కోకాపేటల్లో కోట్లలో విలువ చేసే భూములను గతంలో కెసిఆర్ కేటాయించి భవనాలకు నిధులు మంజూరీ చేస్తే రెండు బడ్జెట్లలో వాటి ఊసేలేదు. కులవృత్తులపై ఆధారపడి జీవించేవారికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం కెసిఆర్ అందించి 4.16 లక్షల మంది ఈ పథకానికి అర్హులని తేల్చారు. అయితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన రెండు బడ్జెట్‌లలో ఈ పథకాన్ని పక్కనపెట్టి నిధులు కేటాయించలేదు. బిసిల కోసం పూలే పేరుతో ఎస్సి, ఎస్‌టిల కోసం అంబేద్కర్ పేరుతో ఓవర్సీస్ స్కాలర్ షిప్‌లను బిఆర్‌ఎస్ సర్కారు అందించింది. దీనికి విదేశీ విద్యానిధి పథకం పేరిట కెసిఆర్ ప్రభుత్వం దీన్ని అమలు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క విద్యార్థికి పైసా ఇవ్వలేదు. మాంసం ఉత్పత్తిలో తెలంగాణ అగ్రగామిగా ఉండాలని గొర్రెల పంపిణీ పథకం అమల్లోకి తెచ్చిన కెసిఆర్ రెండు విడతల్లో కలిపి 4.2 లక్షల యూనిట్లు పంపిణీ చేశారు. బడ్జెట్‌లో గొర్రెల పథకానికి చోటే కల్పించలేదు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం 2018-19 వానా కాలం పంట సమయంలో రైతుబంధు పథకానికి శ్రీకారం చుట్టింది. తొలుత ఎకరానికి పంటకు రూ. 4000 చొప్పున రెండు పంటలకు కలిపి రూ. 8 వేల చొప్పున చెల్లించింది. 2018-19 వానా కాలంలో 50.25 లక్షల మంది రైతులకు 5236.29 కోట్లను అందజేసింది. ఆ తర్వాత పంటకు రూ. 5 వేలకు ప్రభుత్వం పెంచింది. అలా మొత్తంగా నిరుడు వానా కాలం వరకు రూ. 72,817.04 కోట్లను రైతులకు ఆర్థిక సాయాన్ని అందజేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు భరోసా పేరిట రూ. 15 వేలు ఇస్తామని ఆ పార్టీ నేతలు ప్రచారం చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 15 వేల సంగతి దేవుడెరుగు కెసిఆర్ సర్కారు ఇచ్చిన రూ. 10 వేలకు కూడా రైతులు నోచుకోవడం లేదు.

# నాలుగు చక్రాల బుల్డోజర్ న్యాయం



దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇప్పుడు బుల్డోజర్ న్యాయం నాలుగు చక్రాలపై విచ్చలవిడిగా నడుస్తోంది. దీనికి బ్రేకులు లేవు. న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాలు అందేలోగా ఈ బుల్డోజర్ అంతా నేలమట్టం చేసి ఎంచక్కా వెళ్లిపోతుంది. దీని చక్రాల కింద శిథిలమైన నివాసాల పునాదులు ఎందరినో నిరాశ్రయులను చేస్తున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే ఇలాంటి దారుణ సంఘటనలు జరగడం విశేషం. మహారాష్ట్రలో గత వారం రోజుల్లో కొన్ని వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణలు నిందితుల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేయడానికి దారితీశాయి. కోర్టునుంచి స్టే వచ్చేలోగా కొన్ని గంటల్లోనే ఇళ్లు నేలమట్టం కావడం చర్చనీయాంశం అవుతోంది. కమలనాథుల ఏలుబడిలో కోర్టు ఉత్తర్వులకు కూడా విలువ లేకుండా పోయిందా? అన్న ప్రశ్న తలెత్తక మానదు. మహారాష్ట్రలోని శంభాజీనగర్‌లో 18వ శతాబ్దానికి చెందిన మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఒక వర్గనుంచి డిమాండ్లు ఎక్కువ కావడం, దానిని మరోవర్గం వ్యతిరేకించడం, ఈలోగా మతపరమైన వస్తువులు దహనం చేసినట్టు కొంతమంది సామాజిక మాధ్యమాల ద్వారా వదంతులు వ్యాప్తి చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మైనారిటీ డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు ఫరీమ్ ఖాన్, మరో నిందితుడు యూసఫ్ షేక్ ఈ వదంతులు వ్యాప్తి చేశారని పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అంతేకాదు వారి నిర్మాణాలను కూల్చివేయడానికి సిద్ధమయ్యారు. దీంతో వీరు ముంబై హైకోర్టును ఆశ్రయించగా కోర్టునుంచి స్టే ఉత్తర్వులు వచ్చేలోపుగానే ఫరీమ్ ఖాన్ ఇళ్ల నిర్మాణాలన్నీ బుల్డోజర్‌తో కూల్చివేశారు. మరో నిందితుడు యూసఫ్ షేక్ ఇళ్లనిర్మాణం మాత్రం కోర్టు ఆదేశాలతో కూల్చకుండా అధికారులు ఆపేశారు. దీనిపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇళ్ల యజమానులను విచారించకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడాన్ని తప్పుపట్టింది. కూల్చివేతలు చట్టవిరుద్ధంగా జరిగినట్టు నిరూపణ అయితే జరిగిన నష్టపరిహారం అధికారులు చెల్లించవలసి వస్తుందని హెచ్చరించింది. ఇదే విధంగా మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండేను ద్రోహి అని ప్రముఖ స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా వ్యాఖ్యానించడంతో ఆయన ప్రదర్శన ఇచ్చిన హాబిటాబ్ క్లబ్ నిర్మాణాన్ని బృహన్ ముంబై కార్పొరేషన్ కూల్చివేసింది. దీన్ని బట్టి పాలకవర్గాలను తీవ్రంగా వ్యతిరేకించే వారి ఇళ్లు బుల్డోజర్లతో నేలమట్టం కాకతప్పదు అన్న ఒక హెచ్చరిక ప్రజలకు అందుతోంది. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వం లోని ప్రభుత్వం మొదలు పెట్టిన ఈ బుల్డోజర్ న్యాయం ఉత్తరప్రదేశ్‌ను దాటి మధ్యప్రదేశ్‌లోకి తరువాత మహారాష్ట్ర వంటి కమలనాథుల పాలిత రాష్ట్రాల్లోకి కార్చిచ్చులా వ్యాపిస్తోంది. అక్రమ నిర్మాణాలు కావచ్చు లేదా నిందితులు నేరస్థులు కావచ్చు.. అన్నిటికీ బుల్డోజర్ తీర్పు చెప్పడం మన ప్రజాస్వామ్య దేశం లో ఎంతవరకు న్యాయం? 2022లో సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోకుండా ఢిల్లీ జహంగీర్‌పురిలో ఉత్తర ఢిల్లీ నగరపాలక సంస్థ బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం సంచలనం కలిగించింది. ముస్లింలపై విద్వేషకాండే ఈ కూల్చివేతలకు కారణం. లౌజిహాద్, హిజాబ్ వ్యతిరేకత వంటి కుట్రలు, కుయుక్తుల తర్వాత అల్లర్లలో పాల్గొన్నారన్న సాకు చూపించి ముస్లింల నివాసాలను నేలమట్టం చేసేశారు. మధ్యప్రదేశ్‌లో కూడా ఇలాంటి సంఘటనలు దారుణంగా జరిగాయి. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే దాని వెనుక ఉన్న కారణాలేమిటో, ఎవరి ప్రమేయం ఉందో లోతుగా దర్యాప్తు చేసి నిజాల నిగ్గుతేల్చడం, ఆ తరువాత న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులను శిరసావహించడం పాలకవర్గాల ప్రథమ కర్తవ్యం. కానీ ఎలాంటి విచారణ లేకుండా కేవలం మతోన్మాదంతో ఆటవిక న్యాయం అనుసరించడం నాగరికుల లక్షణం కాదు. దేశంలో మత సామరస్యాన్ని కాపాడాలనీ, విద్వేషాలను రగిలించకూడదనీ, లౌకికవాదం ముఖ్యమని రాజ్యాంగం చెబుతోంది. కానీ కొంతమంది పాలకులకు ఇది తలకెక్కడం లేదు. తమను ఎవరు విమర్శించినా, పాలనలోని లోపాలను ఎత్తిచూపినా తట్టుకోలేకపోతున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు తన లోపాలను ఎత్తిచూపే ఆర్‌కె లక్ష్మణ్ కార్టూన్ ఏదైనా ఒకరోజు రాకపోతే ఫోన్ చేసి అడిగేవారట. ఆ కార్టూన్ ద్వారా తమ పాలనలోని లోపాలను సరిదిద్దుకునే వారట. లోపాలను అంగీకరించడం, హాస్యాన్ని, ఆనందంగా ఆస్వాదించడం, వ్యంగ్య వ్యాఖ్యల్లోని భావాలను అర్థం చేసుకోవడం తదితర ఉదాత్త లక్షణాల నాయకులు ఇప్పుడు కనిపిస్తారా? స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా హాస్య ప్రదర్శనలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను గద్దార్ (ద్రోహి) అని వ్యాఖ్యానించడం ఇప్పుడు పెద్ద రాద్ధాంతంగా తయారైంది.దఆ సెటైర్ అర్థమైంది కానీ దేనికైనా పరిమితి ఉండాలని షిండే వ్యాఖ్యానించారు. ఇది షిండే వ్యాఖ్య వరకు పరిమితం కాలేదు. ఆయన కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు. దీన్ని బట్టి మనకు అర్థమైనదేంటంటే పాలకుల ఒంటిమీద ఈగ కూడా వాలకూడదు. అలా జరిగితే విధ్వంసం తప్పదు. పైగా ఈ విధ్వంసాన్ని సమర్థించే నాయకులే ఎక్కువగా ఉండడం మరీ చోద్యం. బిజెపి ఎంపి, బాలీవుడ్ నటి కంగనా రనౌత్ కునాల్ కామ్రా వేదికను కూల్చడం సరైన చర్యే అని కితాబు ఇచ్చారు. కేవలం రెండు నిమిషాల ఫేమ్ కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయాలా అని విమర్శించారు. గతంలో కంగనా రనౌత్ మూవీ మాఫియా కంటే పోలీస్‌లంటేనే భయంగా ఉందని వ్యాఖ్యానించడం, దానికి ఆమె కార్యాలయంలోని కొంతభాగం కూల్చివేతకు గురికావడం తెలిసిందే. చట్టపరంగా దోషులను శిక్షించాలనే నీతికి నిలువెత్తు సమాధికట్టి బుల్డోజర్ల న్యాయం ఏలుబడి సాగిస్తుంటే ఎవరు ఆపగలరు? దీనికి పరిష్కారం చూపేది ప్రజలే !

# వ్యంగ్యాన్నీ సహించరా..!



**(లోకల్ గైడ్):** స్టాండప్ కమేడియన్ కునాల్ కమ్రా లక్ష్యంగా మహారాష్ట్రలోని పాలక పక్షం, దాని అనుచర గణాలు చెలరేగిపోతున్న తీరు దారుణం. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై కునాల్ కమ్రా చేసిన వ్యంగ్య వ్యాఖ్యను ఏ మాత్రం సహించలేని అధికారంలో ఉన్న ఎన్‌డిఎ కూటమి హింసాత్మక చర్యలకు దిగింది. ఆయన ప్రదర్శన చేసిన హేబిటేట్ స్టూడియోపై పాలక కూటమి గూండాలు ఒకవైపు దాడి చేయగా, మరోవైపు మున్సిపల్ అధికారులు స్టూడియోలోని పలు భాగాలను కూల్చివేశారు. కమ్రాను అడ్డగించడం, బెదిరించడంతో పాటు ఆయనపై అనేక కేసులను పోలీసులు నమోదు చేశారు. విమర్శను సహించలేని కూటమి ప్రభుత్వం ఒక వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని చేపట్టిన ఈ బరితెగింపు చర్యలు నిస్సందేహంగా కక్ష సాధింపు మాత్రమే గాక, భావ ప్రకటనా స్వేచ్ఛను కాలరాయడమే! ప్రజాస్వామ్యంలో విమర్శకు ఎంతో ప్రాధాన్యత ఉందంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తనదైన శైలిలో సూక్తిముక్తావళి పఠించిన కొద్ది రోజుల్లోనే ఆయన నేతృత్వంలోని కూటమి పాలించే రాష్ట్రంలోనే ఈ సంఘటన చోటు చేసుకోవడం మాటలకు, చేతలకు పొంతన లేని తనానికి నిదర్శనం. బిజెపి, ఎన్‌డిఎ కూటమి పాలనలోని రాష్ట్రాల్లో ఒక దాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న ఈ తరహా పరిణామాలు అక్కడి ప్రభుత్వాలు మూకహింసనే చట్టంగా మార్చుకుంటూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్న తీరుకు తార్కాణాలు. పెద్దగా పేరులేని ఒక రాజకీయ నాయకుడి ఎదుగుదలను వివరిస్తూ సాగిన హిందీ సినిమా పాటను తన ప్రదర్శనలో అనుకరించిన కునాల్ గద్దార్ (ద్రోహి) అనే పదాన్ని ఉపయోగించారు. దీనిని ఏమాత్రం సహించలేని అక్కడి పాలకపక్షం, తన అధికారాన్ని ఉపయోగించడంతో పాటు, గూండాలను ఆయనపైకి ఉసిగొల్పుతోంది. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ శాసనసభ వేదికగా భావవ్యక్తీకరణ స్వేచ్ఛపై దాడి చేశారు. ఆయన సమక్షంలోనే శివసేన ఎంఎల్‌ఎ ముర్జి పటేల్ రెండు రోజుల్లో క్షమాపణ చెప్పకపోతే కునాల్ కమ్రాను వీధుల్లోకి తిరగనిచ్చేది లేదని హెచ్చరించారు. ఆ వెంటనే వరుస సంఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం. ముంబయి పోలీసులు కమ్రాపై భారతీయ న్యాయ సంహిత కింద ప్రజలకు హాని కలిగించడం, వారి మధ్య శత్రుత్వాన్ని రగిలించడం తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కమ్రా చేసిన వ్యాఖ్యకు ప్రజలకు హాని కలిగించడం ఏమిటో అర్థం కాదు. పరువు నష్టం సెక్షన్ల కింద కూడా ముంబయి పోలీసులు కేసు నమోదు చేయడం చర్చనీయాంశంగా మారింది. వ్యక్తిగత హోదాలో వ్యక్తులు మాత్రమే పెట్టవలసిన ఈ కేసును పోలీసులు ఎలా నమోదు చేస్తారన్న ప్రశ్నకు వారి వద్ద నుండి సమాధానం లేదు. ఈ కేసుల తతంగం ఒకవైపు నడుస్తుండగానే మరోవైపు గూండాల గుంపు ఒకటి కమ్రా ప్రదర్శన ఇచ్చిన హేబిటేట్ వేదికపై విరుచుకుపడి ధ్వంసం చేసింది. ఈ విధ్వంసకాండ జరుగుతుండగానే రంగ ప్రవేశం చేసిన బృహత్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ తన వంతు విధ్వంసాన్ని పూర్తి చేసింది. ఆ వేదికకు సంబంధించిన కట్టడంలో మిగిలిన అక్రమాలను కూడా వెలికి తీసి కూల్చివేస్తామని ప్రకటించింది. రాజకీయల్లో ఈ తరహా విమర్శ కొత్త కాదు. పార్టీ ఫిరాయింపు సంఘటనల్లో ఇటువంటి మాటలు వినపడుతుంటాయి. ఇప్పుడు షిండే కొమ్ము కాస్తున్న నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) నేత అజిత్ పవార్ సైతం తన ప్రత్యర్థులనుద్దేశించి గతంలో ఈ ద్రోహ పదాన్ని ఉపయోగించిన విషయాన్ని పరిశీలకులు ప్రస్తావిస్తున్నారు. ఇక రాజకీయాలపై జరిగే కళాత్మక ప్రదర్శనల్లో వ్యంగ్యం చోటుచేసుకోవడం అసాధారణమేమీ కాదు. ఇటువంటి కారణాల చేతనే బహిరంగ క్షమాపణ చెప్పాలన్న మహారాష్ట్ర ప్రభుత్వ డిమాండ్‌ను కునాల్ కమ్రా తిరస్కరించారు. అదే సమయంలో చట్టబద్ధమైన దర్యాప్తునకు సహకరిస్తానని, కోర్టులు ఆదేశిస్తే క్షమాపణ చెబుతానని ఆయన ప్రకటించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఏకపక్ష, కక్ష సాధింపు చర్యలు మానుకొని, కమ్రాపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలి. అప్పటి వరకు కమ్రాకు బాసటగా నిలవడం ద్వారా భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత! అక్రమ కేసులు, దాడులు, నిర్బంధంతో కళాకారుల గొంతు నొక్కడం అసాధ్యమన్న విషయాన్ని ఎన్‌డిఎ నేతలు గమనించాలి.

# మనదే విని'యోగం'!




శరవేగంగా పెరుగుతున్న వినియోగదారుల సంఖ్య, అధికమవుతున్న చిన్న కుటుంబాలు.. వెరసి ప్రపంచ వినియోగ రాజధానిగా భారత్ అవతరించనుందని ఏంజిల్ వన్ నివేదిక వెల్లడించింది. 2034 నాటికి దేశంలో వినియోగం రెట్టింపు అవుతుందని.. ప్రధాన ఆర్థిక వ్యవస్థలను భారత్ అధిగమిస్తుందని అంచనా వేసింది. వినియోగానికి జనరేషన్ జెడ్ ఆజ్యం పోయనుందని.. అదే సమ యంలో పొదుపులు కూడా దూసుకెళ్లనున్నాయని వెల్లడించింది. అంటే కావాల్సిన వస్తుసేవల కోసం పొదుపు చేసుకున్న సొమ్మునే విరివిగా వెచ్చించనున్నారని తెలిపింది. దేశంలో వినియోగం స్థూల దేశీయ ఉత్పత్తిలో (జీడీపీ) 56 శాతం వాటా కలిగి ఉందని పేర్కొంది. ఏంజెల్ వన్ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం..

### అనవసరపు ఖర్చుల పెరుగుదల వైపు..

ఇటీవలి కేంద్ర బడ్జెట్‌లో పన్ను ఊరట కారణంగా ప్రజల చేతుల్లోకి రూ.లక్ష కోట్లు అదనంగా అందుబాటులోకి వస్తాయని అంచనా. దీంతో వినియోగం రూ.3.3 లక్షల కోట్లు పెరుగుతుందని.. ఇది దేశ జీడీపీని 1% పెంచే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అమెరికా, చైనాలో అనవసర ఖర్చులు అవసరాలను అధిగమించాయి. సగటు ఆదాయం పెరగనుండటంతో భారతదేశంలోనూ ఆ పరిస్థితి నెలకొనే అవకాశం ఉంది. అమెరికాలో గతంలో తలసరి ఆదాయం బాగా పెరిగిన సమయంలో.. వినియోగ వ్యయం 10 రెట్లు పెరగడం గమనార్హం. తలసరి ఆదాయం పెరిగే కొద్దీ భారత వినియోగంలో కూడా ఇదే విధమైన వృద్ధిని చూడవచ్చుని ఏంజెల్ వన్ నివేదిక పేర్కొంది.


### జెనరేషన్ జెడ్ తరంతో..

కన్జూమర్ ఎలక్ట్రానిక్స్, దుస్తులు, ఉపకరణాలు (ఆభరణాలు సహా), ఎక్స్‌పీరియెన్స్ కోసం వినియోగదారులు అధికంగా ఖర్చు చేయనున్నారని నివేదిక పేర్కొంది. దేశంలో ఇప్పటికీ 92శాతం రిటైల్ వ్యాపారం కిరాణా దుకాణాల ద్వారానే జరుగుతోందని... మార్కెట్ వాటాను పెంచుకోవడానికి ఆధునిక రిటైల్‌కు భారీ అవకాశం ఉందని తెలిపింది. యూఎస్ మొత్తం జనాభాను మించి భారత్‌లో జనరేషన్ జెడ్ తరం (1996-2012 మధ్య పుట్టినవారు) ఉంది. 2035 నాటికి భారత్‌లో చేసే ఖర్చులో సగం జనరేషన్ జెడ్ తరం నుంచే ఉంటుందని.. భారత వినియోగ వృద్ధి పథానికి ఇది తోడ్పడుతుందని నివేదిక తెలిపింది.

### 103 ట్రిలియన్ డాలర్లకు..

మన దేశంలో చిన్న కుటుంబ ధోరణుల కారణంగా.. జనాభా పెరుగుదల కంటే ఇళ్ల సంఖ్యలో వృద్ధి ఎక్కు వగా ఉంటోంది. ఇది అధిక వినియోగానికి కీలక చోదకంగా మారుతోంది. ప్రపంచ శ్రామిక శక్తి వృద్ధిలో కూడా భారత్ ముందుండబోతోంది. రాబో యే 25 ఏళ్లలో భారత్‌లో పొదుపులు (సేవింగ్స్) గత 25 సంవత్సరాల మొత్తం పొదుపు కంటే 10 రెట్లు ఎక్కువగా ఉంటాయి. 1997 నుంచి 2023ఆర్థిక సంవత్సరం మధ్య దేశంలో మొత్తం సేవింగ్స్ 12 ట్రిలియన్ డాలర్లు (రూ.10,32,00,000 కోట్లు) అయితే.. 2047 నాటికి 103 ట్రిలియన్ డాలర్లకు (రూ.88,58,00,000 కోట్లు) చేరుకుం టాయని అంచనా. వినియోగం భారీ స్థాయిలో పెరిగేందుకు ఇది దోహదం చేయనుంది.

: టెలికాం కంపెనీలు కొత్త వినియోగ దారులకు డీయాక్టివేట్ అయిన నంబర్లను అందిస్తుంటాయి. పాత కస్టమర్ యూపీఐ నంబర్ అదే మొబైల్ నంబర్‌కు లింక్ చేయబడినప్పుడు, కొత్త వినియోగదారు దానిపై అనధికార లావాదేవీలు చేయవచ్చు. ఇది చాలా పెద్ద ప్రమాదం. ఇటువంటి మార్గాల ద్వారా కొన్ని మోసాలు గుర్తించిన..
మీరు యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ఉపయోగిస్తుంటే, ఈ సమాచారం మీకు చాలా ముఖ్యమైనది. దేశంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రతి ఒక్కరు యూపీఐని ఉపయోగిస్తున్నారు. కూరగాయల విక్రేతల నుండి టికెట్ కౌంటర్ల వరకు UPI కోడ్‌ను స్కాన్




## ఏప్రిల్ 1 నుంచి ఈ ఫోన్ నంబర్లకు యూపీఐ సేవలు బంద్.. ఎందుకో తెలుసా..?

చేయడం ద్వారా చెల్లింపులు సులభంగా చేయవచ్చు. కానీ ఇప్పుడు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త నియమాన్ని అమలు చేసింది. దీని ప్రకారం, ఈ కస్టమర్లు ఏప్రిల్ 1, 2025 నుండి యూపీఐ చెల్లింపులు చేయలేరు. వివిధ మోసాలు, మోసపూరిత సంఘటనలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటోంది.

మీరు యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ఉపయోగిస్తుంటే, ఈ సమాచారం మీకు చాలా ముఖ్యమైనది. దేశంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రతి ఒక్కరు యూపీఐని ఉపయోగిస్తున్నారు. కూరగాయల విక్రేతల నుండి టికెట్ కౌంటర్ల వరకు UPI కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా చెల్లింపులు సులభంగా చేయవచ్చు. కానీ ఇప్పుడు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త నియమాన్ని అమలు చేసింది. దీని ప్రకారం, ఈ కస్టమర్లు ఏప్రిల్ 1, 2025 నుండి యూపీఐ చెల్లింపులు చేయలేరు. వివిధ మోసాలు, మోసపూరిత సంఘటనలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటోంది.

UPI అందించిన సమాచారం ప్రకారం.. ఒక మొబైల్ నంబర్ 90 రోజుల పాటు డియాక్టివేట్ చేయబడితే, ఇకపై దాని నుండి యూపీఐ చెల్లింపులు చేయలేరు. ఈ మొబైల్ నంబర్ యూపీఐ అనుబంధ బ్యాంక్ ఖాతా నుండి డీలింక్ అవుతుంది.

ఇది యూపీఐ వ్యవస్థను మరింత సురక్షితంగా మారుస్తుందని, మోసాల సంఘటనలను తగ్గిస్తుంది.

UPI కి లింక్ చేసిన ఇన్‌యాక్టివ్ మొబైల్ నంబర్ల వల్ల భద్రత లోపిస్తుంది. సాధారణంగా, ప్రజలు తమ మొబైల్ నంబర్‌లను మార్చినప్పుడు లేదా పాత నంబర్‌ను ఉపయోగించకుండా వదిలేస్తుంటారు. కానీ ఆ నంబర్‌లు లింక్ చేసిన %ఖా×% ఖాతాలు యాక్టివ్‌గానే ఉంటాయి. అలాంటి నంబర్‌లు దుర్వినియోగానికి గురయ్యే అవకాశం ఉంది. మీరు ఉపయోగించని మొబైల్ నంబర్‌ను సదరు టెలికాం కంపెనీ వేరే కొత్త వినియోగదారుకు కేటాయించి నట్లయితే, UPI లావాదేవీలు ఆ నంబర్ ద్వారా జరుగుతాయి. అంటే, యూపీఐ లావాదేవీ డబ్బులు కొత్త వ్యక్తి ఖాతాలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఇలాంటి నంబర్‌ల వల్ల మోసాలు పెరుగుతాయి. టెలికాం కంపెనీలు కొత్త వినియోగదారులకు డీయాక్టివేట్ అయిన నంబర్లను అందిస్తుంటాయి. పాత కస్టమర్ యూపీఐ నంబర్ అదే మొబైల్ నంబర్‌కు లింక్ చేయబడినప్పుడు, కొత్త వినియోగదారు దానిపై అనధికార లావాదేవీలు చేయవచ్చు. ఇది చాలా పెద్ద ప్రమాదం. ఇటువంటి మార్గాల ద్వారా కొన్ని మోసాలు గుర్తించిన తర్వాత ఎన్‌పీసీఐ ఇప్పుడు 90 రోజుల కాలపరిమితి పరిష్కారాన్ని తీసుకువచ్చింది.

మీ మొబైల్ ఇన్‌యాక్టివ్‌గా ఉంటే ఏం చేయాలి?: మీ మొబైల్ నంబర్ ఇన్‌యాక్టివ్‌గా ఉండి అది మీ బ్యాంక్ ఖాతాకు లింక్ చేయబడి ఉంటే, మీరు ఇకపై UPI సేవను ఉపయోగించలేరు. దీని అర్థం Google Pay, PhonePe, Paytm వంటి యాప్‌లను ఉపయోగించలేరు. ప్రతి వారం ఇన్‌యాక్టివ్ సంఖ్యల జాబితాను అప్‌డేట్ చేయాలని ఎన్‌పీసీఐ అన్ని బ్యాంకులు, యూపీఐ ప్లాట్‌ఫామ్‌లను ఆదేశించింది. నియమాలు పాటిస్తున్నారా లేదా అనేది ఇది నిర్ణయిస్తుంది. దీనివల్ల మోసం, మోసాలు నిరోధించవచ్చు. భవిష్యత్తులో వినియోగదారులు తమ మొబైల్ నంబర్‌ను వారి యూపీఐ ఐడీతో లింక్ చేయడానికి ముందస్తు అనుమతి ఇవ్వాలి.

## ఐటీ షేర్లకు ఏమైంది?



ఇటీవల కొంత కాలంగా దేశీ ఐటీ దిగ్గజ కౌంటర్లలో కొనుగోళ్లకంటే అమ్మకాలే అధికంగా నమోదవుతున్నాయి. దీంతో స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ఐటీ రంగం వెనకడుగులో ఉంది. వెరసి ఎన్ఎస్ఈ నిఫ్టీ-50లో ఐటీ బ్లూచిప్స్ వెయిటేజీ 16 ఏళ్లలోనే కనిష్టానికి పడిపోయింది. ఇందుకు పలు అంశాలు కారణమైనప్పటికీ టీసీఎస్, ఇన్ఫోసిస్ తదితర దేశీ దిగ్గజాలు మెరుగైన పనితీరునే ప్రదర్శించనున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కొత్త ఏడాదిలో యూఎస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార టారిఫ్‌లకు తెరతీశారు. అమెరికానే ప్రాధాన్యత అంటూ పలు దేశాలపై ఆంక్షలు విధిస్తున్నారు. దీంతో యూఎస్ ఆర్థిక వ్యవస్థ మందగించనున్న అంచనాలు ఇటీవల బలపడుతున్నాయి. ఫలితంగా ఉత్తర అమెరికా మార్కెట్లపై అధికంగా ఆధారపడి బిజినెస్ నిర్వహించే దేశీ సాఫ్ట్‌వేర్ సేవల కంపెనీలపై ప్రతికూల ప్రభావం పడనున్నట్లు పరిశ్రమ వర్గాలలో అంచనాలకు తెరలేచింది. దీంతో స్టాక్ మార్కెట్లలో కొత్త ఏడాది (2025) ఐటీ కౌంటర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఎన్ఎస్ఈ ప్రధాన ఇండెక్స్ నిఫ్టీ-50లో ఐటీ రంగం వెయిటేజీ తాజాగా 11.66%కి పరిమితమైంది. ఇది 16 ఏళ్ల కనిష్టం కాగా.. 2024 డిసెంబర్‌లో నమో దైన 13.53% నుంచి వెనకడు గు వేస్తూ వస్తోంది. 2022 మార్చిలో 17.67 శాతాన్ని తాకడం ద్వారా 25 ఏళ్ల గరిష్టాన్ని తాకిన ఇండెక్స్ ప్రస్తుతం భారీగా క్షీణించింది.

2025లో వీక్..

2025 జనవరి నుంచి ఐటీ ఇండెక్స్ 14 శాతానికిపైగా క్షీణించింది. దేశీయంగా టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా తదితర టాప్-10 కంపెనీలకు ప్రాతినిధ్యం వహించే ఇండెక్స్ ఎఫ్‌పీఐల అమ్మకాల ఒత్తిడితో ఇటీవల డీలా పడుతోంది. 2024 జనవరి-డిసెంబర్‌లో నిఫ్టీ 9 శాతమే బలపడగా.. ఐటీ ఇండెక్స్ 22 శాతం లాభపడింది. ఐటీ కంపెనీల ఆదాయం గత కొన్ని త్రైమాసికాలుగా సింగిల్ డిజిట్ వృద్ధికే పరిమితమవుతున్నాయి. అయినప్పటికీ రక్షణాత్మక పెట్టుబడుల రంగంగా ఇన్వెస్టర్లు భావిస్తుంటారని విశ్లేషకులు పేర్కొన్నారు. అయితే ట్రంప్ టారిఫ్‌లు, అమెరికా ఫస్ట్ విధానాలు దేశీ ఐటీ కంపెనీలకు చేటు చేయవచ్చన్న ఆందోళనలు ఇటీవల పెరిగినట్లు తెలియజేశారు. మరోపక్క యూఎస్ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారవచ్చన్న అంచనాలు నెలకొనడంతో ఐటీ షేర్లలో అమ్మకాలు పెరిగినట్లు విశ్లేషించారు. దీంతో రూపాయి బలహీనపడినప్పటికీ ఇన్వెస్టర్లు ఇతర రంగాలవైపు దృష్టిపెడుతున్నట్లు వివరించారు.

### ఐటీపై భరోసా

గత వారం ఐటీ దిగ్గజం యాక్సెంచర్ ఫలితాల విడుదల సందర్భంగా యూఎస్ ప్రభుత్వ వ్యయాలు తగ్గడం ఆదాయంపై ప్రభావం చూపినట్లు పేర్కొంది. అయితే టీసీఎస్, ఇన్ఫోసిస్ తదితర దేశీ దిగ్గజాలు యూఎస్ ప్రభుత్వం, ఫెడరల్ ఏజెన్సీల కాంట్రాక్టులపై అతితక్కువగా ఆధారపడుతున్నట్లు పరిశ్రమ వర్గాలు తెలియజేశాయి. యూఎస్ ఆదాయంలో వీటి వాటా సుమారు 2 శాతమేనని తెలియజేశాయి. అయితే యాక్సెంచర్ యూఎస్ ఆదాయంలో వీటి వాటా 16 శాతంకాగా.. అక్కడి ప్రభుత్వ కాంట్రాక్టుల ప్రభావం దేశీ దిగ్గజాలపై తక్కువేనని నిపుణులు వివరించారు.

## ఏఐ శక్తితో కూడిన గెలాక్సీ బుక్5 సిరీస్ పిసిల విడుదల

: భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్. ఈరోజు దాని తాజా ఏఐ -పవర్డ్ పిసి శ్రేణి - గెలాక్సీ బుక్ 5 ప్రో , గెలాక్సీ బుక్ 5 ప్రో 360 మరియు గెలాక్సీ బుక్ 5 360- ని విడుదల చేసినట్లు వెల్లడించింది.కొత్త శ్రేణి ఏఐ పిసి లు గెలాక్సీ ఏఐ యొక్క శక్తిని మైక్రోసాఫ్ట్ యొక్క కో పైలట్ PC అనుభవంతో మిళితం చేస్తాయి. ఇది సజావుగా ఉత్పాదకత, సృజనాత్మకత మరియు తెలివైన వర్క్‌ఫ్లోలను నిర్ధారిస్తుంది.

ఏఐ యొక్క శక్తి

గెలాక్సీ బుక్5 సిరీస్ మొదటిసారిగా ఏఐ తో వస్తుంది. కొత్త సిరీస్‌లో ఏఐ సెలెక్ట్ మరియు ఫోటో రీమాస్టర్ వంటి గెలాక్సీ ఏఐ ఫీచర్లతో పాటు ఏఐ కంప్యూటింగ్ కోసం న్యూరల్ ప్రాసెసింగ్ యూనిట్ ఉంది. గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లలో గూగుల్ తో సర్కిల్ టు సెర్చ్ లాంటి ఫీచర్ అయిన ఏఐ సెలెక్ట్, ఒకే క్లిక్‌తో తక్షణ శోధన మరియు సమాచారాన్ని సంగ్రహించడానికి వీలు కల్పిస్తుంది. ఫోటో రీమాస్టర్ ఏఐ -ఆధారిత స్పష్టత మరియు షార్ప్‌నెస్‌తో చిత్రాలను మెరుగుపరుస్తుంది.

భారీ బ్యాటరీ లైఫ్

గెలాక్సీ బుక్5 సిరీస్ శ్రేణి సూపర్-ఫాస్ట్ ఛార్జింగ్‌తో 25 గంటల వరకు బ్యాటరీ లైఫ్‌తో చాలా మెరుగైన బ్యాటరీని అందిస్తుంది. గెలాక్సీ బుక్5 ప్రో 30 నిమిషాల్లో 41% ఛార్జ్‌ను చేరుకోగలదు.

మైక్రోసాఫ్ట్ కో పైలట్

గెలాక్సీ బుక్5 సిరీస్ మరింత ఎక్కువ ఉత్పాదకత కోసం ఆన్-డివైస్ మైక్రోసాఫ్ట్ కో పైలట్ సహాయాన్ని పొందుతుంది, అంకితమైన కీతో పాటు, ఏఐ -ఆధారిత సహాయాన్ని కేవలం ఒక టచ్ దూరంలో చేస్తుంది. విండోస్ 11 మరియు మైక్రోసాఫ్ట్ యొక్క ఏఐ -ఆధారిత కోపైలట్ అనుభవంతో అనుసంధానించబడి, సందర్భోచిత మేధస్సుతో రోజువారీ పనులను మారుస్తుంది, ఇది రచన, పరిశోధన, షెడ్యూలింగ్ మరియు ప్రెజెంటేషన్‌లతో సహా వివిధ పనులకు తెలివైన సహాయాన్ని కూడా అందిస్తుంది.

లీనమయ్యే వినోదం

పని మరియు వినోదాన్ని మెరుగుపరచడానికి నిర్మించబడిన గెలాక్సీ బుక్5 సిరీస్ ప్రో మోడళ్లపై డైనమిక్ అమోలెడ్ 2X డిస్‌ప్లేలను కలిగి ఉంది, ఇది 3K రిజల్యూషన్, 120Hz అడాప్టివ్ రిఫ్రెష్ రేట్ మరియు ఏ లైటింగ్ స్థితిలోనైనా అద్భుతమైన విజువల్స్ కోసం విజన్ బూస్టర్ టెక్నాలజీని అందిస్తుంది. లీనమయ్యే అనుభవం కోసం, డాల్బీ అట్మాస్‌తో కూడిన క్వాడ్ స్పీకర్లు మహోన్నతమైన మరియు స్పష్టమైన ధ్వనిని అందిస్తాయి. ఇవి వినోదం మరియు ప్రొఫెషనల్ ఉపయోగం కోసం మెరుగైనవి. అదనంగా, మల్టీ-డివైస్ కనెక్టివిటీ ఫోన్ లింక్, క్విక్ షేర్, మల్టీ-కంట్రోల్ మరియు సెకండ్ స్క్రీన్ వంటి ఫీచర్లను కూడా కలిగి ఉంది , వినియోగదారులు తమ గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లు మరియు టాబ్లెట్‌లలో సౌకర్యవంతంగా పని చేయడానికి వీలు కల్పిస్తుంది. అంతేకాకుండా, సామ్‌సంగ్ నాక్స్ సురక్షితమైన మరియు సహకార గోప్యతా పునాదిని నిర్ధారిస్తుంది.

ధర, లభ్యత %a% ప్రీ-బుక్ ఆఫర్లు

ఇంటెల్ కోర్ అల్ట్రాతో గెలాక్సీ బుక్5 ప్రో ఇప్పుడు రూ. 114900 నుండి ప్రారంభమవుతుంది. ఇది మునుపటి తరంతో పోలిస్తే రూ. 15000 తక్కువ. ప్రీ-బుకింగ్ ఆఫర్లలో భాగంగా, గెలాక్సీ బుక్ 5 ప్రో, గెలాక్సీ బుక్ 5 360, మరియు గెలాక్సీ బుక్ 5 ప్రో 360 లను ప్రీ-బుక్ చేసుకునే కస్టమర్లు గెలాక్సీ బడ్స్ 3 ప్రో ను కేవలం రూ. 2999 కు పొందవచ్చు (అసలు ధర రూ. 19999 ).వినియోగదారులు ఈరోజు నుండి Samsung.com, సామ్‌సంగ్ ఇండియా స్మార్ట్ కేఫ్స్ మరియు ఎంచుకున్న సామ్‌సంగ్ అధీకృత రిటైల్ స్టోర్‌లు మరియు ఇతర ఆన్‌లైన్ పోర్టల్‌లలో గెలాక్సీ బుక్ 5 360, గెలాక్సీ బుక్ 5 ప్రో మరియు గెలాక్సీ బుక్ 5 ప్రో 360 లను ప్రీ-బుక్ చేసుకోవచ్చు. గెలాక్సీ బుక్ 5 సిరీస్ లైనప్ మార్చి 20, 2025 నుండి భారతదేశంలో Samsung.com, సామ్‌సంగ్ ఎక్స్‌క్లూసివ్ స్టోర్‌లు, ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు మరియు కీలక రిటైల్ భాగస్వాములలో అందుబాటులో ఉంటుంది.



## ఈ దేశాన్ని విడిచి వెళ్లిపోతాం..

- 22 శాతం సంపన్న భారతీయుల అభిమతం
- మెరుగైన జీవన ప్రమాణాలు కరువు
- వ్యాపార అనుకూల పరిస్థితులూ లేవు
- ఈవై-కోటక్ ప్రైవేటు సర్వేలో వెల్లడైన అంశాలు

ముంబై: దేశంలోని అత్యంత ధనవంతుల్లో 22 శాతం మంది ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని అనుకుంటున్నారు. విదేశాల్లో మెరుగైన జీవన పరిస్థితులు, వ్యాపార అనుకూల వాతావరణం వారిని ఆకర్షిస్తున్నాయి. 150 మంది అల్ట్రా హై నెట్‌వర్త్ ఇండివిడ్యువల్స్ (అల్ట్రా హెచ్‌ఎన్‌ఐలు) అభిప్రాయాలను కోటక్ ప్రైవేటు (వెల్త్ మేనేజర్), ఈవై ఇండియా సర్వే చేశాయి. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, యూఏఈ దేశాల్లో స్థిరపడేందుకు ఎక్కువ మంది అల్ట్రా హెచ్‌ఎన్ఐ భారతీయులు ఆసక్తి చూపిస్తున్నారు. ఆయా దేశాలు ఆఫర్ చేస్తున్న గోల్డెన్ వీసా పథకం అనుకూలంగా ఉన్నట్టు కోటక్-ఈవై నివేదిక తెలిపింది. ఏటా 25 లక్షల మంది విదేశాలకు వలసపోతున్న గణాంకాలను ప్రస్తావించింది. సర్వేలో పాల్గొన్న ప్రతి ఐదుగురు అల్ట్రా హెచ్‌ఎన్‌ఐలలో ఒకరు విదేశాలకు వలసపోయే ప్రణాళికతో ఉన్నట్టు తెలిసింది.

వీరైతే అక్కడే శాశ్వతంగా ఉండిపోవాలని, అదే సమయంలో భారతీయ పౌరసత్వాన్ని కొనసాగించుకునే ఆలోచనతో ఉన్నారు. మెరుగైన జీవన ప్రమాణాలు, ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలు, విద్య, జీవనశైలి ఇలా అన్నింటా విదేశాల్లో మెరుగైన ప్రమాణాలను వారు కోరుకుంటున్నారు. మరీ ముఖ్యంగా ప్రతి ముగ్గురిలో ఒకరు విదేశాల్లో వ్యా పార నిర్వహణలో ఉండే సౌలభ్యం తమను ఆకర్షిస్తున్నట్టు చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్యం, శ్రేయ స్సుకు వీరు ప్రాధాన్యం ఇస్తుండడం గమనార్హం.

పిల్లల విద్యకూడా కారణమే..

విదేశాలకు వలసపోవాలన్న నిర్ణయాన్ని భవిష్యత్ పెట్టుబడిగా ఈ సర్వే నివేదిక అభివర్ణించింది. వారి పిల్లలకు అత్యుత్తమ ఉన్నత విద్య సదుపాయం సైతం వారిని ఆ దిశగా నడిపించొచ్చని పేర్కొంది. "విదేశాలకు వలసపోవాలన్న నిర్ణయాన్ని పెట్టుబడులు తరలిపోవడంగా చూడరాదు. ఈ తరహా కార్యకలాపాలపై పరిమితులు విధించడం ద్వారా పౌరసత్వ హోదా మారినప్పటికీ వారి పెట్టుబడులు తరలిపోకుండా చూడొచ్చు.

భారత్‌లో నివసించే పౌరుడు ఏడాదికి ఇంటికి తీసుకెళుతున్నది సగటున 2,50,000 డాలర్లే. అదే విధంగా నాన్ రెసిడెంట్‌ను సైతం ఏటా మిలియన్ డాలర్లనే తీసుకెళ్లేందుకు అనుమతించడం వల్ల పెట్టుబడులు తరలిపోవు"అని కోటక్ మహీంద్రా బ్యాంక్ ప్రెసిడెంట్ గౌతమి గవంకర్ అభిప్రాయపడ్డారు.

వ్యాపారవేత్తల కంటే వృత్తి నిపుణులే ఎక్కువగా విదేశాలకు వలసపోయే ఉద్దేశంతో ఉన్నారు. అది కూడా అల్ట్రా హెచ్‌ఎన్‌ఐలలో 36-40 ఏళ్ల వయసులోని వారు, 61 ఏళ్లపైన వయసువారు వలసవెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

### 2.83 లక్షల అల్ట్రా హెచ్‌ఎన్‌ఐలు

2023 నాటికి మన దేశంలో 2.83 లక్షల మంది అల్ట్రా హెచ్‌ఎన్‌ఐలు ఉన్నారు. ఒక్కొక్కరి నెట్‌వర్త్ (నికర సంపద విలువ) రూ.25 కోట్లకు పైన ఉండడాన్ని ప్రామాణికంగా తీసుకుని, వీర జనాభా లెక్కగట్టారు. వీరందరి ఉమ్మడి సంపద విలువ రూ.2.83 లక్షల కోట్లుగా ఉంది. 2028 నాటికి అల్ట్రా హెచ్‌ఎన్‌ఐల సంఖ్య 4.3 లక్షలకు పెరుగుతుందని, వీరి నిర్వహణలోని సంపద రూ.359 లక్షల కోట్లకు విస్తరిస్తుందని ఈ సర్వే నివేదిక పేర్కొంది. బలమైన ఆర్థిక వృద్ధి, అధిక వినియోగం, పనిచేయతగిన యువ జనాభా ఎక్కువగా ఉండడం అల్ట్రా హెచ్‌ఎన్‌ఐల విభాగం వృద్ధికి అనుకూలిస్తాయని తెలిపింది.



# సినిమా చిత్రం

## ‘రామ్’ రాజు భీమ్ కలయిక ఎప్పుడు..?









మాస్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఇద్దరు కలిసి % సినిమా చేశారు. రాజమౌళి డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా ఇంటర్నేషనల్ లెవెల్ లో సంచలనాలు సృష్టించింది. సినిమాలో రామ రాజుగా రామ్ చరణ్, కొమరం భీమ్ పాత్రలో ఎన్టీఆర్ ఇద్దరు నువ్వా నేనా అన్నట్టుగా వారి విశ్వరూపం చూపించారు. / రాజమౌళి డైరెక్షన్ లో వచ్చిన అసలు సిసలు మల్టీస్టారర్ గా = సూపర్ సెన్సేషనల్ గా ప్రూవ్ చేసింది. ఈ సినిమాలో చరణ్, ఎన్టీఆర్ తమ నటనతో వరల్డ్ సినీ లవర్స్ ని ఆకట్టుకున్నారు. ఈ సినిమాతో ఎన్టీఆర్, చరణ్ ఫ్రెండ్ షిప్ మరింత స్ట్రాంగ్ అయ్యింది. ఇప్పుడు కాదు ఎన్టీఆర్, రామ్ చరణ్ ఇద్దరు సీసీఎల్ ఏర్పడక ముందు జరిగిన టాలీవుడ్ సెలబ్రిటీ లీగ్ లో చాలా క్లోజ్ గా కనిపించారు. అప్పటి నుంచి ఎన్టీఆర్, రామ్ చరణ్ ఇద్దరు అదే రిలేషన్ మెయింటైన్ చేస్తూ వచ్చారు. అంతేకాదు ఎన్టీఆర్ బర్త్ డే కి చరణ్, చరణ్ బర్త్ డే కి ఎన్టీఆర్ ఇలా నైట్ పార్టీలు చేసుకునే వారు. ఈ విషయాలన్నీ ఫ్యాన్స్ కి తెలియకుండా చాలా సీక్రెట్ గా ఉంచారు. ఎన్టీఆర్, రామ్ చరణ్ ఇద్దరి మధ్య మంచి రిలేషన్ ఉంది. ఐతే ఆ హీరోల ఫ్యాన్స్ మధ్య మాత్రం అంత సఖ్యత లేదు. సినిమా టైం లో అది పీక్స్ కి చేరింది. సినిమాలో పాత్రల స్క్రీన్ టైంతో పాటు హీరో, సైడ్ రోల్ అంటూ ఫ్యాన్స్ చేసిన సోషల్ మీడియా వార్ తెలిసిందే. సినిమా సినిమాకు ఈ వార్ పెరుగుతుందే కానీ తగ్గట్లేదు. ఇక % తర్వాత ఎన్టీఆర్, రాం చరణ్ అసలు కలిసి కనిపించింది లేదు. ఆ సినిమా వచ్చి రెండేళ్లు అవుతున్నా ఏదో బర్త్ డే లకు విష్ చేసుకోవడం లాంటివి తప్ప పెద్దగా పార్టీలు కూడా చేసుకున్నట్టు లేదు. అప్పుడెప్పుడో ఇద్దరు అనుకోకుండా బేగంపేట ఎయిర్ పోర్ట్ లో కలిసి షేక్ హ్యాండ్స్ ఇచ్చుకున్నారంతే. మరి ఫ్యాన్స్ మధ్య దూరం వాళ్ల మధ్య కూడా పెంచేలా చేసిందా అన్న డౌట్ కూడా రేజ్ అవుతుంది. సినిమాలతో సాటి స్టార్స్ తో పోటీ పడతారు కానీ బయట మాత్రం వాళ్లంతా చాలా క్లోజ్ గా ఉంటారు. ముఖ్యంగా ఎన్టీఆర్, రాం చరణ్ ఇద్దరు మంచి స్నేహితులుగా ఉన్నారు. వాళ్ల ఫ్యాన్స్ మధ్య ఎలాంటి ఫైట్ ఉన్నా వాళ్లు మాత్రం అవేవి పట్టించుకోరు.. ఈ క్రమంలోనే నేడు రామ్ చరణ్ బర్త్ డే కి ఎన్టీఆర్ స్పెషల్ విషెస్ చెప్పాడు. హ్యాపీ బర్త్ డే మై డియర్ బ్రదర్ అంటూ రాం చరణ్ కి తారక్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రామ్ చరణ్ బర్త్ డే కాబట్టి ఎన్టీఆర్ పార్టీలో పాల్గొంటాడా అలా కలిసి పార్టీలో కనిపిస్తే మాత్రం వాళ్ల మధ్య దూరం అన్నది గాలి వార్తలే తప్ప వాళ్లు మాత్రం ఒక మంచి స్ట్రాంగ్ ఫ్రెండ్ షిప్ కొనసాగిస్తున్నట్టుగా వెల్లడించే ఛాన్స్ ఉంటుంది.

## పెద్ది ఫైర్ మొదలైంది.. మాస్ లుక్‌తో చరణ్ డబుల్ థ్రిల్!






మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎదురుచూస్తున్న గుడ్ న్యూస్ వచ్చేసింది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా %=జ%16 ప్రాజెక్ట్ నుంచి మోస్ట్ అవైటెడ్ టైటిల్, ఫస్ట్ లుక్‌ను మేకర్స్ ఈ రోజు విడుదల చేశారు. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో వస్తున్న ఈ పాన్ ఇండియా మూవీకి ‘పెద్ది’ అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్టు స్పష్టమైంది. గత కొంతకాలంగా ఈ పేరే చర్చల్లో ఉండగా, తాజా పోస్టర్లతో అధికారికంగా ప్రకటించారు. టైటిల్‌తో పాటు వచ్చిన చరణ్ లుక్స్ చూస్తే ఊరమాస్ అనే మాట చిన్నగా కనిపిస్తోంది. రెండు పోస్టర్లు వచ్చినా ఒక్కోటి ఒక్కో వైబ్స్‌ను పుట్టిస్తున్నాయి. మొదటి పోస్టర్‌లో చరణ్ ముదురు గడ్డంతో, కళ్లలో మాస్ ఫైర్‌తో, సిగారెట్‌ను వెలిగించే శైలిలో చూస్తే.. ఈ పాత్రలో ఉన్న ఇంటెన్సిటీ అంతుచిక్కని స్థాయిలో ఉందనిపిస్తుంది. ఇక రెండో పోస్టర్‌లో చరణ్ చేతిలో క్రికెట్ బ్యాట్ పట్టుకుని నిలిచిన విధానం, వెనుక గ్రామీణ వాతావరణం, ఎక్కడో ఓ పల్లెటూరి జాతర అనిపించే అంబియెన్స్ ఇవన్నీ కలిస్తే%ౖా% ఇది స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో నడిచే ఓ మాస్ ఎమోషనల్ డ్రామా అని చెప్పొచ్చు. ఈ సినిమా కథ స్పోర్ట్స్, ముఖ్యంగా క్రికెట్ చుట్టూ తిరిగేలా ఉండబోతోందని తెలుస్తోంది. కానీ అది రెగ్యులర్ స్పోర్ట్స్ డ్రామా కాదన్నదే టాక్. మాస్ ఎలిమెంట్స్, గ్రామీణ వాతావరణం, లోతైన ఎమోషనల్ లేయర్లు ఈ సినిమాకు బలం కావనున్నాయి. ‘ఉప్పెన’తో బిగ్ హిట్ అందుకున్న బుచిబాబు, ఇప్పుడు చరణ్ క్యారెక్టర్‌ను మరో స్థాయిలో తీసుకెళ్లేలా డిజైన్ చేసినట్టు పోస్టర్ల ద్వారానే అర్థమవుతోంది. చరణ్ క్యారెక్టర్‌లో రఫ్‌నెస్, రెబెల్ టోన్ స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు, ఈ సినిమాకు లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నాడు. మాస్ క్యారెక్టరైజేషన్‌తో పాటు ఎమోషనల్ బ్యాగ్రౌండ్ స్కోర్ బలంగా ఉండేలా రెహ్మాన్ టచ్ ఉంటుందన్న అంచనాలు పుట్టాయి. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి నిర్మిస్తున్నాయి. విజువల్స్ విషయంలోనూ సినిమా మరో స్థాయిలో ఉండనుందని స్పష్టమవుతోంది. మొత్తానికి టైటిల్ పోస్టర్‌తోనే “పెద్ది” సినిమా పట్ల అంచనాలు రెట్టింపు అయ్యాయి. చరణ్ లుక్, కంటెంట్‌పై చూపిన డిఫరెంట్ ప్యాకేజింగ్‌తో ఇది కచ్చితంగా మాస్ ప్రేక్షకులకు పండగ కావొచ్చని అభిమానులు నమ్ముతున్నారు. రఫ్ అండ్ రా అటిట్యూడ్‌తో, నెవ్వర్ బిఫోర్ లుక్‌లో చరణ్ మాస్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను ఎలా డెలివర్ చేస్తాడో చూడాలి. ఇక వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.




## నేషనల్ క్రష్ కాదు కోతి పిల్ల!



ఈ ఫోటోలో ఉన్న అమ్మడు ఎవరో చెప్పగలరా? నేషనల్ క్రష్.. కొంటె పిల్ల.. కూర్గ్ బ్యూటీ....!! అభిమానులు చాలా సులువుగా ఇవన్నీ చెప్పగలరు. కానీ రష్మిక మందన్న స్వయంగా చెప్పిన మాట వింటే షాకింగే..! తనను తాను ఒక మంకీ టైప్ అని రష్మిక వర్ణించింది. నేనొక కోతి పిల్లలా అల్లరి చేస్తానని ఒప్పుకుంది. / ఇదిగో ఇలా నాలుకను బయటపెట్టి మంకీలా ఫోజిచ్చింది. ఈ లుక్కులో బ్లాక్ షర్ట్.. బ్లాక్ రేబాన్ ధరించిన రష్మిక ఎంతో స్టైలిష్ గా కనిపిస్తున్నా, తన ఊహించని ఫోజ్ పై మాత్రం కుర్రకారుకు అభ్యంతరం ఉంది. ఎదుటివారిని టీజ్ చేస్తూ అలా నాలుక బయట పెట్టి వెక్కిరిస్తోంది ఎందుకని? చాలా మంది తమ ఇంటి ముందు దిష్టి తగలకుండా ఇలా వెక్కిరించే కోతి బొమ్మను పెట్టుకుంటారు కదా! ఇకపై ఆ కోతి బొమ్మ తీసేసి.. ఆ స్థానంలో రష్మిక కోతి వేషాన్ని తగిలించేస్తారేమో! అనే డౌట్లు పెట్టుకుంటున్నారు. “ఉమ్మ్.. మీరే చెప్పొచ్చు....ఇదే నిజమైన నేను! అంటూ మంకీ (కోతి పిల్ల) ఈమోజీని షేర్ చేసింది రష్మిక మందన్న. ఈ ఫోటోని చూశాక రష్మికలోని కొంటెతనం చిలిపిదనాన్ని అంచనా వేయొచ్చు. చూస్తుంటే సికందర్ (సల్మాన్ భాయ్) సరసన ఇలాంటి కొంటె వేషాలు చాలా వేసి ఉంటుందని డౌట్ కొడుతోంది. తనకంటే 30 ఏళ్ల అధిక వయసు ఉన్న స్టార్ తో నటించింది రష్మిక. సల్మాన్ – రష్మిక జంట వయసు వ్యత్యాసంపై చాలా చర్చ సాగుతోంది. కానీ ఇది మురుగదాస్ ఎంపిక. ఈద్ కానుకగా విడుదలవుతున్న సికందర్ విజయంపై సల్మాన్, మురుగదాస్ చాలా హోప్స్ పెట్టుకున్నారు. కొన్ని వరుస పాన్ ఇండియా విజయాలతో అసాధారణ స్టార్ డమ్ ని ఛేజిక్కించుకున్న రష్మిక మరో కమర్షియల్ విజయంపై కన్నేసింది. కానీ కంటెంట్ అంతంత మాత్రంగానే ఉన్న ఈ సినిమా విషయంలో ఏం జరుగుతుందో వేచి చూడాలి.




## అందాల నభా శిల్పం





కన్నడ సినిమాలతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నభా నటేష్ టాలీవుడ్‌లో ‘నన్ను దోచుకుందువటే’ సినిమాతో పరిచయం అయింది. ఆ సినిమాలో నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది. ఆ సినిమాతో దక్కిన గుర్తింపుతో టాలీవుడ్‌లో వరుస సినిమా ఆఫర్లు సొంతం చేసుకుంది. 2019లో ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నటించి సూపర్ హిట్ సొంతం చేసుకుంది. ముఖ్యంగా ఆ సినిమాలో నభా నటేష్ యాక్టింగ్, డైలాగ్ డెలివరీ అన్నింటికి మంచి మార్కులు పడ్డాయి. అయితే ఆ సినిమా సక్సెస్‌ను నభా సరిగ్గా వినియోగించుకోవడంలో విఫలం అయింది. ఆ సినిమాల తర్వాత నభా ఎంపిక చేసుకున్న సినిమాల వల్ల కెరీర్‌లో మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోవాల్సి వచ్చింది. నితిన్ హీరోగా నటించిన మాస్ట్రో, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటించిన అల్లుడు అదుర్స్ సినిమాల తర్వాత నభా నటేష్ పెద్దగా ఆఫర్లు సొంతం చేసుకోలేక పోయింది. గత ఏడాది డార్లింగ్ అనే వెబ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరోసారి ఆ సినిమాలోనూ మంచి నటనతో ఆకట్టుకుంది. అయినా కూడా సినిమాల్లో ఈమెకు ఆఫర్లు దక్కడం లేదు. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. ఇన్‌స్టా ఫోటో షూట్స్‌తో ఎప్పుడూ వైరల్ అవుతూ ఉండే నభా నటేష్ మరోసారి తన అందమైన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. క్వీన్ ఆఫ్ యువర్ హార్ట్ అంటూ లవ్ ఈమోజీని షేర్ చేసిన నభా నటేష్ తన అందంతో చూపు తిప్పనివ్వడం లేదు. అందాల శిల్పం మాదిరిగా కెమెరాకు ఫోజ్ ఇచ్చింది. క్యూట్ ఎక్స్ ప్రెషన్స్‌తో, గ్లామర్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా యూత్‌లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్న నభా నటేష్ మరోసారి ఈ ఫోటోలతో యూత్‌లో మంచి ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. నడుము అందంను చూపిస్తూ నభా ఇచ్చిన ఈ ఫోజ్ అందమైన శిల్పంను గుర్తు చేస్తుందని, ఎల్లోర శిల్పం తరహాలో నభా నటేష్ అందంగా కనిపిస్తుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత అందంగా ఉన్న నభా నటేష్‌కి ఇండస్ట్రీలో ఆఫర్లు ఎందుకు రావడం లేదంటూ పలువురు షాక్ అవుతున్నారు. 2015లో కన్నడ చిత్రం వజ్రకాయతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. కన్నడంలో వరుసగా లీ, సాహెబా సినిమాల్లో నటించింది. మూడు సినిమాల్లో నటించిన తర్వాత తెలుగు నుంచి ఈమెకు ఆఫర్ దక్కింది. సుధీర్‌బాబు హీరోగా నటించిన నన్ను దోచుకుందువటే సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా తర్వాత తెలుగులో ఈమెకు అదుగో సినిమాలోనూ ఆఫర్ దక్కింది. 2018 నుంచి వరుసగా తెలుగు ప్రాజెక్ట్‌లను చేస్తూ వస్తుంది. ఆ మధ్య కాలంలో కాస్త గ్యాప్ ఇచ్చిన నభా నటేష్ మళ్లీ హీరోయిన్‌గా బిజీ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తుంది. త్వరలోనే ఈమెకు ఆఫర్లు దక్కుతాయని ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499